నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల
గురువారం 4 సెప్టెంబర్ 2025 | 17 పేజీలు

## తెలంగాణలో మార్పు రావాలి
# బీజేపీ అధికారంలోకి రావాలి

- బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు
- కరీంనగర్ జిల్లా బీజేపీ అడ్డాగా మారింది
- స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యం 2లో
- అభివృద్ధి బీజేపీదే అవినీతి బీఆర్ఎస్, కాంగ్రెస్‌దే
- కరీంనగర్ జిల్లాలో పోలింగ్ బూత్ అధ్యక్షులు, కార్యదర్శుల సమ్మేళనం

సూర్య కరీంనగర్ ప్రతినిధి



## విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు
# బాట వేయండి

- ఉపాధ్యాయుల సేవను వెలకట్టలేం
- పాఠశాల విద్యలో జిల్లా ఆదర్శంగా నిలవాలి
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి
- ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

సూర్య కరీంనగర్ ప్రతినిధి

విద్యారంగంలో ఉపాధ్యాయుల సేవలు వెలకట్టలేనివని, అవకాశాన్ని వినియోగించుకొని విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు.పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఆడిటోరియంలో (మిగతా 2లో)





## ప్రాంతీయ సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక
# బతుకమ్మ పండుగ

- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- రుద్రంగిలో బతుకమ్మ తెప్పల నిర్మాణానికి భూమిపూజ చేసిన ప్రభుత్వ విప్

సూర్య రుద్రంగి

ప్రాంతీయ సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక బతుకమ్మ పండుగని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. బుధవారం రుద్రంగి మండల కేంద్రంలో నాయకులు, అధికారులతో కలిసి బతుకమ్మ తెప్పల నిర్మాణానికి నిర్మాణ పనులకు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాంతీయ సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షిస్తూ, మహిళల ఆధ్యాత్మిక విశ్వాసాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను (మిగతా 2లో)





## సంకల్ప అవగాహన కార్యక్రమాలను
# కట్టుదిట్టంగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- సంకల్ప్ 10 రోజుల ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహణపై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్

సూర్య రాజన్న సిరిసిల్ల.

సంకల్ప అవగాహన కార్యక్రమాలను కట్టుదిట్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో మహిళల అభ్యున్నతి పై సంకల్ప్ పేరిట 10 రోజుల ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహణ పై ఎస్పీ మహేష్ బి గీతే తో కలిసి సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ,సెప్టెంబర్ 2 నుంచి సెప్టెంబర్ 12 వరకు 10 రోజుల పాటు సంకల్ప్ హెచ్.ఈ.డబ్ల్యూ పై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను సిరిసిల్ల జిల్లాలో పకడ్బందీగా (మిగతా 2లో)

## కరీంనగర్ పోలీస్ కమిషనరేట్‌లో
# గణేష్ ఉత్సవాలు

- పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఆధ్వర్యంలో పూజ, అన్నదానం

సూర్య కరీంనగర్ ప్రతినిధి

కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో గణపతి పూజ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనరేట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, ఐపీఎస్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.కమిషనర్ స్వయంగా పూజలో పాల్గొని, పోలీసు అధికారులు, సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. వినాయకుడి ఆశీస్సులతో అందరూ సురక్షితంగా, ఆరోగ్యంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. పూజ అనంతరం, (మిగతా 2లో)



# విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాట వేయండి

(మొదటి పేజీ తరువాయి)

ముందస్తుగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ ఉపాధ్యాయులు తల్లి లాంటి వారని, వారు పిల్లలను ఆదరించి చక్కటి విద్యాబుద్ధులు నేర్పాలని అన్నారు. చాలామంది పేద, మధ్యతరగతి విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలకు వస్తారని, వారికి సేవ చేసే అవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు. వేలాదిమంది భవిష్యత్తును సన్మార్గంలో నడిపే అవకాశం ఉపాధ్యాయులకు ఉందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు గ్రామాలలో ఇంటింటికి వెళ్లి పాఠశాలల్లో తమ పిల్లల విద్యా విషయాలను వివరించాలని, తద్వారా హాజరు శాతాన్ని మరింతగా పెంచుకోవచ్చని అన్నారు. ఉపాధ్యాయులు 100% పాఠశాలకు హాజరైతే విద్యార్థుల హాజరు కూడా అదేవిధంగా నమోదవుతుందని అన్నారు. పాఠశాల విద్యలో జిల్లాను రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలపాలని కోరారు. అవార్డు స్వీకరించిన వారు మాత్రమే కాకుండా చాలామంది ఉపాధ్యాయులు తమ సేవలను గోప్యంగా అందిస్తున్నారని అన్నారు. వారందరికీ అభినందనలు తెలిపారు. అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ పాఠశాల స్థాయిలో ఉపాధ్యాయులు విద్యార్థులను గమనిస్తూ ఉండాలని, వారు ఎలాంటి ఒత్తిళ్లకు లోనవ్వకుండా చూసుకోవాలని అన్నారు. చెడు అలవాట్ల బారిన పడకుండా సంరక్షించాలని సూచించారు. విద్యార్థులను తల్లిలా ఆదరిస్తూ సన్మార్గంలో నడిపించాలని అన్నారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 43 మంది ఉపాధ్యాయులకు, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన 17 మంది ఉపాధ్యాయులకు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు అందజేశారు. రిటైర్డ్ ప్రధానోపాధ్యాయు లను సత్కరించారు. గత విద్యా సంవత్సరం 10వ తరగతిలో నూరు శాతం ఫలితాలు సాధించిన 95 ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు గోడ గడియారాలను బహుమతులుగా అందజేశారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సృజనాత్మకతతో ఈ గడియారంలో పాఠశాల విద్యలో అవలంబించాల్సిన 12 అంశాలను సూచికలుగా పొందుపరిచి రూపొందించారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలల్లో ఇటీవల ప్రవేశపెట్టిన "లాంగ్వేజ్ లాంతర్న్" ( ఇంగ్లీష్/ హిందీ/ తెలుగు క్లబ్)కు సంబంధించిన లోగోను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మానకొండూరు శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ, జిల్లా విద్యాధికారి చైతన్య జైనీ, విద్యాశాఖ కోఆర్డినేటర్లు అశోక్ రెడ్డి, మిల్కూరి శ్రీనివాస్, ఆంజనేయులు, కృపారాణి, జిల్లా సైన్స్ అధికారి జైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు




## తెలంగాణలో మార్పు రావాలి

# బీజేపీ అధికారంలోకి రావాలి

సూర్య కరీంనగర్ ప్రతినిధి

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నుండి మున్సిపల్, అసెంబ్లీ ఎన్నికల వరకు బీజేపీ విజ యం ఖాయమని... "ప్రజలు ఇప్పుడు బీజేపీ వైపు చూస్తున్నారు. డబుల్ ఇంజిన్ సర్కార్ తెలంగాణలో రావడం తప్పనిసరి. 2028లో తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం ఖాయం" అని ఎన్. రాంచందర్ రావు ధీమా వ్యక్తం చేశారు. బుధవారం కరీంనగర్ జిల్లా పోలింగ్ బూత్ అధ్యక్షులు, కార్యదర్శుల సమ్మేళనంలో బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమ్మేళనానికి విపరీతమైన హాజరు బీజేపీ పెరుగుతున్న శక్తిని ప్రతిబింబి స్తోందని ఆయన అన్నారు. కరీంనగర్ జిల్లా ఇప్పుడు బీజేపీ అడ్డాగా మారిందని, ఈ ఉత్సాహం రాబోయే ఎన్నికల్లో ఖచ్చితంగా ఫలితాలు ఇస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. రాబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ, జిల్లా పరిషత్, వార్డు మెంబర్ల ఎన్నికల్లో బీజేపీ విజయమే ఖాయమని తెలిపారు. కరీంనగర్ జిల్లాలోని రాజకీయ చైతన్యం గల ప్రజలు మోదీ నాయకత్వంలో అభివృద్ధి సాధ్యమని విశ్వసిస్తున్నారని అన్నారు. గత 11 ఏళ్లలో ప్రధాని నరేంద్ర మోదీ నాయక`త్వంలో తెలంగాణకు రూ.12 లక్షల కోట్లకు పైగా నిధులు వచ్చినట్లు వెల్లడించారు. జాతీయ రహదారుల విస్తరణ, రైల్వే ప్రాజెక్టులు, గ్రామీణ ప్రాంతాలకు నిధుల కేటాయింపు అన్నీ ఇవి కేంద్రం చేసిన అభివృద్ధి పనులే అని వివరించారు. కానీ బీఆర్ఎస్, కాంగ్రె స్ పార్టీలు ఈ సహకారాన్ని ప్రజల ముందు దాచిపెట్టి తప్పుదోవ పట్టిస్తున్నాయని విమర్శిం చారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన భారీ అవినీతి విషయాన్ని ఇప్పుడు ఆ పార్టీకి చెందిన నాయకులే బయ టపెడుతు న్నారని అన్నారు. "అవినీతి సొమ్మును పంచుకోవ డంలో విభేదాలు రావడం తోనే నిజాలు బయటపడు తున్నాయి" అని వ్యాఖ్యానించారు. ప్రాజెక్టుల నిర్వాసితులకు ఇప్పటికీ పరిహారం ఇవ్వలేదని గుర్తు చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వలేక పోతుందని, ఉద్యోగులకు జీతాలు సకాలంలో చెల్లించలేకపోతుందని, బకాయిలు పేరుకుపోతున్నాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేయకపోవడాన్ని, ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడాన్ని తీవ్రం గా విమర్శించారు .కరీంనగర్ ఎంపీ, కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కృషిని రాంచందర్ రావు ప్రత్యేకంగా ప్రస్తావించారు. స్థానిక విద్యార్థులకు 20 వేలకుపైగా సైకిళ్లను పంపిణీ చేసినట్లు, శాతవా హన యూనివర్సిటీలో ఎల్ఎల్‌బీ తరగతులను తిరిగి ప్రారంభించేలా చేసినట్లు గుర్తు చేశారు. జీవో 317 వ్యతిరేక పోరాటంలో జైలుకెళ్లి, ఉపాధ్యాయులకు న్యాయం చేయించిన నాయకుడు సంజయ్ అని అన్నారు . తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదు. అవినీతిరహిత, అభివృద్ధి ప్రధానమైన పాలన కేవలం బీజేపీ ద్వారానే సాధ్యం" అని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ దోపిడీ బహిర్గతమైందని, కాంగ్రెస్ అవినీతి, వైఫల్యాలతో ప్రజలు విసిగిపోయారని అన్నారు. "గ్రామా గ్రామాన, పల్లెపల్లెకి వెళ్లి మోదీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ప్రజలకు వివరించాలి" అని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.






## ప్రాంతీయ సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక బతుకమ్మ పండుగ

(మొదటి పేజీ తరువాయి)

మరింత విస్తృతంగా నిర్వహించేందుకు బతుకమ్మ తెప్పల నిర్మాణం ముఖ్యమైన భాగంగా మారునుందన్నారు. మండల కేంద్రంలోని ఎల్లయ్యకుంట చెరువు చెరువు వద్ద 10లక్షలు, రామకృష్ణపూర్ పల్లె వద్ద 5లక్షలు, అచ్చయ కుంట చెరువు వద్ద 5 లక్షల రూపాయలతో బతుకమ్మ తెప్పల నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. రుద్రంగి మండల కేంద్రంలో 192/33 కేవీ సబ్ స్టేషన్ నిర్మాణానికి 47కోట్ల 25 లక్షల రూపాయల నిధులు మంజూరు అయ్యాయని, దీంతో మండలంలో రైతులకు నాణ్యమైన విద్యుత్ అందుతుందన్నారు. అనంతరం పలు వినాయకలను సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. శాంతియుత వాతావరణంలో వినాయక నిమజ్జనం వేడుకలు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ నటరాజ్, మాజీ జడ్పీటీసీ గట్ల మీనయ్య, ఎఈ మనోహర్ నాయకులు సామ మోహన్ రెడ్డి, తర్రె మనోహర్, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, ఎర్రం గంగనర్సయ్య, కొమురె శంకర్, గండి నారాయణ, కేసిరెడ్డి నర్సారెడ్డి, తర్రె లింగం, మోతి నర్సయ్య, సూర యాదయ్య, మాడిశెట్టి అభిలాష్, పల్లి గంగాధర్, నారవేణి నర్సయ్య, కట్కూరి దాసు, దువ్వక గంగాధర్, లచ్చిరెడ్డి, శ్రీనివాస్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## సంకల్ప అవగాహన కార్యక్రమాలను కట్టుదిట్టంగా నిర్వహించాలి

(మొదటి పేజీ తరువాయి)

అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పి.సి.పి.ఎన్.డి.టి యాక్ట్, మహిళల సంరక్షణ కోసం ఉన్న చట్టాల పై విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. మహిళల సంక్షేమం అభివృద్ధి కోసం రూపొందించిన పథకాలు, కార్యక్రమాలు ఇందిరా మహిళా శక్తి , అందుతున్న వివిధ ఉపాధి అవకాశాలపై 500 మంది మహిళలతో అవగాహన కార్యక్రమం నిర్వహించాలని అన్నారు. బేటి బచావో బేటి పడావో కార్యక్రమంలో భాగంగా పి.సి.పి.ఎన్.డి.టి యాక్ట్ పై ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని అన్నారు. ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎం, అంగన్వాడి టీచర్ల కు సంపూర్ణ అవగాహన కల్పించి ఆడపిల్లను మగ పిల్లలను సమానంగా చూడాలని ఉచితంగా ప్రచారం చేయాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని పాఠశాలలు డిగ్రీ, నర్సింగ్, మెడికల్, అగ్రికల్చర్ కళాశాలలో ప్రభుత్వ సంస్థలు ప్రైవేటు సంస్థల్లో జెండర్ సెన్సిటైజేషన్ కార్యక్రమం నిర్వహించాలని అన్నారు. నేషనల్ హెల్త్ మిషన్ లో భాగంగా ఏర్పాటు చేసిన రాష్ట్రీయ కిషోర్ స్వస్థ క్షేత్రం సందర్శించాలని, సానిటరీ పాడ్ వినియోగం , వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం పై అవగాహన కల్పించాలని అన్నారు. పనిచేసే ప్రదేశాల్లో మహిళల సేఫ్టీ కోసం ఉన్న చట్టాల గురించి అవగాహన కల్పించాలని, షీ టీమ్స్ బృందాల గురించి చర్చించాలని అన్నారు. ప్రతి కార్యాలయంలో మహిళల వేధింపుల గురించి చర్చించేందుకు అంతర్గత కమిటీలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. మహిళలకు అవసరమైన న్యాయ సహాయం అందించేందుకు లీగల్ క్లినిక్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఉన్నత చదువులు, నైపుణ్య శిక్షణ పొందుతున్న మహిళలతో సెల్ఫీ తీసుకుంటూ సామాజిక సమాజంలో మహిళ అభివృద్ధి గురించి ప్రచారం చేయాలని అన్నారు. బాలికలలో అనేమియా నిర్మూలన, మహిళలలో క్యాన్సర్ త్వరగా గుర్తింపు నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై పాఠశాలలు కళాశాలలో కమ్యూనిటీ ప్లేసెస్ లో అవగాహన కార్యక్రమాలు జరపాలని అన్నారు. పోస్కో యాక్ట్ గురించి అందరికీ తెలిసేలా చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, డి.ఆర్.డి.ఓ శేషాద్రి డిఈఓ వినోద్ కుమార్ డిపిఓ షరీఫుద్దీన్ డిఎం %ం% హెచ్ ఓ డాక్టర్ రజిత, సఖి సెంటర్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



## కరీంనగర్ పోలీస్ కమిషనరేట్‌లో గణేష్ ఉత్సవాలు

(మొదటి పేజీ తరువాయి)

గౌస్ ఆలం పోలీసు అధికారులు, సిబ్బంది మరియు వారి కుటుంబ సభ్యుల కోసం ప్రత్యేకంగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ అన్నదానంలోకమిషనరేట్ కి చెందిన పోలీసులు, వారి కుటుంబ సభ్యులు, హెూంగార్డులు, కమిషనరేట్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, పండుగలు మనందరినీ ఏకం చేస్తాయని, ఇలాంటి కార్యక్రమాలు పోలీసుల మధ్య స్నేహపూర్వక వాతావరణాన్ని పెంచుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీలు వెంకటరమణ, భీం రావు పలువురు పోలీసు ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

గురువారం 4 సెప్టెంబర్ 2025



# క్రైస్తవ మైనార్టీ సమస్యల పరిష్కారానికి చర్యలు

## -తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్

**సూర్య రాజన్న సిరిసిల్ల**

క్రైస్తవ మైనార్టీ సమస్యల పరిష్కారానికి అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ అన్నారు.బుధవారం క్రైస్తవ సంక్షేమంపై తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝుతో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో పాస్టర్ లతో సమావేశం నిర్వహించారు.క్రైస్తవ బరియల్ గ్రౌండ్స్ అభివృద్ధి, భూ కేటాయింపు, చర్చి నిర్మాణ అనుమతులు, కమ్యూనిటీ హాల్ నిర్మాణం, క్రైస్తవ మైనారిటీలకు కుల ధ్రువీకరణ పత్రాల పంపిణీ, పీఎం 15 పాయింట్ ప్రోగ్రాం పై చర్చించి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ మాట్లాడుతూ, క్రైస్తవ సోదరుల సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ యంత్రాంగానికి కృతజ్ఞతలు తెలిపారు. క్రైస్తవ సోదరులకు ఉన్న ప్రతి సమస్య పరిష్కారానికి




ప్రభుత్వం ప్రతిష్ట చర్యలు తీసుకుంటుందని అన్నారు. క్రైస్తవ సోదరులకు ఏవైనా సమస్యలు ఉంటే సోమవారం జరిగే ప్రధాని కార్యక్రమంలో సమర్పించాలని, ప్రాధాన్యత అంశంగా వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు.జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు మాట్లాడుతూ, సిరిసిల్ల జిల్లాలో ప్రభుత్వ ఉత్తర్వుల సంఖ్య 571 అనుసరించి అవకాశం మేరకు భూ కేటాయింపులు చేయడం జరుగుతుందని అన్నారు. క్రైస్తవ సోదరులకు భూ సమస్యలు ఏమైనా ఉంటే సంబంధిత లింకు డాక్యుమెంట్స్ సమర్పిస్తే పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. చర్చీల నిర్మాణానికి నిబంధనల ప్రకారం అవసరమైన అనుమతులు 15 రోజులలోగా జారీ చేయడం జరుగుతుందని అన్నారు. కుల ధ్రువీకరణ పత్రం 15 రోజులలో మీసేవ యాక్ట్ సిటీజన్ చార్టర్ ప్రకారం జారీ చేస్తామని అన్నారు. చర్చిల నిర్మాణానికి ఆన్లైన్లో అన్ని పర్మిషన్లు తీసుకున్న తర్వాత పనులు మొదలు పెట్టాలని అన్నారు.ఎస్సీ కార్పొరేషన్ కింద స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటుకు సహకారం అందిస్తామని అన్నారు. కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి అవకాశం మేరకు పరిశీలిస్తామని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు రుణాలకు క్రిస్టియన్ మతం తీసుకున్న వారు అందరూ అర్హులు అవుతారని అన్నారు.సమావేశంలో పాల్గొన్న పాస్టర్స్ మాట్లాడుతూ జిల్లాలో క్రైస్తవుల కోసం స్మశాన వాటిక, కమ్యూనిటీ హాల్స్, చర్చిల నిర్మాణానికి అనువైన స్థలాలు కేటాయించాలని కోరారు.ఈ సమావేశంలో వేములవాడ ఆర్టీవో రాధాబాయి, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి ఎం. ఏ.భారతి జిల్లాలోని పాస్టర్స్ సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## గణనాధులను దర్శించుకున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సూర్య చందుర్తి**



రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుని,మండల కేంద్రంలో ఇతర వినాయక మండపాలను రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ బుధవారం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లోక కళ్యాణం జరిగి అందరూ సుఖమైన జీవితం ఆనందమైన జీవితంతో ఉండా లని రైతులు పాడి పంటలు సమృద్ధిగా ఉండాలని విగ్నేష్‌ని వేడుకున్నారు. వినాయక నిమజ్జనాన్ని భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ నాగం కుమార్, కాంగ్రెస్ మండల అధ్య క్షులు చింతపంటి రామస్వామి, రుద్రంగి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం, డైరెక్టర్ లు ఇందూరి మధు, మర్రి కృష్ణ, కత్తి శంకర్, నాయకులు గొట్టే ప్రభాకర్, పులి సత్యం,ముస్కు ముకుంద రెడ్డి, దారం రామచంద్రం, బ్యాంకు తిరుపతి, పొంచెట్టి శంకర్, చిలుక త్రిభువన్, దేవుడు మల్లేశం, మర్రి లక్ష్మన్, మోతే బాబు, యాత్ ల సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## రాజన్న సేవలో రాజమండ్రి ఇస్కాన్ ఆలయ అధ్యక్షుడు సత్య గోపీనాథ్ దాస్

**సూర్య, వేములవాడ**



భారతదేశ ఇస్కాన్ ఆలయాల అధ్యక్షుడు, రాజమండ్రి ఇస్కాన్ ఆలయ గురువు సత్య గోపీనాథ్ దాస్ వేములవాడ రాజన్నను దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన స్వామివారికి ప్రీతికరంగా కోడె ముక్కలు సమర్పించారు. అనంతరం, నాగిరెడ్డి మండపంలో వేదపండితులు, అర్చకులచే ఆశీర్వచనం పొందారు. ఆలయ పర్యవేక్షకులు జి.శ్రీనివాస్ శర్మ, సత్య గోపీనాథ్ దాస్‌కు శేషవస్త్రం సమర్పించి, లడ్డు ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రోటోకాల్ పర్యవేక్షకులు శ్రీకాంత్ చార్యులు, సీనియర్ అసిస్టెంట్ బోడుసు మహేష్ ఉన్నారు.

## వేధించిన కేసులో భర్తకు జైలు, జరిమానా

**సూర్య, ముస్తాబాద్**

భార్యను వేధించిన భర్తకు మూడు సంవత్సరాల జైలు శిక్షతో పాటు 10,000/- రూ.ల జరిమానా విధిస్తూ సిరిసిల్ల మొదటి ప్రథమ శ్రేణి న్యాయమూర్తి ప్రవీణ్ ఈరోజు తీర్పు వెల్లడించినట్లు ముస్తాబాద్ ఎస్.ఐ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఎస్.ఐ మాట్లాడుతూ... రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం గూడెం గ్రామానికి చెందిన సదిమెల రామచంద్రం తన భార్య కనకవ్వను తరచూ మానసికంగా, శారీరకంగా వేధించేవాడని తెలిపారు. మద్యం సేవించి గొడవలు పెట్టడంతో పాటు 2016 డిసెంబర్ 2న ఉదయం 6 గంటల సమయంలో భార్యను దారుణంగా కొట్టాడని, టార్చ్‌లైట్‌తో దాడి చేసి గాయాలు చేశాడని తెలిపారు. వేధింపులు భరించలేక బాధితురాలు ముస్తాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు నిందితుడు సదిమెల రామచంద్రం పై కేసు నమోదు చేసి దర్యాప్తు జరిపారు. అనంతరం అప్పటి ఎస్.ఐలు చిట్టిబాబు, ప్రవీణ్ చార్జ్‌షీట్ దాఖలు చేశారు.ప్రాసిక్యూషన్ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ సందీప్ వాదించగా, ఎస్.ఐ గణేష్, సీఎంస్ ఎస్.ఐ శ్రవణ్, కోర్టు కానిస్టేబుల్ దేవేందర్‌తో పాటు 12 మంది సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టారు. నిందితుడు రామచంద్రంపై నేరం రుజువుకావడంతో న్యాయమూర్తి ప్రవీణ్ మూడు సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ.10,000 జరిమానా విధించినట్లు ఎస్.ఐ గణేష్ ఒక ప్రకటనలో తెలిపారు.

## కెసిఆర్ ను బద్నామ్ చేసేందుకే సిబిఐ విచారణ

**- కంచర్ల రవి గౌడ్**

**సూర్య సిరిసిల్ల టౌన్**



తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుని బద్నాం చేయాలనే దురుద్దేశంతో కాళేశ్వరం ప్రాజెక్టును సిబిఐ విచారణకు అప్పగించడం చాలా దురదృష్టకరమ ని బిఆర్ఎస్ నాయకుడు కంచర్ల రవి గౌడ్ తీవ్రంగా మండిపడ్డారు.బుధవారం సిరిసిల్ల తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు అనేది తెలంగాణకు జీవానాధారం, రైతు కళ్లల్లో ఆనందం నింపిన ప్రాజెక్టని అలాంటి అద్భుత ప్రాజెక్టుపై సిబిఐ విచారణ అనడం అంటే తెలంగాణ రైతు హృదయాన్ని మానసిక శోభకు గురి చేయడమే అవుతుందని, రైతుకు నీళ్లు అందించిన ఘనత కేసీఆర్ దేనని అలాంటి మహానేతను అబాసపాలు చేయడమేనని అన్నారు.కాంగ్రెస్ పార్టీ కాళేశ్వరం కమిషన్ పేరిట బురద జల్లడం అత్యంత దుర్మార్గమని మండిపడ్డారు.రాష్ట్రం ఉన్నంత వరకు కెసిఆర్ తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలుస్తారని రవి గౌడ్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు వడ్లూరి సాయి సూర్య,కాసర్ల శ్రీనివాస్, యశ్వంత్, అక్రమ్, మహేష్, మున్నా, వడ్లూరి వేణు, కోడం వెంకటేశం, పరకాల హర్షిత్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## కేలోతు తండాను గ్రామపంచాయతీ చేయాలని సీతక్కకు వినతి పత్రం

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండలం, వన్ పల్లి గ్రామం సంబంధించిన కేలోతు తండాను గ్రామపంచాయతీ చేయాలని పంచాయత్ రాజ్ శాఖ మాత్యులు సీతక్కని ఎస్సీ, ఎస్టీ ,బీసీ ,మైనార్టీ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మొహమ్మద్ అలీ షబ్బీర్ కి,అలాగే రాష్ట్ర గిరిజన కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ తేజావత్ బెల్లయ్య నాయక్ తో మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం ఇచ్చినట్లు బుధవారం తెలిపారు.ఈ సందర్భంగా లంబాడ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో శంకర్ నాయక్ తండా,రెడ్డి తాండ,అజ్మీర తండా,కేలూత్ తాండ, తాండవాసులు హైదరాబాద్‌లో ప్రముఖులకు కలసి వినతి పత్రం ఇచ్చి వారి యొక్క సమస్య పరిష్కరించాలని తెలిపారు.తక్షణమే గ్రామపంచాయతీ అయ్యే విధంగా ఏర్పాట్లు చేస్తామని మంత్రి సీతక్క రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, గిరిజన కార్పొరేషన్ చైర్మన్ బెల్లయ్య నాయక్ హామీ ఇచ్చినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రాణా ప్రతాప్ రాథోడ్ గుడి చైర్మన్ అజ్మీర జగన్ నాయక్, వైస్ చైర్మన్ నరహరి నాయక్, కాంగ్రెస్ గ్రామ ఉపాధ్యక్షులు (యంగ్ డైనమిక్ లీడర్) కేలూత్ రాజం నాయక్, గంగ్య నాయక్,రవీందర్ నాయక్, లింబ నాయక్,గంగాధర్, రాజేందర్,నరహరి,మహిపాల్, నవీన్,సుధాకర్,ప్రవీణ్, తిరుపతి, సామి, గంగాధర్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నపూర్ణ రిజర్వాయర్‌లో 2.56 టిఎంసి జలం

**సూర్య, ఇల్లంతకుంట**



ఇల్లంతకుంట మండలం అనంతగిరి గ్రామ సమీపంలోని అన్నపూర్ణ రిజర్వాయర్‌లోకి 4 పంపుల ద్వారా నీటిని ఎత్తిపోత కొనగుతుంది.3.5 టిఎంసిల సామర్థ్యంగల రిజర్వాయర్ లో 2.56 టిఎంసి జలం చేరుకుంది.మిడ్ మానేరు నుండీ 12800 క్యూసెక్కుల నీరును ఎత్తిపోయగా, 11వ ఫ్యాకేజిలోని రంగనాయక రిజర్వాయర్ కు 9900ల క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. దీంతో నేడు నిండు కుండలా అన్నపూర్ణ రిజర్వాయర్ కానుంది.

## గణేష్ నవరాత్రులను పురస్కరించుకొని కుంకుమ పూజ అన్నదాన కార్యక్రమం

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండల కేంద్రంలో శివాజీ యూత్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రులను పురస్కరించుకొని బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించి కుంకుమ పూజ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే గణేష్ నగర్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణేష్ నగర్ పురస్కరించడం కారణాలు ప్రత్యేక పూజలు నిర్వహించుకుంటూ పూజలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శివాజీ యూత్ ఉత్సవ కమిటీ,గణేష్ నగర్ ఉత్సవ కమిటీ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కొనసాగుతున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలు

**సూర్య బోయినపల్లి**



గణేష్ నవరాత్రి ఉత్సవాలు బోయినపల్లి మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో ఘనంగా కొనసాగుతున్నాయి. మండల కేంద్రంలోని శ్రీనగర్ కాలనీలో శ్రీనగర్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ మండపం వద్ద ఒకే డ్రెస్ కోడ్‌తో మహిళలు గణనాధునికి కుంకుమ పూజ నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని గణనాధునికి పూజలు చేసి అన్నదానంలో పాల్గొన్నారు.



నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

జగిత్యాల

గురువారం 4 సెప్టెంబర్ 2025



### అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో

# మహాగణపతికి మహా నైవేద్యం సమర్పణ

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల శివవీధిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో శ్రీ మహాగణపతికి మహా నైవేద్యం సమర్పణ, పుష్పార్చన కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల నిర్వాహకురాలు డాక్టర్ వనజా నరేంద ర్ రెడ్డి శ్రీ మహాగణపతికి మహానేవిద్యం సమర్పణ కార్యక్రమానికి ఆత్మీయ అతిథిగా హాజరై మాట్లాడారు. గణపతిని ఆరాధించడం వలన సకల శుభాలతో పాటు ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు అధికంగా సిద్ధిస్తాయని అన్నారు. విఘ్నేశ్వర నవరాత్రి ఉత్సవాలు ఎంతో ఆనందాన్ని స్థాయిని ముఖ్యంగా సమాజంలో నూతన ఉత్సాహం వస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ గణపతిని నిత్యం ఆరాధించాలని ఎదురవుతున్నటువంటి సమస్యలకు మార్గాన్ని చూపేటటువంటి దేవుడు ఆ మహాగణపతి అని గుర్తుచేశారు. భగవంతుని పూజ చేయడం వలన ఎన్నో సత్ఫలితాలు వస్తాయని ముఖ్యంగా ఆర్థికంగా, మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉంటామని అభిప్రాయపడ్డారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో ఆరంభం నాటి నుండి సాంప్రదాయ బద్ధంగా మట్టి గణపతిని ప్రతిష్ఠిస్తూ విద్యార్థుల్లో భక్తిశ్రద్ధలను పెంపొందించడంలో కీలకంగా వ్యవహ రిస్తున్నమని చెప్పడంలో ఎటువంటి సందేహంలేదని చెప్పారు. కార్యక్రమములో భాగంగా గణనాధునికి సుమారు 100 పైగా వివిధ ప్రసాదాలతో మహా నైవేద్యం సమర్పించడం జరిగిం దని చెప్పారు. అదేవిధంగా శ్రీ మహా గణపతికి సుమారు 30 రకాల పుష్పా లతో మహాపుష్పాభిషేకం కార్యక్రమాన్ని వేడుకగా వేద మంత్రోచ్చారణ మధ్య వేడుకగా నిర్వహిం చడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల ప్రదర్శించిన వినాయకుని వైభవం ప్రత్యేక ఆకర్షణగా నిలిచినది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వన సంరక్షణతోనే మానవ మనుగడ సాధ్యం

**- జిల్లా అటవి శాఖ అధికారి రవి ప్రసాద్**

**సూర్య,రాయికల్**



వన సంరక్షణతోనే మానవ మనుగడ సాధ్యపడుతుందని జిల్లా అటవి శాఖ అధికారి రవి ప్రసాద్ అన్నారు.వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా బుధవారం కుమ్మరి పల్లె ప్రాథమిక పాఠశాలలో "ఏక్ పేడ్ మా కే నామ్" అనే కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు జిల్లా అటవీ అధికారి రవి ప్రసాద్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అడవుల లో చెట్లు తగ్గిపోవడంతోనే కోతులు జనావాసాల లోకి వస్తున్నాయని అన్నారు.మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించడం కూడా అందరి బాధ్యత అని అన్నారు.అమ్మ అడగకుండానే అన్నీ ఇచ్చినట్లు,చెట్లు కూడా అడగకుండానే మన అవసరాలను తీరుస్తున్నాయి అని అన్నారు. మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు మాట్లాడుతూ నేటి మొక్కలే రేపటి వృక్షాలు అని,చెట్లను మనం కాపాడితే అవి మనల్ని కాపాడుతాయని అన్నారు.మండల అటవి శాఖ అధికారి భూమేష్ మాట్లాడుతూ అటవీ సంపదను,అడవి జంతువులను కాపాడవలసిన బాధ్యత మన అందరిపైన ఉందని అన్నారు.అనంతరం విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవలక్ష్మి, మాజీ ఎంపీటీసీ దొంతి నాగరాజు,మాజీ సర్పంచ్ స్వప్న,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ బొప్పారపు మానస,ఉపాధ్యాయులు కడకుంట్ల అభయ్ రాజ్, హరికృష్ణ,వినోద్,వనిత, పద్మావతి, అటవీ సెక్షన్ ఆఫీసర్ మల్లన్న,బీటాధికారులు రమణారెడ్డి, జయ,పాష,చంద్రశేఖర్,కవిత,వాచర్ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## తేలిక పద్ధతిలో విద్యాబోధన చేయాలి

**- ఎస్సై కిరణ్ కుమార్**

**సూర్య పెగడపల్లి**



ప్రాథమిక స్థాయిలో విద్యార్థులకు తేలిక పద్ధతిలో విద్యా బోధన చేయడం వల్ల వారికి సులభంగా అర్థమవుతుందని పెగడపల్లి ఎస్సై కిరణ్ కుమార్, మండల విద్యాధికారి సులోచన పేర్కొన్నారు. మండల విద్యావనరుల కేంద్రంలో, ప్రాథమికోన్నత పాఠశాలల ఆధ్వర్యంలో బుధవారం మండల స్థాయి టీఎల్ఎం మేళాను నిర్వహించారు. ఈ సందర్భంగా మేళాను ఎస్ఐ పరిశీలించి, మాట్లాడుతూ ముఖ్యంగా బోధనోపకరణాల ద్వారా విద్యనభ్యసించడం వల్ల విద్యార్థులకు పూర్తి స్థాయిలో అవగాహన కలుగుతుందని వివరించారు. అనంతరం జిల్లా పరిషత్ పాఠశాలలో సైబర్ నేరాలు, గాంజా, మాదక ద్రవ్యాల వల్ల కలిగే నష్టాలపై ఎస్సై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎంలు లలిత, శారద, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ ప్రభాకర్ రెడ్డి, పాఠశాల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, సీఆర్పీలు రాజమల్లు, మల్లేశం, సంతోష తదితరులు పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జనంను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

**- సారంగాపూర్ ఎస్సై పాకాల గీత**

**సూర్య సారంగాపూర్**




మండలంలోని ఆయా గ్రామాల్లో వినాయక నిమజ్జనాలను మంటపాల నిర్వహకులు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సారంగాపూర్ ఎస్సై పాకాల గీత పేర్కొన్నారు. ఊరేగింపు కార్యక్రమంలో డీజే లను వినియోగించవద్దని మంట పాల నిర్వాహకులను ఈ సందర్భంగా హెచ్చరించారు. ఎలాంటి అల్లర్లు జరిగాకుండా మంటపాల నిర్వాహకులే బాధ్యత తీసుకోవాలనీ అన్నారు.మంటపాల నిర్వాహకులు వినాయకులను అర్ధరాత్రి వరకు కాకుండా నిమజ్జన కార్యక్రమాన్ని వీలైనంత తొందరగా ముగించేందుకు చొరవ తీసుకోవాలని అన్నారు. నియమ నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టరీత్య చర్యలు తీసుకోబడునని ఈ సందర్భంగా హెచ్చరించారు. అత్యవసర సమయంలో సారంగాపూర్ పోలీసుల పోలీసు ల సేవలను వినియోగించుకోవాలని మండల వాసులకు సూచించారు. వినాయక నిమజ్జనం సందర్భంగా మండలంలోనీ ఆయా గ్రామాల్లో పోలీసులు పటిష్ట బందోబస్తు చర్యలు చేపట్టనున్నట్లు ఈ సందర్భంగా ఆమె తెలిపారు.

## శ్రీ దుర్గా యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహా అన్నప్రసాదం

**సూర్య కోరుట్ల టౌన్**

పట్టణంలోని కాలేజ్ గ్రౌండ్ ఏరియాలోని శ్రీ దుర్గా యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహా అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ నాయకులు అన్నం అనిల్, డాక్టర్ రేగొండ రాజేష్,కోరుట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ బాబు,సబ్ ఇన్స్పెక్టర్ చిరంజీవిలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ముక్కెర చంద్రశేఖర్,ప్రధాన కార్యదర్శి ఆకుల మల్లికార్జున్, బిజెపి మాజీ మున్సిపల్ కౌన్సిలర్ పెండెం గణేష్, యూత్ సభ్యులు, భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## వినాయక మండపాల వద్ద పూజలు చేసిన మాజీ మంత్రి

**సూర్య,రాయికల్**



రాయికల్ మండలంలోని అల్లిపూర్ గ్రామంలో గణేష్ మండపాలలో గణనాథున్ని దర్శించుకొని, అన్నప్రసాద కార్యక్రమంలో మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాజీ మంత్రినీ ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజరెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు కొయ్యడి మహిపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ అత్తినేని గంగారెడ్డి, వినాయక యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల అర్బన్ మండల ఎస్ఎఫ్ ఆటల పోటీల తేదీల నిర్ణయం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల అర్బన్ మండల ఎస్ జి ఎఫ్ 2025-26 ఆటలకు సంబంధించిన పిఈటి పిడిల సమావేశం జగిత్యాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పురాతన ఉన్నత పాఠశాలలో బుధవారం ఎంఈఓ చంద్రకళ నిర్వహించారు. ఈ సమావేశంలో మండలంలో ఉన్న అన్ని పాఠశాలల పిడీలు పాల్గొన్నారు. అర్బన్ మండల ఎస్‌జిఎఫ్ 2025-26 తేదీలు ఈనెల 9 రోజున బాలికల కబడ్డీ, కోకో, వాలీబాల్, అండర్ 14 అండర్ 17 ఆటలు ఈనెల 10న బాలుర కబడ్డీ, కోకో, వాలీబాల్ ఈనెల 11న బాల బాలికల అండర్ 14 అండర్ 17 అథ్లెటిక్స్ సెలక్షన్స్ నిర్వహి స్తామని తెలిపారు. కబడ్డీ, కోకో, వాలీబాల్ ను వివేకానంద స్టేడియంలో అథ్లెటిక్స్ ను ఎస్‌కెఎన్ ఆర్ డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తామన్నారు. ఎంపిక పోటీలకు వచ్చు క్రీడాకారులు తమ పుట్టిన తేదీ ధ్రువపత్రం సోమవారంలోపు మండల కన్వీనర్ శ్రీనివాస్‌కు ఇవ్వాలని సూచించారు

## వినాయక మండపం వద్ద మహా అన్నదానం

**సూర్య మల్యాల**



మల్యాల మండలంలోని వినాయక నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా మల్యాల మండలంలోని తక్కల్ల పల్లి గ్రామంలో బుధవారంమెయిన్ రోడ్డు బ్యాచ్ ఆధ్వర్యంలో మహా అన్న ప్రసాదం కార్యక్రమం నిర్వహించారు. కాగా ప్రతిరోజు భక్తిశ్రద్ధలతో గణేశుని పూజిస్తూ భజన పాటలు అలపిస్తున్నారు వినాయక మండపం వద్ద భక్తులకు అన్నదానం కార్యక్రమంలో మెయిన్ రోడ్ బ్యాచ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటిలో పూల మొక్కలు నాటాలి

**సూర్య ఇబ్రహీంపట్నం**



ఇబ్రహీంపట్నం మండలం వేముల కుర్తి గ్రామంలో మహ్మద్ సలీం పాల్గొని ప్రతి ఇంటిలో పూల మొక్కలు నాటాలని వాటిని సంరక్షి స్తూ ఉండాలని వన సేవకులకు సూచించడం జరిగింది. అలాగే వినాయక నవ రాత్రుల ఉత్సవాలలో భాగంగా నిమజ్జనోత్సవాలకి స్ట్రీట్ లైట్‌లు, చెరువు కుంటాల దగ్గర తగిన ఏర్పాట్లు పూర్తి చేయాలని ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలి అని పంచాయతీ కార్యదర్శికి సూచించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఎంపిడిఓతో పాటు పంచాయతీ కార్య దర్శి శ్రీకాంత్, క్షేత్ర సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

### గని ప్రమాద సంఘటనల్లో

# కారుణ్య వారసులకు గ్రేడ్-3 క్లర్క్ పోస్టులకు అర్హత

- డిగ్రీ విద్యార్హత ఉంటేనే... - గుర్తింపు కార్మిక సంఘంతో జరిగిన నిర్మాణాత్మక సమావేశం మేరకు నిర్ణయం
- త్వరలోనే ద్వైపాక్షిక, త్రైపాక్షిక ఒప్పందాల అనంతరం ఉత్తర్వుల విడుదల
- సీఎండీ నూనావత్ బలరాం నాయక్ ఆదేశాలు జారీ



**సూర్య, సెంటినరీ కాలనీ**

గని ప్రమాదాల్లో మరణించిన ఉద్యోగుల వారసులకు ఇచ్చే కారుణ్య నియామకాల్లో పట్టభద్రులైన అభ్యర్థులకు క్లరికల్ గ్రేడ్-3 పోస్టులను ఇవ్వడానికి యాజమాన్యం అంగీకరించింది. ఈ మేరకు గుర్తింపు కార్మిక సంఘంతో జరిగిన 51వ నిర్మాణాత్మక సమావేశంలో జరిగిన చర్చల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు సంస్థ సీఎండీ నూనావత్ బలరాం నాయక్ ఆదేశాలు జారీ చేశారు. దీంతో త్వరలోనే సింగరేణి గుర్తింపు కార్మిక సంఘమైన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ తో యాజమాన్యం ద్వైపాక్షిక ఒప్పందం, అనంతరం డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ సమక్షంలో త్రైపాక్షిక ఒప్పందం చేసుకోనుంది. అనంతరం దీనికి సంబంధించిన ఉత్తర్వులు వెలువడనున్నాయి. గతంలో ఈ విద్యార్హత కలిగిన వారు జనరల్ అసిస్టెంట్‌గా మాత్రమే పని చేసే అవకాశం దక్కేది. అయితే 2009 లో జారీ చేసిన సర్క్యులర్ ప్రకారం టెక్నికల్ డిగ్రీలైన మైనింగ్, మెకానికల్, ఎలక్ట్రికల్, సివిల్ ఇంజనీరింగ్, డిప్లొమా(మైనింగ్/ మెకానికల్/ఎలక్ట్రికల్), ఐటిఐ(ఎలక్ట్రికల్/ఫిట్టర్ /వెల్డర్) కోర్సులు పూర్తి చేసిన వారికి విద్యార్హతల కు తగిన ఉద్యోగాలు కల్పించడానికి అంగీకరించారు. తాజాగా డిగ్రీ అర్హతను కూడా చేర్చి గ్రేడ్-3 క్లర్కు ఉద్యోగాలను కల్పించడానికి నిర్ణయించడం జరిగింది. అయితే ఒకవేళ మరణించిన ఉద్యోగి కుటుంబంలో అర్హులైన టెక్నికల్ డిగ్రీ ఉన్న వారసులు లేనిపక్షంలోనే డిగ్రీ అర్హత ఉన్న వారిని గ్రేడ్-3 క్లర్కు పోస్టు అభ్యర్థిత్వానికి పరిశీలించడం జరుగుతుంది.

**- ఇదీ నేపథ్యం**

ఈ ఏడాది జూన్ 27వ తేదీన జరిగిన డైరెక్టర్ (పర్సనల్) స్థాయి నిర్మాణాత్మక సమావేశంలో గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ చేసిన ప్రతిపాదనపై యాజమాన్యం స్పందించి ఒక అధ్యయన కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ వారు ఈ అంశంపై లోతుగా చర్చించి నివేదికను సమర్పించారు. దీనిపై సంస్థ సీఎండీ నూనావత్ బలరామ్ నాయక్ సానుకూలంగా స్పందిస్తూ ఇకపై గని ప్రమాదాల్లో మృతి చెందిన కార్మికుల పట్ల సానుభూతితో స్పందించి వారి కుటుంబంలో డిగ్రీ విద్యార్హతలు గల వారసులకు గ్రేడ్ 3 క్లర్కు పోస్టుకు అర్హత కలిగిస్తూ నిర్ణయం తీసుకున్నారు.త్వరలోనే జరగబోయే ద్వైపాక్షిక, త్రైపాక్షిక ఒప్పందాల అనంతరం ఉత్తర్వులు వెలువడనున్నాయి. సంస్థలో గ్రేడ్-3 క్లర్కు పోస్టుల లభ్యతను బట్టి కంపెనీ వీరి కోసం నిర్వహించే ప్రత్యేక పరీక్షలో డిగ్రీ అర్హత గల వారసులు పాల్గొనాల్సి ఉంటుందని పరీక్షలో పాసైన వారు మాత్రమే గ్రేడ్ 3 క్లర్క్ పోస్టుల నియామకానికి అర్హత సాధిస్తారు. గ్రేడ్-3 క్లర్కు పోస్టుల అర్హత పరీక్షలో ఉత్తీర్ణులు కాని వారసులను క్యాటగిరి ఒకటి జనరల్ అసిస్టెంట్‌గా గుర్తిస్తూ ఉద్యోగ అవకాశం కల్పించడం జరుగుతుంది.

# జిల్లా స్థాయి టాలెంట్ పరీక్షల్లో విద్యార్థుల ప్రతిభ

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

రాష్ట్రీయ ఆవిష్కార అభయాన్ కార్యక్రమంలో భాగంగా డిపార్ట్మెంట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ పెద్దపెల్లి జిల్లా స్థాయి గణిత, సైన్స్ క్విజ్ క్లబ్ కోసం జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ బుధవారం పెద్దపల్లి బాలికల జడ్పిహెచ్ఎస్ స్కూల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అకాడమిక్ మానిటరింగ్ కోఆర్డినేటర్ డాక్టర్ పిఎం షేక్, డిసిఈబి సెక్రటరీ డి.హనుమంతు, మండల విద్యాధికారి టి.సురేందర్, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అరుణ పాల్గొని ప్రశ్నా పత్రాన్ని విడుదల చేశారు. కార్యక్రమంలో మండల స్థాయిలో విజేతలుగా నిలిచిన సుమారు నూట యాభై మంది విద్యార్థులు టాలెంట్ టెస్ట్ పాల్గొన్నారు. పోటీ పరీక్షలో పాల్గొన్న విద్యార్థుల నుండి ప్రాథమికోన్నత స్థాయిలో ఐదుగురు,



సెకండరీ స్థాయిలో ఐదుగురు విద్యార్థులను రాష్ట్ర స్థాయిలో జరిగే టాలెంట్ టెస్ట్‌కు ఎంపిక చేశారు. సెకండరీ పాఠశాల స్థాయిలో బి. విక్రాంత్ (జెడ్పిహెచ్ఎస్ గర్ల్స్ మంథని), కే.భువన శ్రీ (జెడ్పిహెచ్ఎస్ గర్ల్స్ పెద్దపల్లి), ఎన్.పరమేష్ (జెడ్పిహెచ్ఎస్ గర్ల్స్ మంథని), ఎస్.శ్రీ చరణ్ పీఎం శ్రీ (జెడ్పిహెచ్ఎస్ పొత్కపల్లి), పి.అఖిల్ (టి జి ఎం ఎస్ లింగాపూర్),ఎలమెంటరీ స్థాయిలో బీ.ఠాగూర్ (జడ్పిహెచ్ఎస్ గర్ల్స్ మంథని), ఎం.సిద్ధార్థ (జడ్పిహెచ్ఎస్ వెంకటరావుపల్లి), ఎండి సాదుల్లా బడా (జెడ్పిహెచ్ఎస్ కనుకుల), సిహెచ్.చైత్ర (జెడ్పిహెచ్ఎస్ గర్ల్స్ పెద్దపల్లి), సిహెచ్.విఙ్ఞ సాయి (టిజిఎంఎస్ ధరియాపూర్) రాష్ట్రస్థాయి గణిత, సైన్స్ టాలెంట్ టెస్ట్‌కు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులను జిల్లా విద్యాధికారి మాధవి అభినందించి, విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, మెమొంటోలు బహుకరించారు. నిర్వహించి రాష్ట్రస్థాయి టాలెంట్ టెస్ట్‌కు ఎంపికైన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో గణిత ఫోరం సభ్యులు పి.హరి ప్రసాద్, అబ్దుల్ రావు, భరత్ రెడ్డి, జి. మోహన్, భౌతిక శాస్త్ర ఫోరం సభ్యులు జక్కం శ్రీనివాస్, ఆర్.రాజేశ్వరరావు, కే. జగదీశ్వర్ రెడ్డి, వంశీ కృష్ణ, జీవశాస్త్ర ఫోరం సభ్యులు జి. అంజన్ కుమార్, సాధన, కె. మహిపాల్ రెడ్డి, డి. శంకరయ్య పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి కింద రూ.80 వేల చెక్కు అందజేత

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం మండలం కలవచర్ల గ్రామంలోని కృష్ణకాలనీకి చెందిన పెయ్యాలా దేవేందర్‌కి సర్జరీ వైద్య చికిత్సకు సంబంధించిన నిమ్స్ ఆస్పత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతున్నట్లు సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకి తెలుపగా వెంటనే సిఎంఆర్ఎఫ్ ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం రూ.80 వేలు మంజూరు చేయించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందచేయడం జరిగింది. రూ.80 వేలు మంజూరు చేయించి అండగా నిలిచిన మంత్రి శ్రీధర్ బాబుకి వారి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

## 108 రకాలతో మహా ప్రసాద కార్యక్రమం

**సూర్య యైటింక్లయిన్ కాలనీ**



8 ఇంక్లైన్ కాలనీలోని ఓల్డ్ షిర్క్ సాయి మారుతి నగర్‌లో వరసిద్ధి వినాయక మండపంలో వినాయకుడికి 108 రకాలతో మహా ప్రసాద కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండపం ఆవరణ భక్తులతో కిటకిటలాడింది. భక్తులు స్వామి వారికి పూలతో, పండ్లతో, నైవేద్యాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. 108 రకాల వంటకాలతో చేసిన మహా ప్రసాదాన్ని స్వామివారికి సమర్పించి, తరువాత భక్తులకు పంపిణీ చేశారు.భక్తులు గణపతిని దర్శించుకొని కుటుంబ సుఖశాంతులు, ఆరోగ్యసంపదలు, సమృద్ధి కలగాలని ప్రార్థించారు. కార్యక్రమం అనంతరం భక్తులు గణేశుని నామస్మరణ చేస్తూ మహా ప్రసాదాన్ని స్వీకరించారు.

## వినాయక మండపాల వద్ద ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మండలంలోని రాఘు వపూర్ గ్రామంలో పలు వినాయక మండపాల వద్ద ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు ప్రత్యేక పూజలు నిర్వ హించారు. మాజీ సర్పంచ్ ఆడెపు వెంక టేశం పుట్టిన రోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు కొండ సుధాకర్, ఆకుల సంపత్, కొడపత్రి మధు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గణపతి మండపం వద్ద గోమాత పూజ


**సూర్య-సుల్తానాబాద్**



గణపతి నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా పూసాల శ్రీ భక్త మార్కండేయ స్వామి ఆలయం లో విఘ్నేశ్వరుడి మండపం ముందు ఆలయ కమిటీ చైర్మన్ వలస నీలయ్య ఆధ్వర్యంలో బుధవారం ఏకాదశిని పురస్కరించుకొని గోమాత పూజ మహోత్సవమును భక్తులు అత్యంత వైభవంగా నిర్వహించారు. గోమాతలో 33 వేల దేవతలు కొలువై ఉన్నాయని పురాణాలు చెబుతున్నాయని వాటిని ప్రసన్నం చేసుకొని గోమాత ఆశీర్వచనం పొందడం ద్వారా చక్కటి ఫలితం లభిస్తుందని పూజారులు పేర్కొన్నారు. పెద్ద సంఖ్యలో మహిళలు భక్తులు గోమాతకు పూజలు నిర్వహించి గాసం అందించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ఛైర్మెన్, వల్స నీలయ్య, నల్ల మల్లేశం, బుర్ల శ్రీధర్, ఒడ్నాల రమేష్, బుర్ర సునీల్, జూలూరి రాజమౌళి, జూలూరి సత్తయ్య, మేడిశెట్టి లక్ష్మీకాంతంలతోపాటు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## పెండింగ్ వేతనాలు చెల్లించాలని ధర్నా

**సూర్య - పెద్దపల్లి రూరల్**



తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో పెద్దపల్లి మండల పరిషత్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం ఎంపీడీవోకు వినతి పత్రం అందజేశారు. యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ఖాజా మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులు గత రెండు నెలల వేతనాలు చెల్లించాలని, మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలని అన్నారు. పండగ పూట పస్తులు ఉండకుండా వేతనాలు చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని,తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఈ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా గ్రీన్ ఛానల్ ద్వారా ప్రతినెల వేతనాలు చెల్లింపులు జరిగేలా చూడాలని, పెండింగ్ వేతనాలు చెల్లించాలని ఇన్సూరెన్స్ సౌకర్యాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ మండల ప్రధాన కార్యదర్శి జంగపల్లి, నరేష్ దొంత కనకయ్య, బండారి అశోక్, ఎండి ముస్తఫా, ప్రభాకర్, పరుశరాములు, రాజయ్య, ఓదెలు, శ్రీధర్, మధునయ్య, ఇజ్రాయిల్, సంపత్, రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ బరోసా ప్రజలతో మేము

**- కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇండ్లు**

**సూర్య చిగురుమామిడి**



చిగురుమామిడి మండలంలోని బుధవారము కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సుందరగిరి, గగిరెడ్డిపల్లి, లంబడిపల్లి. గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పనుల జాతరలో భాగంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంది తిరుపతిరెడ్డి, సుందరగిరి గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎనగందుల లక్ష్మణ్, నరాల రాజయ్య, సందబోయిన సంపత్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డులు అంగన్వాడీలు స్కూల్ కిచెన్ షెడ్లు అదనపు భవనాలు, సీసీ రోడ్లు గ్రామ మంచినీటి సౌకర్యానికి అవసరమైన మోటార్ బోర్, గ్రామ పేద ప్రజలకు ఆరోగ్య పరమైన సహాయాలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు ఎల్ఓసిలు పలు అభివృద్ధి పనులు, ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి సమీక్ష సమావేశాలు నిర్వహించడం జరిగింది..ఇట్టి కార్యక్రమంలో హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ ఎండి కుత్బుద్దీన్, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు ఓరుగంటి భారతి దేవి, మండల ఉపాధ్యక్షులు పచ్చిమాట్ల జగన్, అందే సురేష్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బోయిని వేణు గోపాల్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు ఎండి షాబోద్దీన్, మండల ప్రధాన కార్యదర్శి పూల లచ్చిరెడ్డి, రెడ్డి సంగం మండల అధ్యక్షులు కాటం సంపత్ రెడ్డి, బీసీ సంఘం మండల అధయక్షులు రామోజు రాజు,గ్రామ శాఖ అధ్యక్షులు ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి, వంటకాల సంపత్ రెడ్డి, పీచు మల్లారెడ్డి, తెలు వెంకన్న, ఎలగందుల లక్ష్మణ్, ఎంద్రా అనిల్, తాజా మాజీ ప్రతినిధులు, శ్రిముర్తి రమేష్, మండల సీనియర్ నాయకులు, కవ్వంపల్లి సంజీవ్, ఖాతా తిరుపతి, ఠాగూర్ దిలీప్ సింగ్, సందెబోయిన రాజు, గట్టి వెంకటేశ్వర్లు, రాజేశ్వర్ రెడ్డి బొమ్మగని వెంకటేశ్వర్లు ముసపూరి తిరుపతి,పర్షరములు, బొమ్మగాని వెంకటేశ్వర్లు,మండల యువజన నాయకులు జిల్లెల్ల రమేష్, బట్టు శ్రీను జిలా శ్రీకాంత్, కాంగ్రెస్ నాయకులు మంద ఎల్లయ్య, నూనె కుమార్, జెల్ల కుమార్,గందే జీల సంపత్, రమేష్,చెంద్రయ్య,బుర్ర రాజు, సమ్మయ్య, కునా సంది రాజిరెడ్డి,ముసపురి అశోక్,రవీందర్, రాజయ్య, నంది కొండ మల్లారెడ్డి, జీల శేంకర్, హనుమండ్ల రాజిరెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అధికారులు పనులు చేపట్టాలి

**- జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ వసంత**

**సూర్య,రాయికల్**



ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అధికారులు పనులు చేపట్టాలనీ జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ దావా వసంత సురేష్ అన్నారు.రాయికల్ మండలంలోని మూట పల్లి-కొత్త పేట గ్రామ మధ్యలో ఉన్న బ్రిడ్జి గత కొన్ని రోజులు క్రితం కురిసిన వర్షాలకు దెబ్బతిని కొట్టుకుపోయి రాకపోకలు పూర్తిగా నిలిచిపోగా స్థానిక నాయకులతో కలిసి బ్రిడ్జినీ ఆమె సందర్శించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగిత్యాల రాయికల్ నిర్మల్ జిల్లా వరకు ఈ బ్రిడ్జి అనుసంధానంగా ఉందని,ఈ బ్రిడ్జిని వెంటనే తాత్కాలిక మరమ్మత్తులు చేసి రాకపోకలకు ఇబ్బంది కాకుండా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, అలాగే దీనికి శాశ్వత పరిష్కారం చేయాలని సంబంధిత అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో బి.ఆర్.యస్ పార్టీ మండల అధ్యక్షులు బర్కం మల్లేష్, కో-ఆర్డినేటర్ తురగ శ్రీధర్ రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ మహేశ్వర్ రావు,మాజీ ఎంపీటీసీ మందుల శ్రీను, నాయకులు ప్రశాంత్ రావు,కంటే గంగారాం,అలుపట్ల లక్ష్మణ్,సుతారి తిరుపతి,గంగారెడ్డి,ప్రవీణ్,చిన్నా,అరె బుచ్చన్న,రాజేశ్వర్ రెడ్డి,రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## సర్కారు హామీలు సత్వరం నెరవేర్చాలి

**- టీ పెన్షనర్ల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్**

**సూర్య జగిత్యాల అర్బన్**




ఉద్యోగుల,ఉపాధ్యాయుల పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి టీజీఈ జేఏసీ నేతలకు సర్కారు మంగళవారం ఇచ్చిన హామీలు సత్వరం నెరవేర్చాలని తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు.ఉద్యోగుల ఆరోగ్య పథకంపై వారంలో విధివిధానాలు ఖరారు చేస్తామని,జేఏసీ నేతలు ప్రతిపాదించిన డిమాండ్లను దశలవారీగా పరిష్కారానికి మంత్రివర్గ ఉప సంఘం, అధికారుల కమిటీ ఇచ్చిన హామీ జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్ ఆధ్వర్యంలో చేపట్టిన ఆందోళన కార్యాచరణ ఫలితమేన్నారు.ఏంతో ఆశతో ఎదురుచూస్తున్న పీఆర్సీపై కూడా ప్రభుత్వం ప్రకటన చేయాలని, పెన్షనర్ల సమస్యలన్నీ పరిష్కరించాలని కోరారు.ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పి.సి.హన్మంత రెడ్డి, సహాయ అధ్యక్షుడు బొల్లం విజయ్,కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం,ఉపాధ్యక్షులు వెల్ముల ప్రకాష్ రావు, ఎం.డి.యాకూబ్,సంయుక్త కార్యదర్శులు దిండిగాల విఠల్, కట్ట గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలి

**సూర్య ఇబ్రహీంపట్నం**



కోరుట్ల నియోజకవర్గంలోని ఇబ్రహీంపట్నం మండల్ కోజాన్ కొత్తూరు కేశవపూర్ కోమటి కొండాపూర్ ఎద్దండి గ్రామాలలోనీ పరి పసుపు మొక్క జొన్న తదితర పంటలు నీటా మునిగిపోయాయని ఆయా గ్రామాల రైతులు మానుక ప్రవీణ్ కుమార్ తో మొరపెట్టుకున్నారు. నష్టపోయిన ఆయా గ్రామాల రైతులు బాసెట్టి లింగన్న బాసెట్టి లక్ష్మీనారాయణ రాజా గంగారం రాజన్న వెల్లాల నరేష్ నాగన్న గుండ్ల గణేష్ బెంగాల గంగాధర్ రాజేందర్ రాజశేఖర్ నరసవ్వ మొదలగు పంట రైతుల నష్టాన్ని పరిశీలించి అనంతరం ఆయన మాట్లాడుతూ నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం రైతులను నష్టపరిహారం చెల్లించాలని అలాగే జిల్లా కలెక్టర్ జిల్లా మంత్రి వెంటనే స్పందించి రైతులను ఆదుకోవాలని మానుక ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కటకం మహదేవ్ రఫీ దిన్ మారుతి గజ్జెల్లి గణేష్ శంకర్ రమేష్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

## బహరైన్‌లో ఘనంగా పద్మశాలి సమాజ్ వినాయక చవితి వేడుకలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



పద్మశాలి సమాజ్ బహరైన్ వారి ఆధ్వర్యంలో బుధవారం వినాయకచవితి వేడుకలు మహారాష్ట్ర కల్చరల్ హాల్ మనామలో అంగరంగ వైభవంగా జరిగాయి. బహరైన్‌లో నివసిస్తున్న పద్మశాలీయులు అందరూ కుటుంబ సమేతంగా హాజరై వినాయక చవితి వేడుకలను అత్యంత వైభవంగా జరుపుకున్నారు. పద్మశాలి సమాజ్ బహరైన్ 10 వసంతాలు పూర్తి చేసుకున్న శుభసందర్భంగా సభ్యులందరూ వినాయక చవితి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ వేడుకలకు పద్మశాలి సమాజ్ బహరైన్ గౌరవ అధ్యక్షులు అల్లే గంగాధర్ నేత, అధ్యక్షులు దొంతల శంకర్ నేత, ఉపాధ్యక్షులు బాలే శ్రీధర్ నేత, ప్రధాన కార్యదర్శి అవధూత నరేష్ నేత, కోశాధికారి మేరుగు శ్రీనివాస్ నేత, జాయింట్ సెక్రటరీలు కాచర్ల వంశి నేత, జోగనాగరాజు నేత, సభ్యత్వ కార్యదర్శి దీకొండ శ్యాంప్రసాద్ నేత, మీడియా సెక్రెటరీ సాంబారి కార్తీక్ నేత, ఈవెంట్/సాంస్కృతిక కార్యదర్శి జక్కుల కిరణ్ నేత, సంక్షేమ కార్యదర్శి మిట్టపల్లి రాజేందర్ నేత, సలహా కమిటీ సభ్యులు వేముల కృష్ణ నేత, యేముల సుధాకర్ నేత, గంగుల సుదర్శన్ నేత, భోగ సత్యనారాయణ నేత, నాయిని మధు నేత, దూలం రాజశేఖర్ నేత, బాలే పరమేశ్వర్ నేత, బొల్లావత్రి చిన్న భూమేశ్వర్ నేత,పెంబి. మహేందర్ నేత ఇతర సభ్యులు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో రైతు మృతి

**సూర్య ఎండపల్లి**



విద్యుదాఘతంతో రైతు మృతి చెందిన సంఘటన మండలంలోని మారేడుపల్లి గ్రామంలో చోటు చేసుకుంది, స్థానికుల సమాచారం మేరకు గ్రామానికి చెందిన రైతు లింగాల చిన్నయ్య రోజు వారి లాగానే మంగళవారం సాయంత్రం సమయంలో తను కౌలుకు చేస్తున్న వ్యవసాయ పొలానికి నీళ్లు పెట్టడానికి వెళ్లి చాలా సమయం అయిన తిరిగి ఇంటికి రాకపోయేసరికి, బుధవారం ఉదయాన్నే, కుటుంబ సభ్యులు వ్యవసాయ క్షేత్రం పొలం వద్దకు వెళ్లి చూడగా అపస్మారక స్థితిలో పడి ఉండడం గమనించి కుటుంబ సభ్యులు లబోదిబోమంటున్నారు, కాగా మృతునికి భార్య సుశీల ఇద్దరు కుమార్తెలు కలిగి ఉన్నారు.

## దిశా కమిటీ మెంబెర్ గా నియామకమైన బిక్య నాయక్

**సూర్య,రాయికల్**



రాయికల్ మండలం దావనపల్లి గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ భిక్య నాయక్ జగిత్యాల దిశా కమిటీ మెంబెర్‌గా నియమకం అయ్యారు. ఇట్టి నియామకం నకు సహకరించిన నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్‌కి,రాష్ట్ర నాయకులు మోరపెల్లి సత్యనారాయణ,జిల్లా అధ్యక్షులు యాదగిరి బాబు, మండల అధ్యక్షులు ఆకుల మహేష్‌కి భిక్య నాయక్ కృతజ్ఞతలు తెలిపారు.

## లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించాలి

**సూర్య ఇబ్రహీంపట్నం**



ఇబ్రహీంపట్నం మండలం బర్దిపూర్ గ్రామంలో మహ్మద్ సలీం పాల్గొని అయి ఇంకా ఇళ్ళు నిర్మాణం మొదలు పెట్టని ఇందిరమ్మ ఇళ్లుకి సంబంధించిన లబ్ధిదారులనీ కలిసి ఎందుకు మొదలు పెట్టడం లేదో వివరములు తెలుసుకోనీ వారు రెండు రోజులలో మొదలు పెట్టేలా అవగాహన ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఎంపిడిఓ సలీంతో పాటు క్లస్టర్ ఆఫీసర్ రాజ్ కుమార్, పంచాయతీ కార్యదర్శిలు దివాకర్, శ్రీకాంత్, ఫీల్డ్ అసిస్టెంట్ సుమన్, కారోబర్ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో కుంకుమ పూజలు

**సూర్య పెగడపల్లి**



గణేశ్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా భక్తి శ్రద్ధలతో కుంకుమ పూజలు నిర్వహించారు.మండలంలోని బతికపల్లి గ్రామంలో భక్త మార్కండేయ ఆలయంలో పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణేష్ నవరాత్రుల్లో భాగంగా మహిళలచే కుంకుమ పూజలు నిర్వహించారు.ఆలయ అర్చకులు నాగరాజు మహేంద్ర చార్య అధ్వర్యంలో గణేషుడికి పూజలు నిర్వహించి వేద మంత్రాల మధ్య కుంకుమార్చన చేశారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సేవా సంఘం అధ్యక్షుడు ఎలగొండ వెంకట రమణ,కార్యవర్గ సభ్యులు జుంజురు గంగ రాజేశం, తుమ్మ సత్తన్న,నల్ల మహేష్,పెంట శేఖర్,కోమాకుల రమేష్,కుల పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలలో బోధకుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

**సూర్య ఎండపల్లి**

మండలంలోని వివిధ ప్రాథమిక పాఠశాలల్లో తాత్కాలిక పద్ధతిలో బోధకులు ఆయాలుగా పనిచేయుటకు అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాధికారి సముద్రాల హరికృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు, జగిత్యాల జిల్లా విద్యాశాఖ అధికారి కే రాము ఆదేశాల మేరకు, ఎండపల్లి మండలంలోని పూర్వ ప్రాథమిక తరగతుల నిర్వహణకు అనుమతి పొందిన ప్రాథమిక పాఠశాలలు అయినా గుల్లకోట పడకల్ కొత్తపేట పాత గూడూర్ పాఠశాలల నందు పనిచేయుటకు బోధకులు అలాగే ఆయాలను తాత్కాలిక పద్ధతిలో 10 నెలల కాలానికి నియమించుటకు ప్రకటన విడుదల చేయడం జరిగిందని బోధకులకు కనీస విద్యార్హత ఇంటర్మీడియట్ లేదా తత్సమాన ప్రాథమిక విద్యా చేసినవారికి మొదటి ప్రాధాన్యత ఉంటుందని అలాగే ఆయా పోస్టులకు ఏడవ తరగతి చదివి ఉండాలని పూర్వ ప్రాథమిక బోధనలో అనుభవం ఉన్నవారికి ఈ పోస్టుల నియామకంలో, స్థానికత కలిగిన అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని ఈ పోస్టుల నియామకానికి గరిష్ట వయస్సు 44 సంవత్సరాలు అని ఎస్సీ, ఎస్టీ బీసీ, మైనార్టీ వర్గాల వారికి నిబంధనల మేరకు సడలింపులు వర్తిస్తాయని అలాగే బోధకులకు నెల వారిగా వేతనం 8000, అలాగే ఆయాలకు 6000 రూపాయలు అందించడం జరుగుతుందని, ఆసక్తి కలిగిన అభ్యర్థులు నిర్ణీత గడువు సెప్టెంబర్ 6 వ తేదీ లోగా దరఖాస్తుతో పాటు వారి ధ్రువీకరణ పత్రాలను ఎండపల్లి మండల విద్యా వనరుల కేంద్రంలో అందజేయాలని వారు తెలిపారు.

# బాలికా భద్రతా కార్యక్రమాలు భేష్

## - ఉగాండా ప్రతినిధుల కితాబు - బాలిక భద్రత కార్యక్రమాలపై ఉగాండా ప్రతినిధుల అధ్యయనం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



బాలికల భద్రత, విద్య, అభివృద్ధి, జీవన నైపుణ్యం కోసం జిల్లాలో చేపడుతున్న వాయిస్ ఫర్ గర్ల్స్, స్నేహిత వంటి కార్యక్రమాలను అధ్యయనం చేసేందుకు యుగాండా దేశపు "గర్ల్ ఆఫ్ ఉగాండా" సంస్థ ప్రతినిధుల బృందం బుధవారం జిల్లాలోని పలు ప్రభుత్వ పాఠశాలను సందర్శించింది. బాల బాలికలతో మమేకమై జిల్లా యంత్రాంగం నిర్వహిస్తున్న కార్యక్రమాలపై కితాబు ఇచ్చింది. హనుమాన్ నగర్‌లోని మైనారిటీ బాలికల గురుకుల పాఠశాల, బొమ్మకల్‌లోని మైనారిటీ బాలుర గురుకుల పాఠశాలల్లో బాలికల పరిరక్షణకు స్నేహిత క్లబ్, వాయిస్ ఫర్ గర్ల్స్ కార్యక్రమం ద్వారా చేపట్టిన అవగాహన కార్యక్రమాలను విశ్లేషించారు. అనంతరం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతితో ఈ బృందం సమావేశమైంది. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లాలో చేపట్టిన వాయిస్ ఫర్ గర్ల్స్, స్నేహిత కార్యక్రమాల గురించి వివరించారు. మహిళ, శిశు సంక్షేమం, పోలీస్, ఎక్సైజ్ వంటి వివిధ శాఖల అధికారులతో ప్రతి పాఠశాలలో స్నేహిత కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. ఈ అధికారులు సేఫ్ టచ్ అన్ సేఫ్ టచ్, మాదక ద్రవ్యాల దుష్పరిణామాలు, కెరియర్ గైడెన్స్, బాలల రక్షణ చట్టాలు వంటి వాటిని గురించి విద్యార్థులకు వివరిస్తారని తెలిపారు. ముఖ్యంగా బాలికలకు మాత్రమే కాకుండా బాలురకు కూడా ఈ కార్యక్రమాల గురించి విస్తృత అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. తద్వారా లైంగిక వేధింపులు నిరోధించవచ్చని, డ్రగ్స్ బారిన పడకుండా యువతను కాపాడవచ్చని తెలిపారు. స్నేహితా కార్యక్రమం ద్వారా ఇప్పటికే మొదటి దఫాలో జిల్లాలోని 30 వేల మంది విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని అన్నారు. చిన్నపిల్లలు లైంగిక వేధింపులకు గురయ్యే అవకాశం ఎక్కువగా ఉన్నందున రెండవ దఫాలో ఒకటి నుండి 5వ తరగతి విద్యార్థులకు ఈ అవగాహన ఉంటుందని అన్నారు. వాయిస్ ఫర్ గర్ల్స్ స్వచ్ఛంద సంస్థ ద్వారా కూడా ఈ అవగాహన కార్యక్రమాలు విస్తృతం చేశామని అన్నారు. జిల్లాలో ప్రభుత్వం నుంచి వచ్చే సౌకర్యాలు మాత్రమే కాకుండా సి ఎస్ ఆర్ నిధులతో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. క్రీడా పాఠశాల, బధిరుల ఆశ్రమం వంటివాటిపై ప్రత్యేక దృష్టి పెట్టామని తెలిపారు. చైల్డ్ హెల్ప్ లైన్ 1098 విస్తృత అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. బాలికలకు అకౌంటింగ్, స్వయం ఉపాధి వంటి వాటిపై అవగాహన వచ్చేందుకు వారిని స్వయం సహాయక సంఘాల్లో చేరుస్తున్నామని తెలిపారు. యుగాండా ప్రతినిధులు మాట్లాడుతూ పాఠశాలలోని బాలబాలికలు జీవన నైపుణ్యాలు, విద్య, స్వీయ రక్షణ, రక్షణ చట్టాలు తదితర విషయాల గురించి చక్కగా అవగాహన కలిగి ఉన్నారని, ఈ విధానాన్ని తమ దేశంలో అనుసరించేందుకు ప్రణాళిక రూపొందిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, డిఆర్‌వో వెంకటేశ్వర్లు, గర్ల్ ఆఫ్ ఉగాండా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మోనికా నైరాగుహాబ్వా, సహ వ్యవస్థాపకురాలు బాబ్, ప్రోగ్రామ్ అసోసియేట్ జోన్, ప్రోగ్రామ్ ఆఫీసర్ థెపిస్థ, వాయిస్ ఆఫ్ గర్ల్ సంస్థ నిర్వాహకులు వనిత ప్రభు, విద్యాశాఖ క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, నెహ్రూ యువ కేంద్ర కోఆర్డినేటర్ రాంబాబు, జిసిడిఓ కృపారాణి పాల్గొన్నారు.

# ఎంజెపి పాఠశాలను సందర్శించిన జిల్లా జడ్జి

**సూర్య, హుజురాబాద్**






హుజురాబాద్ పట్టణ శివారులోని కేసి క్యాంప్‌లో గల ఎంజెపి బాలికల గురుకుల పాఠశాలను బుధవారం జిల్లా సీనియర్ సివిల్ జడ్జి కె. వెంకటేష్ సందర్శించి పరిశీలించారు. ఇటీవల బాలికల పాఠశాలలో ఎలుకలు బాలికలను కరిచిన నేపథ్యంలో ఆయన పాఠశాలను సందర్శించి పాఠశాల పరిసరాలను పరిశీలించారు. తరగతి గదులు, వంట గదులు, పిల్లలు నివసించే ప్రదేశాలను ఆయన చూసి ప్రిన్సిపల్ శారదకు పలు సలహాలు, సూచనలు అందజేశారు. పరిసరాల పరిశుభ్రత పట్ల మరింత జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

**- చట్టాలపై అవగాహన ఉండాలి....**

ఎంజెపి బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల విద్యార్థినులు, యువతులపై అఘాయిత్యాలు పెరుగుతున్నాయని, యువత తెలిసి, తెలియక తప్పులు చేస్తున్నారని, అందుకే వారికి చట్టాలపై అవగాహన కల్పించామని అన్నారు. భవిష్యత్తులో ఏమైనా ఇబ్బందులు ఉంటే డిస్ట్రిక్ట్ లీగల్ సెల్ అథారిటీ టోల్ ఫ్రీ నంబర్ 15100కు సంప్రదించాలని అన్నారు. ఈ సదస్సులో జిల్లా డిప్యూటీ లీగల్ ఏఐడి కౌన్సిలింగ్ చార్జీ మహేష్, ఎస్ఐ యూనస్ అలీ, ప్రిన్సిపాల్ శారద, సిబ్బంది పాల్గొన్నారు.

# యస్.జి.ఎఫ్ వాలీబాల్ ఛాంపియన్షిప్ పోటీలలో పారమిత విద్యార్థుల హవా

**సూర్య కరీంనగర్**



ఈ నెల 1, 2వ తేదీలలో కరీంనగర్ అర్బన్ పాఠశాల క్రీడా సమాఖ్య ఆద్వర్యంలో స్థానిక ప్రభుత్వ పాఠశాల సప్తగిరి కాలనీలో జరిగిన 69 వ కరీంనగర్ అర్బన్ మండల అండర్-14, అండర్-17 బాలుర వాలీబాల్ ఛాంపియన్ షిప్ పోటీలలో 50 పాఠశాలలు పాల్గొనగా స్థానిక పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మొదటి స్థానం సాధించిఛాంపియన్షిప్ ను కైవసం చేసుకున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపీకృష్ణ తెలిపారు. ఈ ఛాంపియన్షిప్ సాధించిన విద్యార్థులను పాఠశాల చైర్మన్ డా. ఇ. ప్రసాదరావు మరియు డైరెక్టర్స్ ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, రాకేశ్, వి.యు.యం.ప్రసాద్, టి.యస్.వి.రమణ, కె.హన్మంతరావు, ప్రధానోపాధ్యాయుడు గోపికృష్ణ, సమన్వయ కర్తలు రవీంద్రపాత్రో, నాగరాజు, రాము, భవానీ, వ్యాయామ ఉపాధ్యాయులు యస్. రాజు, కె.గౌతమ్, జె శ్రీనివాస్‌లు ప్రత్యేకంగా అభినందించారు.

# మహా అన్నప్రసాద కార్యక్రమం

**సూర్య, వీణవంక**




వీణవంక మండలం హిమ్మత్ నగర్‌లో మహా అన్న ప్రసాద కార్యక్రమంను కమిటి సభ్యులు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గణనాథునికి పూజలు చేసి దాదాపు 1000 మందికి అన్నదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విఘ్నేశ్వర కమిటి అధ్యక్షులు దొండపాటి సదాశివ రెడ్డి, ఉపాధ్యక్షులు మోర్తల రఘువరన్, మారం మల్లారెడ్డి, జడల శ్రీకాంత్, దొండపాటి భగవాన్ రెడ్డి, చిలువేరు రమేష్, రాజు, రవీందర్, రాంబాబు, అజయ్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# విఘ్నేశ్వర స్వామికి విద్యార్థుల పూజలు

**సూర్య కరీంనగర్**

వినాయక చవితి నవరాత్రోత్సవాలు పురస్కరించుకుని స్థానిక జ్యోతినగర్‌లోని సాధన స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వినాయక చవితి నుండి నేటి వరకు ప్రతి దినం విద్యార్థులచే పూజలు అందుకుంటున్న విఘ్నేశ్వరుడికి విద్యార్థులు అత్యంత భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించి విద్యా సద్బుద్ధి కలగాలని భగవంతుణ్ణి కోరుకున్నారు. ఈ సందర్భంగా విద్యాసంస్థ చైర్మెన్ సీహెచ్. శ్రీనివాస రావు మాట్లాడుతూ



"విద్యతో పాటు ఆధ్యాత్మిక జీవన విధానాన్ని పండుగలు వేడుకల పట్ల బాధ్యత అవగాహనను విద్యార్థులకు నేర్పించాలనే ఉద్దేశ్యంతో ప్రతి దినం ఒక తరగతి వారితో పూజలు నిర్వహిస్తున్నామని" తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ధన లక్ష్మి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జనం కోసం ఏర్పాట్లను అధికారులు వెంటనే పూర్తి చేయించాలి

## - సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి

**సూర్య కరీంనగర్**



గణేష్ విగ్రహాలు నిమజ్జనానికై తరలి వెళున్న క్రమంలో రోడ్డులల్లో గుంతలు పూడ్చడానికి వివిధ నిమజ్జన ప్రాంతాలలో చదును చేసి మొరం, డస్ట్ పోయడానికి సిసి రోడ్డులలో కూడా గుంతలు పూడ్చడానికి మున్సిపల్ సాధారణ నిధులనుండి అత్యవసరంగా టెండర్లు పిలిచి కేటాయించిన 60 లక్షల డెబ్బై అయిదువేల రూపాయల పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కోరారు. విద్యానగర్ శ్రీరాంనగర్ కాలనీలో జరుగుతున్న పనులను పరిశీలించారు. సమయం తక్కువ ఉన్నందున రాత్రి పగలు అని చూడకుండా వెంటనే పూర్తి చేయాలని పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్లను ఫోన్ ద్వారా పురమాయించారు.

# బిజెపి రాష్ట్ర అధ్యక్షుడుకి ఘన స్వాగతం పలికిన నాయకులు

**సూర్య తిమ్మాపూర్**



కరీంనగర్ జిల్లా రేణికుంట టోల్‌గేట్ వద్ద బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు తొలిసారిగా జిల్లా పర్యటనకు విచ్చేసిన సందర్భంగా ఘనంగా స్వాగతం లభించింది. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులతో పాటు తెలంగాణ యువజన సంఘాల సమితి రాష్ట్ర అధ్యక్షులు సొల్లు అజయ్‌వర్మ నాగేశ్వరరెడ్డి, జగదీశ్వరచారి, నికేష్, ముత్యాల జగన్ రెడ్డి, శంకర్, మాడ వెంకటరెడ్డి, రంగు భాస్కరాచారి, మైపాల్ రెడ్డి, కొలిపాక రాజు, ప్రవీణ్ తదితరులు పాల్గొని రాష్ట్ర అధ్యక్షుడికి స్వాగతం తెలిపారు.

# శ్రీ హరిహర క్షేత్రం నందు మహా అన్న ప్రసాద కార్యక్రమం

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామంలో శ్రీ హరిహర క్షేత్రం నందు వినాయక నవరాత్రి సందర్భంగా బుధవారం మహా అన్నదాన కార్యక్రమంను కమిటి సభ్యులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు, మహిళలు, యువకులు, ప్రతి ఒక్కరి సహకారంతో ఘనంగా నిర్వహించారు. వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కమిటి సభ్యులు మాట్లాడుతూ ఈ అన్నదాన కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో మన గ్రామంలోని దేవాలయం అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహాయ, సహకారాలు అందజేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, భక్తులు, కమిటి సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

# నేచురల్ డైయింగ్, ప్రింటింగ్‌లో లతకు డిగ్రీ

**సూర్య, హుజురాబాద్**



ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలోని నేచురల్ డైయింగ్ ప్రింటింగ్‌లో హుజురాబాద్ పట్టణానికి చెందిన పులుగు లతా రెడ్డికి డిగ్రీ సర్టిఫికెట్ ను బుధవారం యూనివర్సిటి అధికారులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాబార్డ్ డిజిఎం దీప్తి, వి హబ్ ప్రతినిధి సీత, వ్యవసాయ విశ్వవిద్యాలయం రిజిస్టార్ డాక్టర్ జిఈసిహెచ్ విద్యాసాగర్, అగ్రి హబ్ ఎండి. జి.వెంకటేశ్వర్లు, అగ్రిహబ్ సిఈఓ విజయ్, ఔత్సహిక పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.

# దళిత బంధు రాకాసులు

## - దళిత బంధులో వసూళ్ల పర్వం - ఓ అధికారి కనుసన్నల్లో కలెక్షన్లు..




**సూర్య, వీణవంక**

హుజురాబాద్ నియోజకవర్గంలో పైలెట్ ప్రాజెక్టుగా దళిత బంధు పథకాన్ని మాజీ సీఎం కేసీఆర్ ప్రారంభించారని, నియోజకవర్గ వ్యాప్తంగా సుమారుగా 17,862 మందిని లబ్ధిదారులుగా గుర్తించి మొదటి విడతగా 5 లక్షల రూపాయలు విడుదల చేసిందని, రెండో విడత విడుదల చేసే సమయంలో అసెంబ్లీ ఎన్నికల కోడ్ రావడంతో రెండో విడత డబ్బులు బ్యాంకులో ఉన్నప్పటికి వాటిని వాడుకునే ఆదేశాలు రాలేదు. ఇప్పుడు ఆదేశాలు ఇస్తే దళిత బంధు పథకంపై అధికారులు, దళారులు కన్ను వేస్తున్నారు. ప్రభుత్వం హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గానికి 1,100 దళిత బంధు రెండో విడత యూనిట్లు మంజూరు చేయడానికి నిర్ణయం తీసుకొని కసరత్తులు చేస్తోంది. ఈ నేపథ్యంలో దళిత బంధు యూనిట్లను తమ అనుచరులకు, అభిమానులకు ఇప్పించుకోవడానికి కొంత మంది దళారులు ప్రయత్నాలు చేస్తున్నారు. వీణవంక మండల కేంద్రంగా దళిత బంధులో వసూళ్లకు ఓ అధికారి పాల్పడుతూ లబ్ధిదారులను దోచుకుంటున్నారని ఆరోపణ ఉంది. ఓ ఉద్యోగి దళిత బంధు లబ్ధిదారుల నుండి డబ్బులు వసూలు చేస్తున్నాడని, డబ్బులు ఇవ్వని లబ్ధిదారులను ఇబ్బందుల గురిచేస్తూ వారి దరఖాస్తులను తిరస్కరణకు గురయ్యే విధంగా చూస్తున్నాడని ఆరోపిస్తున్నారు. ఈ విషయం పై జిల్లా స్థాయి అధికారులు పట్టించుకోవడం లేదని లబ్ధిదారులు అంటున్నారు. ఇలాంటి అధికారుల మూలంగా ప్రభుత్వం లక్ష్యం నీరుగారుతున్నదని, లబ్ధిదారులు ఇబ్బందులు పడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని రోజుల్లో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ప్రభుత్వం భారీ ఎత్తున దళిత బంధు యూనిట్లను కేటాయిస్తుండడంతో దళారులు దృష్టి సారించి స్వప్ర యోజనం పొందడానికి ప్రయత్నిస్తున్నారు. ఇప్పటికే గ్రామాలు, ప్రజాప్రతినిధులు, అధికార పార్టీ నాయకుల ముసుగులో ఉన్న పలువురు దళారులు ఇందుకు అనుగుణంగా పావులు కదుపుతున్నారు. ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు పక్కాగా వ్యవహరించి అక్రమాలు అరికడితేనే అర్హులకు యూనిట్లు దక్కి ప్రయోజనం పొందే అవకాశాలున్నాయి. జీఎస్టీ పేరుతో దళితబంధు లబ్ధిదారులను ఏజెంట్లు రూ. లక్షల్లో మోసం చేశారు. ఒక్క యూనిట్‌కు రూ.10 లక్షల మంజూరు చేస్తే రూ. 3 నుంచి రూ. 4 లక్షలు జీఎస్టీ పేరుతో దోచేశారు. దీంతో అమాయక లబ్ధిదారులు లబోదిబోమంటున్నారు. కిరాణా, యంత్ర పరికరాలు, వాహనాలు, బర్లు, గొర్లు, చెప్పులు, సిమెంట్, ఇలా ప్రతీ యూనిట్‌లో జీఎస్టీ పేరిట పథకంలో రావాల్సిన రూ. 9.90 లక్షల్లో చాలా మందికి రూ.6 నుంచి రూ.7 లక్షల వరకే ముట్టజెప్పినట్లు సమాచారం. దళితబంధు పథక లబ్ధిదారులు చాలా మంది ఏజెంట్ల చేతిలో మోసపోయారు. అయితే దళితబంధు పథకం ద్వారా మంజూరైన యూనిట్‌కు నగదు నేరుగా లబ్ధిదారుడి బ్యాంక్ అకౌంట్‌లో జమకావాలి కానీ, కొంత మంది అధికారులు దళారుల ప్రలోభాలకు గురై లబ్ధిదారులకు ఆ డబ్బులను తమ అకౌంట్లోకి వేసుకోవడం, వారికి ఇవ్వాల్సిన డబ్బులు ఇవ్వలేదు.

**- అక్రమాలు అరికడితేనే ప్రయోజనం...**

జిల్లాలో మొదటి విడత పథకంలో ఎంపికయిన పలువురు లబ్ధిదారుల్లో కొందరు యూనిట్లు విక్రయించుకున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. మరికొందరు లక్ష్యం మేరకు యూనిట్లు ఏర్పాటు చేసుకొని ఆర్థిక స్వావలంబన దిశగా ముందుకు వెళ్తున్నారు. మొదటి విడతలో మెజార్టీ లబ్ధిదారులు ప్రజాప్రతినిధులు పలు ప్రాంతాల్లో దళారులుగా అవతారమెత్తి రెండో విడతలో తాము అనుకున్న వారికి యూనిట్లు ఇప్పించుకొని ప్రయోజనం పొందడంపై దృష్టి సారించినట్లు ప్రచారం జరుగుతోంది. దళారుల ప్రయత్నాలు సఫలీకృతమైతే దళిత బంధు ఆశించిన లక్ష్యాన్ని అందించే అవకాశాలు నీరుగారుతాయి. రెండో విడత దళిత బంధు పథకంలో గతంలో జరిగిన తప్పిదాలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాల్సిన అవసరముంది. దళారుల బెడద లేకుండా నేరుగా లబ్ధిదారుల సమక్షంలోనే యూనిట్ల ఎంపికపై అవగాహన కల్పించి, ఉపాధి కల్పనపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించే దిశగా అధికారులు చర్యలు చేపట్టాల్సిన అవసరముంది.

# రాష్ట్ర బిజెపి అధ్యక్షుడికి ఘన స్వాగతం

**సూర్య కరీంనగర్**

కరీంనగర్ పర్యటనకు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు ఎన్.రామచందర్ రావు ను అల్గునూర్ చౌరస్తా వద్ద మాజీ మేయర్ వై.సునీల్ రావు భారీ గజమాలతో సత్కరించి స్వాగతం పలి కారు. అనంతరం కోతిరాంపూర్‌లోని కొండ సత్యలక్ష్మీ గార్డెన్‌లో నిర్వహించిన కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పోలింగ్ బూత్ అధ్యక్షుల సమ్మేళనంలో ముఖ్య అతిథులుగా కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారికి వై.సునీల్ రావు రామబాణం బహుకరించారు. మీ ఆధ్వర్యంలో రాబోయే రోజుల్లో రాష్ట్రంలో బిజెపి అధికారం లోకి రావాలని కోరారు. అనంతరం వారు పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో పార్టీ కోసం కష్టపడి పనిచేసే కార్యకర్తలను రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించే బాధ్యత మాదే అన్నారు. స్థానిక సంస్థల్లో మెజారిటీ స్థానాలు కైవసం చేసుకునేందుకు కృషి చేస్తామన్నారు. ఎంపీటీసీ లను ఏకగ్రీవంగా గెలిపిస్తే ఐదు లక్షల రూపాయలు అలాగే జడ్పిటిసి లకు పది లక్షల రూపాయలను అయా గ్రామ, మండల అభివృద్ధికి ఇస్తామన్నారు. అలాగే మోడీ గిఫ్టుగా 8వ,9వ తరగతి విద్యార్థి, విద్యార్థినులకు కూడ సైకిళ్లను ఉచితంగా పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు ఎన్.కొమురయ్య, సిహెచ్ అంజిరెడ్డి, జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే బోడిగే శోభక్క, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావుకు ఘన స్వాగతం

**సూర్య గన్నేరువరం**

గన్నేరువరం మండలంలోని గుండ్లపల్లి టోల్‌గేట్ వద్ద బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావుకి ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు తిప్పర్తి నికేష్ రాష్ట్ర అధ్యక్షుడిని గజమాలతో సత్కరించి గౌరవించారు.





## జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా వినాయక నిమజ్జన వేడుకలు

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గణనాధుని భక్తిశ్రద్ధల మధ్య నిమజ్జనం చేశారు. అంతకుముందు పోలీసు కార్యాలయంలో జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమాలలో జిల్లా ఎస్పీ మహేష్ బి.గీతే తో పాటు అదనపు ఎస్పీలు శేషాద్రిని రెడ్డి,చంద్రయ్యలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా పరిదిలో ప్రజలు, పోలీస్ అధికారులు, సిబ్బంది తాము మొదలు పెట్టిన పనులు ఎలాంటి విఘ్నాలు లేకుండా పూర్తి అయ్యేటట్లు చూడాలని మహాగణపతిని మనస్పూర్తిగా కోరుకోవడం జరిగిందన్నారు.జిల్లా పోలీసు శాఖ సూచించిన మేరకు ఆయా మండపాల నిర్వాహకులు, యువత జాగ్రత్తలు తీసుకోవడం కనిపించిందని, ఇదేరీతిలో నిమజ్జనం రోజు వరకు ప్రతి ఒక్కరు పోలీస్ వారికి సహకరించాలని, ఎటువంటి ఆటంకాలు లేకుండా నిమజ్జన శోభయాత్ర నిర్వహించుకోవాలని ప్రజలను కోరారు. అనంతరం పోలీస్ పోలీస్ కార్యాలయంలో గత ఏడు రోజులుగా విశేష పూజలు అందుకున్న గణనాధుని శోభయాత్రను ఎస్పీ ప్రారంబించగా గణపతి దేవుని ప్రతిమను డప్పు వాయిద్యాలతో, పోలీస్ అధికారులు సిబ్బంది, పిల్లలు, మహిళల కోలాటం,ఆట పాటలతో ఆనందోత్సాహాల మధ్య మానేరు నదిలో నిమజ్జనం చేశారు. ఈకార్యక్రమంలో సి.ఐ లు , ఆర్‌ఐలు, ఎస్.ఐ లు, కార్యాలయ సిబ్బంది,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## యూరియా కోసం వ్యవసాయ కార్యాలయం ముందు రైతుల ఆందోళన

**సూర్య, హుజురాబాద్**

యూరియా కోసం ఎదురుచూపులు చూస్తూ విసిగి వేసారిన రైతన్నలు బుధవారం హుజురాబాద్ శాఖ కార్యాలయం ముందు ఆందోళన జరిపారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ గత వారం రోజుల నుండి యూరియా కోసం వ్యవసాయ పనులు వదిలేసి సింగిల్ విండో కార్యాలయాల చుట్టూ, ఆగ్రోస్, ఫర్టిలైజర్ల షాపుల చుట్టూ తిరుగుతు న్నామని, కానీ తమకు మాత్రం యూరియా దొరకడం లేదని అన్నారు. యూరియా ఎప్పుడు వస్తుందో తెలియకపోవడంతో ప్రతిరోజు హుజురాబాద్ కు రావడం ఎదురు చూస్తూ తిరిగి వెళ్ళడం జరుగుతుందని అన్నారు. యూరియా ఎప్పుడు వస్తుందో ఎప్పుడు రాదో తెలియని అయోమయ పరిస్థితుల్లో రైతు ఉన్నాడని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేటు ఎరువుల దుకాణదారులు యూరియా కావాలంటే పొటాష్ తీసుకుంటేనే యూరియా ఇస్తున్నారని, వచ్చిన యూరియాను కొంత వరకే రైతులకు ఇచ్చి మిగతా యూరియాను బ్లాక్ లో అమ్ముతున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి అలాంటి దుకాణాలపై చర్యలు తీసుకోవాలని కోరారు. వ్యవసాయ శాఖ కార్యాలయం ముందు ఆందోళన చేస్తున్న రైతులతో హుజురాబాద్ వ్యవసాయ అధికారి భూమి రెడ్డి మాట్లాడుతూ... యూరియా కేటాయింపులు జిల్లా కేంద్రం నుండి జరుగుతాయని, ఒక్కొక్క సింగిల్ విండోకు ఒక్కొక్క రోజున వస్తుందని ఆయన తెలిపారు. యూరియా స్టాక్ రాగానే తెలియజేయడం జరుగుతుందని, వచ్చిన యూరియాను రైతులకు తప్పనిసరిగా అందించడం జరుగుతుందని రైతులను శాంతింప చేశారు.

# విద్యార్థి దశ నుండే సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి.

## - సైబర్ క్రైమ్ డీఎస్పీ వెంకటరమణ

**సూర్య జగిత్యాల**



ప్రతి ఒక్కరూ విద్యార్థి దశ నుండే సైబర్ క్రైమ్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని సైబర్ క్రైమ్ డీఎస్పీ వెంకటరమణ అన్నారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు స్థానిక ఎస్ కె ఎన్ ఆర్ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో బుధ వారం విద్యార్థులకు సైబర్ నేరాల నివారణ పై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డీఎస్పీ వెంకటరమణ మాట్లాడుతూ నేటి డిజిటల్ యుగంలో సాంకేతిక పరిజ్ఞానం వేగంగా అభివృద్ధి చెందుతున్న కొద్దీ సైబర్ నేరాలు కూడా విపరీతంగా పెరుగుతున్నాయని విద్యార్థులకు వివరించారు. యువత ఎక్కువగా సోషల్ మీడియా, ఆన్‌లైన్ గేమ్స్, బ్యాంకింగ్ యాప్‌లు, డిజిటల్ లావాదేవీలను వినియోగిస్తున్నందున వారిని టార్గెట్ చేస్తూ నేరస్తులు కొత్త కొత్త పద్ధతుల్లో మోసాలకు పాల్పడుతున్నారని తెలిపారు. ప్రస్తుత కాలంలో వాట్స్‌అప్, ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా ను ఎక్కువ వాడుతున్నారు కాబట్టి వాటిని వాడేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను గురించి వివరించారు. ఈ యొక్క కార్యక్రమం లో నేర్చుకున్న విషయాల్ని ప్రతి ఒక్కరు మిగతా వారికి అవగాహన కల్పించాల్సి ఉంటుందని అన్నారు. ఉపాధ్యాయులు సైతం సైబర్ నేరాల నియంత్రణలో తమవంతు పాత్ర పోషించాల్సి ఉంటుంది అన్నారు. కొంతమంది నకిలీ ఎస్ఎంఎస్, వాట్సాప్ మెసేజ్‌లు పంపిస్తూ వాహనంపై పెండింగ్ ఛలాన్ ఉందని చెప్పడం, అటువంటి లింకులు క్లిక్ చేస్తే బ్యాంక్ వివరాలు మోసగాళ్లకు వెళ్ళే ప్రమాదం ఉంటుందన్నారు. పెండింగ్ ఛలాన్ వివరాలు ఎల్లప్పుడూ అధికారిక వెబ్‌సైట్, పార్కింగ్/ట్రాఫిక్ విభాగం అధికారిక యాప్ ద్వారానే చెక్, సోషల్ మీడియా, మ్యాట్రిమోని సైట్లలో నకిలీ ప్రొఫైల్‌లు సృష్టించి స్నేహం పెంచి డబ్బు కోరే ఘటనలు పెరుగుతున్నాయనీ పరిచయం లేని వ్యక్తులతో ఆర్థిక లావాదేవీలు చేయకూడదు అన్నారు. నకిలీ కస్టమర్ కేర్ నంబర్లు, బుకింగ్ లింకులు ఇచ్చి డబ్బు వసూలు చేస్తున్నారని ఎల్లప్పుడూ అధికారిక వెబ్‌సైట్/యాప్ ద్వారానే బుకింగ్‌లు చేయాలన్నారు. సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930 హెల్ప్ లైన్ నెంబర్, సైబర్ క్రైమ్ వెబ్‌సైట్ ద్వారా ఫిర్యాదు చేయాలని సూచించారు. తక్షణం సమాచారం ఇవ్వడం వలన బాధితులు తమ డబ్బు తిరిగి పొందే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని అన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు సైబర్ సేఫ్టీ విషయంలో జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని, సూచనలను గమనించి ఆచరణలో పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి రఘు చందర్ ,టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్ , సైబర్ క్రైమ్ ఎస్.ఐ లు కృష్ణ ,దినేష్, సైబర్ క్రైమ్ సిబ్బంది ,కళాశాల అధ్యాపకులు, 300 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు చదువుపై మక్కువ కలిగే విధంగా బోధన చేయాలి

### - తహసిల్దార్ పుష్పలత

**సూర్య రుద్రంగి**



సులవైన రీతిలో విద్యాబోధన చేసి విద్యార్థులకు చదువుపై మక్కువ కలిగే విధంగా కృషి చేయాలని తహసిల్దార్ పుష్పలత అన్నారు. బుధవారం రుద్రంగి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో టీఎల్ఎమ్ మేళాను ఎంపీడీఓ నటరాజ్, ఎంఈఓ రామకృష్ణలతో కలిసి తహసిల్దార్ పుష్పలత ప్రారంభించారు. ఈ మేళలో మండలంలోన్ని అన్ని పాఠశాల ఉపాధ్యాయులు తమ ఎగ్జిబిట్స్ ను ప్రదర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేళలో ఉపాధ్యాయులు ప్రదర్శించిన ఎగ్జిబిట్స్ను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయడానికి, పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేస్తుంద న్నారు. టీఎల్ఎమ్ వినియోగంపై దృష్టి సారిస్తూ సులవైన రీతిలో విద్యాబోధన చేస్తే విద్యార్థుల హాజరు శాతం పెరుగుతుందన్నారు. బోధన సులభతరం అవుతుందన్నారు. ఉపాధ్యాయులు ప్రదర్శించిన ఎగ్జిబిట్స్ లను స్థానిక పాఠశాల విద్యార్థులు ఆసక్తిగా తిలకించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సమ్మిరెడ్డి, న్యాయనిర్ణేతలుగా అంజలి, వసంతయ్య, సురేష్, ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు గడప వేణు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి సహాయం చేయాలని ఆలోచన.

### - మానవత దృక్పథంతో నిత్యం స్పందిస్తున్న గుంటి ఎల్లయ్య.

### - నిరుపేదలకు అండగా నేనున్నానంటూ ముందుకు.

**సూర్య -చిగురుమామిడి**



చిగురుమామిడి మండలం రామంచ గ్రామానికి చెందిన పులి నారాయణ ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలై ఆసుపత్రిలో చికిత్స పొందు మృతిచెందగా, తన గ్రామంలో నిరుపేద కుటుంబాలకు చెందిన ఎవరైనా వ్యక్తులు మృతి చెందిన తెలిస్తే వెంటనే ఆ కుటుంబానికి తోచినట్టు సహాయం చేయాలనే మానవ శతృత్వదంతో అనునిత్యం స్పందిస్తూ ఆ నిరుపేద కుటుంబానికి గుంటి ఎల్లయ్య 50కిలోల బియ్యాన్ని అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. నారాయణ మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకుని ఓదార్చారు.అదే గ్రామానికి చెందిన మాధవరెడ్డి వెయ్యి రూపాయల విలువచేసే నిత్యవసర సరుకులను బాధిత కుటుంబానికి అందజేశారు.రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన నారాయణ కుటుంబాన్ని అన్ని రకాలుగా ప్రభుత్వం ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అందరితో కలివిడిగా ఉండే నారాయణ మృతి చాలా బాధాకరమని చిత్రపటం వద్ద ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీఅధ్యక్షులు కూతురు మల్లారెడ్డి,చకాంటి ఐలయ్య,పులి కనకయ్య,పులి రవి,కొండ లింగయ్య,పాకాల రాజు,పులి రమేష్,లోకిని సమ్మయ్య,పైస దుర్గయ్య,తుంగ సది,తదితరులు ఉన్నారు.

## వినాయక మండపం వద్ద కుంకుమ పూజలు.

### - ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నప్రసాదాన్ని ప్రారంభించిన ఎస్సై సాయి కృష్ణ.

**సూర్య -చిగురుమామిడి**



చిగురుమామిడి మండలం సీతారాంపూర్ గ్రామంలోని ఆంజనేయ స్వామి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అత్యంత భక్తిశ్రద్ధలతో కుంకుమ పూజలు నిర్వహించారు. అర్చకులు గంగు మురళీ శర్మ చేతుల మీదుగా కుంకుమ పూజ కార్యక్రమా లను వైభవంగా నిర్వహించారు. గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని పంటలు బాగా పండాలని వర్షాలు సమృద్ధి కురవాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భం గా చిగురుమామిడి ఎస్ఐ రేణికుంట సాయికృష్ణ మండపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎస్సైని శాలువా కప్పి నిర్వాహకులు ఘనంగా సత్కరించారు.శాంతియుత వాతావరణంలో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా భక్తి మార్గంలో వినాయక నిమజ్జనం జరుపుకోవాలని యువతకు ఎస్ఐ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వినాయక మండపం అధ్యక్షులు శ్యామకూర సంపత్ రెడ్డి,మాజీసర్పంచ్ శ్యామకూర శారద,గోగురి మురారిరెడ్డి,సంపత్ రెడ్డి,సంజీవ రెడ్డి, మాధవరెడ్డి, మూసుకుల రాజిరెడ్డి,రవీందరెడ్డి,సంధి శ్రీనివాస్ రెడ్డి,మలేషం, కిష్టారెడ్డి, మహీందర్ రెడ్డి,బండ సత్తయ్య గుప్తా,బండ సంపత్ గుప్తా,సుధాకర్ గుప్తా,రాజేశం గుప్తా,గ్రామ ప్రజలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సింగరేణి యువ బలగం ఆధ్వర్యంలో నిత్యావసర వస్తువుల పంపిణీ

**సూర్య సెంటినరీ కాలనీ**



సింగరేణి యువ బలగం ఆధ్వర్యంలో అడ్రియాల గనిలో జనరల్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న దుంపేటి ఆంజనేయులు-మమత కుమారుడు సూరజ్ కృష్ణ , కుమార్తె శాన్వీ జన్మదిన దినోత్సవాన్ని పురస్కరించుకొని శివరామ్ నగర్ లో నివాసం ఉంటున్న ఒక నిరుపేద కుటుంబానికి ఒక నెలకు సరిపడా నిత్యావసర సరుకులు ఆంజనేయులు చేతుల మీదుగా అందజేయడం జరిగింది. అనంతరం మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ సింగరేణి యువ బలగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలు చాలా అభినందనీయం అని, సమాజంలో ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత. చిన్న సహాయం కూడా ఒక కుటుంబానికి పెద్ద ఆశీర్వాదం అవుతుందని తెలిపారు. ఉద్యోగ బాధ్యతను నిర్వహిస్తూనే పేదవారి కోసం కృషి చేస్తున్న సింగరేణి యువ బలగం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి యువ బలగం సభ్యులు,లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలనీ అధ్యక్షుడు మేకల మారుతి యాదవ్, అల్లంకి చంద్రమౌళి, కొట్టే రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఘనంగా జాతీయ పోషకాహార వారోత్సవాలకు అపూర్వ స్పందన

**సూర్య కరీంనగర్**



ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి)లో జాతీయ పోషకాహార వారోత్సవాలు – 2025 ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డి. వరలక్ష్మి అధ్యక్షత వహించారు.పోషకాహార విభాగాధిపతి డా. విద్య మార్గదర్శకత్వంలో, జీవ విజ్ఞానశాఖాధిపతి డా. నల్ల మనోజ్ కుమార్ పర్యవేక్షణలో ఈ కార్యక్ర మాలు జరగగా, అధ్యాపకులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులలో ఆరోగ్యంపై చైతన్యం పెంపొందించేందుకు బాడీ మాస్ ఇండెక్స్ (BMI) తనిఖీ చేసి, చార్టులు తయారు చేయడం జరిగింది. అదనంగా విద్యార్థులకు సమతుల్య ఆహారం, విటమిన్లు ప్రోటీన్ల ప్రాధాన్యత, చెడు ఆహారపు అలవాట్ల దుష్ప్రభావాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా పోస్టర్ ప్రదర్శనలు, వ్యాసరచన, ప్రశ్నోత్తర పోటీలు నిర్వహించగా, విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు. “ఆరోగ్యమే మహాభాగ్యం, సరైన ఆహారమే ఆరోగ్యానికి మూలం” అని అధ్యాపకులు విద్యార్థులకు సూచించారు.కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం, చేశారు.

## 6న జిల్లాస్థాయి సబ్ జూనియర్, జూనియర్స్ యోగా పోటీలు

**సూర్య కరీంనగర్**

ఈ నెల 6న స్థానిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియంలో కరీంనగర్ జిల్లా స్థాయి సబ్ జూనియర్, జూనియర్స్ యోగాసన పోటీల ఎంపికలు నిర్వహించనున్నట్టు జిల్లా యోగా అసోసియేషన్ అధ్యక్ష – కార్యదర్శులు సర్దార్ రవీందర్ సింగ్ – నాగిరెడ్డి సిద్ధారెడ్డి లు ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి పోటీలు తేదీ 31 డిసెంబర్ 2025 వరకు 8 నుండి 10 సంవత్సరముల 10 నుండి 12 సంవత్సరంల 12 నుండి 14 సంవత్సరంల 14 నుండి 16 సంవత్సరముల 16 నుండి 18 సంవత్సరాల మధ్య వయసు గల బాల బాలికలకు నిర్వహించబడును. కావున ఆసక్తిగల కరీంనగర్ జిల్లా యోగా క్రీడాకారులు వారి జనన ధృవీకరణ పత్రం మరియు ఆధార్ తీసుకొని ఈనెల 6న ఉదయం 9 గంటలకు కోచ్లు వి కిష్టయ్య (8985275068) జి రామకృష్ణ (9346827689) పి మల్లేశ్వరిల (9059595266) వద్ద ఎంట్రీలు నమోదు చేసుకొని పాల్గొనవలసినదిగా కోరనైనది. పూర్తి వివరాలకు పై మొబైల్స్ ద్వారా సంప్రదించగలరు

## బీసీ సంక్షేమ సంఘం గ్రామ కమిటీ ఎంపిక

### - బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో

**సూర్య -చిగురుమామిడి**



చిగురుమామిడి మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు శ్రీరామోజు రాజ్ కుమార్ సమక్షములో బీసీ సంక్షేమ సంఘం గ్రామ శాఖ ఎన్నిక నిర్వహించడం జరిగింది. ఈ ఎన్నికలో గ్రామ శాఖ అధ్యక్షులుగా సిరవేణి సంపత్ కుమార్, కార్యదర్శిగా పోతర్ల శివాంజనేయులను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు శ్రీరామోజు రాజ్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్ర రాజకీయాలలో బీసీ వాదం బలంగా వినిపిస్తున్న తరుణంలో చట్టసభల్లో బీసీ ప్రజాప్రతినిధుల ప్రాతినిధ్యాన్ని పెంచవలసిన అవసరం ఉంది అందుకుగాను రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామాల్లో గ్రామాల్లో బీసీ సంఘాన్ని పట్టిష్టపరిచి బీసీ నాయకులను అధిక సంఖ్యలో గెలిపించు కోవడానికి మండలంలోని అన్ని గ్రామాలలో గ్రామ కమిటీలు ఏర్పాటు చేసి ప్రాతినిధ్యాన్ని పెంచుతాం. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బుర్ర శ్రీనివాస్, సింగిల్ విండో డైరెక్టర్ తాళ్లపల్లి తిరుపతి, బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు చెల్పూరి విష్ణమాచారి, మార్కా రాజ్ కుమార్ మండల నాయకులు, గుడిసె మల్లికార్జున్, పెసరీ శ్రీనివాస్, గంగుల లింగం యాదవ్, గుజ్జుల రాజు తదితరులు పాల్గొన్నారు.

## మైక్ సెట్ వితరణ

**సూర్య - పెద్దపల్లి రూరల్**



మండలంలోని పెద్ద బొంకూర్ గ్రామానికి చెందిన రిటైర్డ్ లైన్మేన్ పిల్లలమర్రి వీరేశం వినాయక ఉత్సవ కమిటి కీ 20,000/– రూపాలతో మైక్ సేట్ ను అందించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు వీరేశం ను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో ఉత్సవ కమిటీ అధ్యక్షులు మిట్టపల్లి శ్రీనివాస్, సీపెల్లి శ్రీనివాస్, కలవేన రవి, వేముల రామచంద్రం, కలవేన రాజు, కారుపాకల నాగరాజు, బొంగాని వెంకటేష్, మడుపు కృష్ణమాచారి, కలవేన సంపత్, అబ్బోజు సత్యనారాయణ, బైరి నంబయ్య, సీపెల్లి విరాట్ సాయి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రజలను దోచుకొని కుట్రలు చేసింది కల్వకుంట్ల కుటుంబమే

**- పట్టణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు తిరుమల గంగాధర్, కొంతం రాజం**

**సూర్య, కోరుట్ల టౌన్.**

అభివృద్ధి పేరుతో అవినీతి, అక్రమాలకు తెరతీసి తెలంగాణ రాష్ట్ర ప్రజలను దోచుకొని దాచుకొని కల్వకుంట చేసింది కల్వకుంట్ల కుటుంబమేనని కోరుట్ల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుమల గంగాధర్, మండల అధ్యక్షులు కొంతం రాజం ధ్వజమెత్తారు. కోరుట్ల పట్టణంలో బుధవారం పట్టణ, మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుమల గంగాధర్, మండల అధ్యక్షులు కొంతం రాజం మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా లక్ష కోట్లు తెలంగాణ రాష్ట్ర ప్రజల ధనాన్ని దోచుకున్నది కల్వకుంట్ల కుటుంబమేనని అన్నారు. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిందే కాకుండా దొంగ తనం చేసిన నేరస్తుడే దొంగ దొంగ అని అరిచినట్టుగా టిఆర్ఎస్ నాయకులు ధర్నాలు చేయడం



సిగ్గుచేటని అన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టు లో జరిగిన అవినీతి బయటకు వస్తే స్థానిక ఎమ్మెల్యే తండ్రి మాజీ ఎమ్మెల్యే 100 కోట్ల మేర కాళేశ్వరం ప్రాజెక్టులో కాంట్రాక్ట్ బినామీలకి ఇచ్చి అవినీతికి పాల్పడిన విషయం బయటకు వస్తుందని, ధర్నాలకు పాల్పడుతున్నారని అన్నారు. కాళేశ్వరంలో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని,మీ నాయకుడు కేసీఆర్ బిడ్డ కవిత చెప్పిన విషయం మర్చిపోయి ,కోరుట్ల లో ధర్నా చేయడం విడ్డూరం అని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరగలేనప్పుడు సిబిఐ విచారణ ఆదేశిస్తే మీకు వచ్చిన ఇబ్బంది ఏమిటని ప్రశ్నించారు...ఈ కార్యక్రమంలో కోరుట్ల కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తిరుమల గంగాధర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొంతం రాజం,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాళ్ళ సత్యనారాయణ,కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మ్యకల నర్సయ్య,కోరుట్ల నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి,కోరుట్ల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇంద్రాల హరీష్,వెంకటేశ్వర స్వామి దేవస్థానం డైరెక్టర్ చికిరేరి విజయ్,కోరుట్ల మండల యూత్ కాంగ్రెస్ మాజీ ఉప అధ్యక్షుడు సైదు గంగాధర్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుధవేణి రవి,తదితరులు పాల్గొన్నారు.

## బోధనలో సూపర్ - అవార్డు అందుకున్న (ఉత్తమ)టీచర్

**సూర్య, చొప్పదండి**



బోధన అంటే కేవలం పుస్తక జ్ఞానం పంచడమే కాదు, విద్యార్థుల మనసులను అలరిస్తూ వారిని సన్మార్గంలో తీర్చిదిద్దటం కూడా అని నిరూపించారు ప్రాథమిక పాఠశాల రాగం పేటలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న బిజిలికనకయ్య. పిల్లల ముఖాల్లో చిరునవ్వులు పూయించుకుంటూ పాఠాలను ఆనందకరమైన ఆటలతో మిళితం చేస్తూ బోధించే కనకయ్య తరగతి గది ఒక పాఠశాల కంటే ఒక పండుగ వాతావరణంలా మార్చారు.విద్యార్థి ఒక పాఠాన్ని భయంతో నేర్చు కోకుండా ఆహ్లాదంతో నేర్చుకొని అనుకరించేలా బోధిస్తున్నారు. బోధనలో తనకంటూ ఒక ప్రత్యేక ముద్ర వేసుకున్న బిజిలి కనకయ్య విద్యార్థుల ప్రతిభను వెలికి తీయడానికి పలు కొత్త పద్ధతులను అమలు చేస్తున్నారు.ఈ నేపథ్యంలో కనకయ్య ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక య్యారు. బుధ వారం జిల్లా కలెక్టర్ పమేల సత్పతి చేతుల మీదుగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నారు. కాగా కనుకయ్య అవార్డు అందుకోవడం పట్ల డిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వైద్యులరాజిరెడ్డి,యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ముల్కల కుమార్,టి పి టి ఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ అర్కాల శ్రీనివాస్, ఎస్ జి టి యు రాష్ట్ర కార్యదర్శి శాంతి కిరణ్, ఉపాధ్యాయ సంఘాల మండల బాధ్యులు శ్రీనివాస్,శ్రీనివాస్ రెడ్డి,వేణుగోపాల్, రామస్వామి,హరిచరణ్,రవి,హరిత శు భాకాంక్షలు తెలిపారు.

## బదిలీపై వెళ్తున్న క్వాలిటీ జిఎం భైద్యకు ఘన సన్మానం

**సూర్య-గోదావరిఖని:**

సింగరేణి కాలరీస్ లో రామగుండం రీజియన్ క్వాలిటీ జిఎం గా విధులు నిర్వహిస్తున్న డి.భైద్య ఒడిశా నైనీ బొగ్గు గనులకు జిఎం గా బదిలీపై వెళు తున్న సందర్భాన్ని పురస్కరించుకొని బుధవారం ఇక్కడి ఆర్జీ–1 జిఎం కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏరియా జనరల్ మేనేజర్ డి.లలిత్ కుమార్ భైద్య ను ఘనంగా సన్మానించి రిలీవింగ్ ఆర్డర్ అందజేశారు. రామగుండం రీజియన్ లో కీలకమైన క్వాలిటీ జిఎంగా సమర్ధవంతంగా సేవలు అందించిన భైద్య ను పలువురు అధికారులు అభినందించారు. బొగ్గు క్వాలిటీ పట్ల ఆయన తీసుకున్న జాగ్రత్తలు, క్వాలిటీ మెరుగుపరచుటలలో ప్రత్యేక శ్రద్ధ వహించి కంపెనీకి లాభాలు తీసుకొచ్చా రని కొనియాడారు. ఇంకా ఈ కార్యక్రమంలో రామగుండం ఏరియా–1ఇంచార్జ్ ఎస్ఓటు జిఎం రమేష్, ఏరియా ఇంజనీరు పి.రమేష్, ఇతర అధికారులు చిలక శ్రీనివాస్, ఆంజనేయులు, రమేష్, సాయి ప్రసాద్, రవీందర్ రెడ్డి, వీరారెడ్డి, బీమా, బ్రహ్మాజీ, లక్ష్మి రాజం, వసంత కుమార్ తదితరులతో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.



## ఆస్ట్రేలియా కంపెల బృందం అత్యాధునిక మైనింగ్ సాంకేతికతపై సమీక్ష

**- సిఅండ్ఎండి నూనావత్ బలరాం నాయక్**

**సూర్య, సెంటినరీ కాలనీ**



అత్యాధునిక, పర్యావరణ హిత మైనింగ్ టెక్నాలజీ, ప్లానింగ్, వెంటిలేషన్ తదితర రంగాలలో విశేష అనుభవం కలిగిన ప్రముఖ ఆస్ట్రేలియా కంపెనీలైన టాలిస్మాన్, ఆర్వీ ప్రతినిధులు మంగళవారం రాత్రి సింగరేణి సిఅండ్ఎండి నూనావత్ బలరాం నాయక్ తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వారు తమ సంస్థ అందించే సాంకేతిక సేవల గురించి వివరించారు. సింగరేణిలోని అడ్రియాలా లాంగ్‌వాల్ ప్రాజెక్టు, శాంతిఖని తదితర గనుల్లో ఎదురవుతున్న పలు సమస్యలకు పరిష్కారాలు సూచించేందుకు గనులను స్వయంగా సందర్శించాలని సీఎండీ కోరారు. వ్యాపార విస్తరణ లో భాగంగా, సింగరేణి విదేశాలలో కూడా క్రిటికల్ మినరల్స్ మైనింగ్ అవకాశాలను అన్వేషిస్తోందని, ఈ విషయంలో సహకారం అందించాలంటూ ఆయన సూచించారు. సుస్థిర మైనింగ్ కోసం సింగరేణి చేపడుతున్న చర్యలకు తమ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో తగిన పరిష్కారాలు చూపడానికి కృషి చేస్తామని టాలిస్మాన్, ఆర్వీ సంస్థల ప్రతినిధులు పేర్కొన్నారు. అలాగే ఆస్ట్రేలియాను సందర్శించి, తమ సాంకేతికతను చూడాల్సిందిగా సింగరేణి బృందానికి ఆహ్వానం పలికారు. ఈ సమావేశంలో టాలిస్మన్ గ్రూప్ డైరెక్టర్ గ్రాంట్ పాల్వర్త్, మైనింగ్ సలహా మండలి అధిపతి షాన్ హన్సెన్, ఆర్వీ ఆస్ట్రేలియా రీజనల్ అధికారి డేవిడ్ బెల్, ఆస్ట్రేలియా ట్రేడ్ %ద% ఇన్వెస్ట్‌మెంట్ కమిషన్ బిజినెస్ డెవలప్‌మెంట్ మేనేజర్ రామకృష్ణ దస్త్రాల, సింగరేణి డైరెక్టర్లు ఎల్.వి.సూర్యనారాయణ, కొప్పుల వెంకటేశ్వర్లు, ఈడీ (కోల్ మూవ్‌మెంట్) బి. వెంకన్న, జీఎం (కోఆర్డినేషన్ %ద% మార్కెటింగ్) టి. శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## విధులలో చేరిన జిఎం నలజాల రాధాకృష్ణ

**సూర్య, సెంటినరీ కాలనీ**





మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్గా నలజాల రాధాకృష్ణ విధులలో చేరారు. ఆయనకు స్థానిక అధికారులు స్వాగతం పలికారు. ఈయన కొత్తగూడెం కార్పొరేట్ ఎస్టేట్ జిఎం నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న జీఎం జి.దేవేందర్ సెలవులలో విదేశాలకు వెళ్లారు. తదనంతరం ఆయన కేకేఒసిలోని వినాయక పూజలో పాల్గొని అన్నప్రసాదం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం డంపర్స్ విభాగాన్ని పరిశీలించి, యంత్రాలకు అవసరమైన విడిభాగాలు సకాలంలో అందుబాటులో ఉంచాలని, బ్రేక్‌డౌన్లను తగ్గించి పరికరాలను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ ఆఫీసర్ మల్లయ్య, మేనేజర్ రామరాజు, ప్రాజెక్ట్ ఇంజనీర్ ఎన్. వెంకట వంశీధర్ శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటు జిఎం ఆర్.విజయ ప్రసాద్, ఎస్ఈ(ఐఈ) కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## మానేరు వాగులో గల్లంతయిన రైతు నాగయ్య కుటుంబానికి కేకే పరామర్శ

**- ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తామని హామీ**

**సూర్య, గంభీరావుపేట**



గంభీరావుపేట మండలం నర్మాల ఎగువ మానేర్ వాగులో వరదకు గల్లంతయిన పంపుకాడి నాగయ్య కుటుంబాన్ని సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి బుధవారం పరామర్శించారు. ఆకుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులను ఓదార్చి వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తామని హామీ ఇచ్చారు. అలాగే వారికి ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ వరదల్లో కొట్టుకుపోయిన నాగయ్య ఆచూకీ కోసం పోలీస్ ఎస్.డిఆర్ఎఫ్ రెవెన్యూ బృందాలు గాలిస్తున్న దొరకకపో వడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్. ఎప్పటికప్పుడు వివరిస్తూ వారికి ప్రభుత్వం ద్వారా ఐదు లక్షల రూపాయలు కలెక్టర్ చేతుల మీదుగా అందించి వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించేలా చూస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం ఆ కుటుంబానికి అండగా ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హమీద్ బీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు. జిల్లా ఉపాధ్యక్షులు కొమిరిశెట్టి తిరుపతి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మట నరసయ్య. కాంగ్రెస్ సీనియర్ నాయకులు లచ్చయ్య ఒరుగంటి నర్సింలు. కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## యాదవ సంఘం ఆధ్వర్యంలో కుంకుమ పూజ, అన్నదాన కార్యక్రమం

**సూర్య, వీణవంక**



వీణవంక మండల కేంద్రంలోని యాదవ సంఘం ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కుంకుమ పూజ నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించి అన్న ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం అధ్యక్షులు మర్రి రవి యాదవ్, చిన్నాల ఐలయ్య, ముష్కే ఐలయ్య, శ్రీనివాస్, రంజిత్, చిన్నాల శ్రీకాంత్, గెల్లు సందీప్, కౌశిక్, ఆదితం వంశీ, రాకేష్, గెల్లు సమ్మయ్య, గెల్లు రమేష్, నాగరాజు, మేదుధుల నాగరాజు, మేడదుల రాహుల్, శంకర్, మల్లెత్తుల సదానందం, తొట్ల రాకేష్, నాయిమ్, సాయి, రణధీర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నేత పీర్ మహమ్మద్ కు గంగపుత్రుల సన్మానం

**సూర్య, వేములవాడ**



వేములవాడ పట్టణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గంగపుత్ర సంఘం ప్రతిష్ఠించిన వినాయక మండపాన్ని కాంగ్రెస్ నేత పీర్ మహమ్మద్ నిర్వాహ కుల ఆహ్వానం మేరకు గురు వారం సందర్శించారు. ఈ సందర్భంగా మండప నిర్వాహకులు పీర్ మహమ్మద్ ను శాలువాతో ఘనంగా సత్కరించారు.

## వినాయక నిమజ్జనంలో డీజేలకు అనుమతి లేదు

**- ధర్మపురి సిఐ రామ్ నరసింహారెడ్డి**

**సూర్య, ధర్మపురి**



వినాయక నిమజ్జనంలో డీజేలకు అనుమతి లేదని ధర్మపురి సిఐ రామ్ నరసింహారెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో ధర్మపురి మండల గణేష్ మండప నిర్వాహకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ గణేష్ నిమజ్జనాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకోవాలని అన్నారు. గణేష్ నిమజ్జనానికి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. గణేష్ నిర్వాహకులు సమన్వయంతో నిమజ్జనం చేసుకోవాలని, నిమజ్జనంలో డీజే లకు అనుమతి లేదనీ, ఎవరైనా చట్టాన్ని అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి ఎస్సై ఉదయ్ కుమార్, పోలీస్ సిబ్బంది మండప నిర్వాహకులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికుల ప్రమాద బీమాను పెంచిన రాష్ట్ర ప్రభుత్వం

## - హర్షం వ్యక్తం చేసిన పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు చిలువేరు స్వామి

**సూర్య, సెంటినరీ కాలనీ**



భవన నిర్మాణ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ద్వారా అందించే ఇన్సూరెన్స్ పెంచిన తెలంగాణ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి, కు భవన నిర్మాణ కార్మిక సమైక్య సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చిలువేరు స్వామి కార్మికులతో కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా స్వామి మాట్లా డుతూ...గత ప్రభుత్వంలో ఎన్నోసార్లు ఆందోళన కార్యక్రమాలు చేసిన పట్టించుకోలేదని ఇచ్చిన హామీలు కూడా అమలకు నోచుకోలేదని అన్నారు. కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కార్మిక కుటుంబాలకు ఎంతగానో ఉపయోగపడే యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ ను 6 లక్షల నుంచి 10 లక్షలకు గాను సాధారణ మరణం 1 లక్ష నుంచి 2 లక్షలు ,శాశ్వత అంగవైకల్యం 4 లక్షలు, పాక్షిక అంగ వైకల్యం 2 లక్షలు పెంచినందుకు చిలువేరు స్వామి హర్ష వ్యక్తం చేశారు. భీమ పెరుగుదలలో బి.ఎన్.ఆర్.కె.ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దరిపల్లి చంద్రం, రాష్ట్ర ప్రభుత్వంతో కార్మిక శాఖ మంత్రి తో పలుమార్లు చర్చించి పెరుగుదలకు కృషి చేసినందుకు వారి సేవలు అభినందనీయ మన్నారు.ప్రమాదంలో చనిపోయిన కార్మికులకు త్వరగా ఇన్సూరెన్స్ సొమ్ము అందేలా జాప్యం జరగకుండా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని అన్నారు.సంక్షేమ పథకాల ద్వారా అందించే మ్యారేజ్ గిఫ్ట్, మెటర్నిటీ బెనిఫిట్ 30 వేల నుంచి లక్ష రూపాయల కు పెంచాలని ,అలాగే 55 వయసు పైబడిన కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ద్వారా 10వేల పెన్షన్ సౌకర్యం కూడా కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్కే షరీఫ్, బైరి శంకర్, కుసుమ సురేష్, వెంగళ రాములు, కార్మికులు సంతోష్, సారయ్య, రోశయ్య, విష్ణువర్ధన్, సంతోష్, తదితర కార్మికులు పాల్గొన్నారు.

# గంజాయి అక్రమ రవాణా చేస్తున్న ఇద్దరు అరెస్ట్

- ఒక కిలో 220 గ్రాముల గంజాయి స్వాధీనం
- వివరాలు వెల్లడించిన 'ఖని' ఏసిపి మడత రమేష్

**సూర్య-గోదావరిఖని:**



పట్టణంలోని అడ్డగుంటపల్లి సిరి ఫంక్షన్ హాల్ వెనుక భాగంలో గల చెట్ల పొదల్లో ఇద్దరు వ్యక్తులు గంజాయి అక్రమ రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి ఒక కిలో 220 గ్రాముల డ్రై గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు గోదావరిఖని ఏసిపి మడత రమేష్ తెలిపారు. ఈ మేరకు బుధవారం సాయంత్రం ఇక్కడి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో సీఐ ఏ.ఇంద్రసేనారెడ్డి తో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నిందితుల వివరాలను ఆయన వెల్లడించారు. గంజాయి అక్రమ రవాణా చేస్తున్నారని పక్కా సమాచారం మేరకు గోదావరిఖని వన్ టౌన్ ఎస్ఐ రమేష్ తన సిబ్బందితో కలిసి ఆ ప్రాంతం లో సోదాలు చేయగా ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా కనబడడంతో వారిని అదుపులోకి తీసుకొని విచారించినట్లు తెలిపారు. తమ పోలీసుల విచారణలో ఆ ఇద్దరు వ్యక్తులు కొత్తగూడెం కు చెందిన కోడూరి అభినవ్ వర్ధన్, గోదావరిఖని పట్టణం శివాజీ నగర్ కు చెందిన చెరుకు శ్రీనివాస్ గా గుర్తించినట్లు తెలిపారు. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపా దించాలనే దురాశతో గంజాయి అక్రమ రవాణా చేస్తున్నట్లు నిందితులు తెలిపినట్లు చెప్పారు. అభినవ్ గోదావరి నది అవతల సిరోంచ నుండి గుర్తుతెలియని వ్యక్తులు వద్ద గంజాయి తీసుకుని రాగా వారి దగ్గర నుండి తక్కువ ధర కు కొనుగోలు చేసి ఆ గంజాయిని చిన్నచిన్న ప్యాకెట్లుగా మార్చి ఇక్కడ ఎక్కువ డబ్బులకు అమ్మడం జరుగుతుందని తెలిపారు. గంజాయి అక్రమ రవాణాకు పాల్పడే నిందితులను చాకచక్యంగా పట్టుకున్న ఎస్ఐ రమేష్, ఎస్సై అనూష, క్రైమ్ పార్టీ హెడ్ కానిస్టేబుల్ రమేష్, శ్రీనివాస్, సదానందం, కానిస్టేబుల్స్ రమేష్, మధుకర్, మధుసూదన్ ను ఏసిపి ప్రత్యేకంగా అభినందించారు.

# సింగరేణి అధికారుల నిర్లక్ష్యం వల్ల గీత కార్మికులకు కష్టాలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం లద్నాపూర్ ఎల్లమ్మ గుడి నీళ్లతో నిండడం ఆర్జీ-3 డివిజన్ సింగరేణి అధికారుల నిర్లక్ష్యమని తాజా మాజీ ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి తోట చంద్రయ్య, మాజీ డివిజన్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ బర్ల శ్రీనివాస్ ఆరోపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి అధికారుల నిర్లక్ష్యం వల్ల ఎస్సారెస్పీ కాలువ ద్వారా వచ్చే నీరు గత వందల సంవత్సరాల నుండి కాలువల ద్వారా బొక్కల వాగులో కలిసేదని, సింగరేణి అధికారులు నీటిని వెళ్లకుండా అడ్డుకట్ట వేయడం ద్వారా నీరు వెళ్లకుండా ఇబ్బందులు ఏర్పడుతున్నా యని తెలిపారు. గ్రామానికి సరఫరా చేసే మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ లోకి మురుగునీరు ప్రవేశించడం, స్మశాన వాటిక మునిగిపోవడం, గ్రామం లోకి మురుగు నీరు రావడం వల్ల వ్యాధులు వచ్చే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మురుగు నీరు వల్ల ప్రజలు అన్ని రకాల ఇబ్బంది పడుతున్నారని, తాగునీరు ఉపయోగించే పరిస్థితిలో లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. ఇప్పటికైనా సింగరేణి అధికారులు నీరు వెళ్లే విధంగా కాలువ తీసి గ్రామంలో నీరు ఆగకుండా సమస్య పరిష్కరిం చాలని కోరారు. లేని యెడల గ్రామస్తులందరూ జీఎం కార్యాలయం ముందు ధర్నా చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు, గ్రామస్తులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పేరు సూచిక బోర్డును ఏర్పాటు చేసిన యువకులు

**సూర్య ఎలిగేడు**



మండలంలోని ర్యాకల్ దేవ్ పల్లి గ్రామంలోని గణేష్ యూత్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యములో బుధవారం గ్రామ పేరు సూచిక బోర్డును ఏర్పాటు చేశారు. గ్రామానికి సూచిక బోర్డు లు లేవని,గ్రామం నుండి ప్రయాణం చేసే వారికి ఇతర గ్రామాల నుండి వచ్చే వారికి ప్రయాణికులకు ఇబ్బంది గా ఉండేదన్నారు. ఆ విషయాన్ని గ్రహించి గణేష్ యూత్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యములో గ్రామ పేరు సూచిక బోర్డు ను ఏర్పాటు చేశారు.ఎలిగేడు నుండి ర్యాకల్ దేవ్ పల్లి , రాములపల్లి, సుల్తాన్‌పల్లి రాజీవ్ రహదారి వెళ్ళే దారిలో మూలమలుపులు చాలా ప్రమాదకరమైన ఉన్నవని ఈ రోడ్డు లో చాలా ప్రమాదాలు జరిగి కొంత మంది మృత్యువాత పడ్డ సంఘటనలు కోకొల్లలని పేర్కొన్నారు.వాటి దగ్గర సూచిక జాగ్రత్త బోర్డులు సంబందిత %=ఉదీ% రోడ్లు,పంచాయత్ రాజ్ రోడ్డు శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి మూలమలుపుల సూచిక బోర్డులు ,ప్రమాదకరమైన స్థలంలో హెచ్చరిక జాగ్రత్త బోర్డులు ఏర్పాటు చేయాలని కమిటి సభ్యులు, గ్రామ ప్రజలు కోరుతున్నారు.కమిటీ సభ్యులు అసంపల్లి వసంత్,సుందరగిరి అజేయ్,బుర్ర కుమార్, వినేయ్, శివకృష్ణ,రాజేందర్,తిరుపతి రెడ్డి, దామోదర్, రాకేష్ సభ్యులు గ్రామ యువకులు శంకర్ ,మదు,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# 7న నిర్వహించే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

**సూర్య, సెంటినరీ కాలనీ**



కాంట్రాక్టు,ఔట్ సోర్సింగ్, స్కీం కార్మికులను పర్మినెంట్ చేసి కనీస వేతనం నెలకు 26 వేలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఈ నెల 7న హైదరాబాద్ లో జరిగే ఐఎఫ్టీయూ సదస్సును జయప్రదం చేయాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్(ఐఎఫ్టీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఓసిపి-2 ప్రాజెక్ట్‌లో కాంట్రా క్టు కార్మికుల సెక్షన్ లో పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి ఏ.వెంకన్న మాట్లాడుతూ కార్మికులకు ఉద్యోగ, ఉపాధి భద్రత,పని స్థలాల్లో రక్షణ,సమాన పనికి సమాన వేతనం, 8గంటల పని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు కార్మికుల తో పాటు ఆశ,అంగన్వాడి మిడ్ డే మీల్స్, గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీ కార్మికులతో ప్రభుత్వాలు వెట్టి చాకిరి చేయిస్తూ శ్రమ దోపిడీకి పాల్పడుతున్నారని ఆయన విమర్శించారు. ఈ సమస్యల పరిష్కారానికై ఈ నెల 7న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగు సదస్సుకు వివిధ రంగాల కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయా లని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు మట్ట ఓదెలు, శ్రీనివాస్, ఎం.రాజయ్య, కే.సది, ఎన్.సంపత్, కే.అజయ్, ఎన్.సంతోష్, రవితేజ, తదితరులు పాల్గొన్నారు.

# వినాయకుడికి 108 రకాలతో నైవేద్యాలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలోని విద్యానగర్ వినాయక మండపంలో 108 రకాల నైవేద్యా లను స్వామివారికి భక్తులు సమ ర్పించారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

# నైనీ ప్రాజెక్ట్ జిఎంగా బైద్య

## - సన్మానించిన అధికారులు

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఒరిస్సా రాష్ట్రం లోని అంగోల్ జిల్లాలో సింగరేణి యాజమాన్యం నడిపిస్తున్న నైనీ ప్రాజెక్ట్ జనరల్ మేనేజర్ గా డెబ్బులాల్ బైద్య ను సిఅండ్ఎండి నూనావత్ బలరాం నాయక్ నియమించారు. దీంతో ఆయన బుధవారం రిలీవ్ అయ్యారు. రామగుండం రీజియన్ క్వాలిటీ జీఎం గా విధులు నిర్వహిస్తున్న ఈయనను ఆర్జీ-1 జిఎం దొనకొండ లలిత్ కుమార్, ఏరియా అధికారులు సన్మానించి ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎస్ఓటు జిఎం రమేష్, ఏరియా ఇంజినీర్ పి.రమేష్, అధికారులు చిలుక శ్రీనివాస్, ఆంజనేయులు, రమేష్, సాయి ప్రసాద్, రవీందర్ రెడ్డి, వీరా రెడ్డి, భీమా, బ్రహ్మాజీ, లక్ష్మీరాజం, వసంత కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# నేడు జరిగే వినాయక నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు పూర్తి

## - సుమారు 200 మంది పోలీసులతో బందోబస్తు

## - ఏఎస్పి శేషాద్రిని రెడ్డి

**సూర్య, వేములవాడ**

వేములవాడలో గురువారం జరిగే వినాయక నిమజ్జనానికి పోలీస్ శాఖ తరపున అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఏఎస్పి శేషాద్రిని రెడ్డి తెలిపారు. సుమారు 200 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు.ప్రజలు శాంతియుత వాతావరణంలో నిమజ్జనం జరుపుకోవాలని, పోలీసు వారికి సహకరించాలని ఎస్పి శేషాద్రి రెడ్డి కోరారు.

# గణనాథులను దర్శించుకున్న చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవి శంకర్

**సూర్య కొడిమ్యాల**



కొడిమ్యాల మండల కేంద్రంలోని పద్మశాలి సేవా సంఘం , రెడ్ స్టార్ యూత్, గవర్నమెంట్ హాస్పిటల్ గల గణనాధులను బుధవారంమాజీ శాసనసభ్యులు సుంకే రవి శంకర్ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పులి వెంకటేష్ గౌడ్, పట్టణ అధ్యక్షులు కొత్తూరు స్వామి, పిఏసిఎస్ డైరెక్టర్ పర్లపల్లి ఆనందం, నాయకులు అంకం రాజేశం, సింగిరెడ్డి తిరుపతిరెడ్డి, పర్లపల్లి ప్రభుదాస్, బైరి వెంకటి,నేరెళ్ల మహేష్,బల్యం మల్లేశంయాదవ్, సుకూర్,మొగిలి రాకేష్, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఆర్జీ-3 స్పోర్ట్స్ కో-ఆర్డినేటర్‌గా జవ్వాజి

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ఆర్జీ-3, ఏపిఏ డివిజన్ స్పోర్ట్స్ కో-ఆర్డినేటర్ గా జవ్వాజి అంజయ్య ను యాజమాన్యం నియమించింది. ఈయన ఓసీపీ-2 లో జనరల్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్నారు. గుర్తింపు సంఘం ఏఐటియుసి తరపున కె.వి.ఎన్. రెడ్డి ఒక సంవత్సరం పూర్తి చేయగా, ఈ సంవత్సరం ప్రాతినిధ్య సంఘం ఐఎన్టీయూసీ తరపున జవ్వాజి అంజయ్య ను ప్రతిపాదించగా యాజమాన్యం కోఆర్డినేటర్ గా నియమించింది.

# వినాయక చవితి నిమజ్జనానికి కరీంనగర్‌లో పటిష్ఠ బందోబస్తు

## - పోలీసు కమీషనర్ గౌష్ ఆలం ఐపీఎస్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

వినాయక చవితి సందర్భంగా నిమజ్జన ఏర్పాట్లపై కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గణేష్ నిమజ్జనం శాంతియుత ంగా, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా జరిగేలా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా, ట్రాఫిక్ మళ్లింపు, రూట్ మ్యాపింగ్, విద్యుత్ జాగ్రత్తలపై దృష్టి పెట్టాలని సూచిం చారు. నిమజ్జనం జరిగే మార్గాల్లో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా అవసరమైన చోట్ల




ట్రాఫిక్ మళ్లింపు చర్యలు చేపట్టాలని, విగ్రహాలను కేటాయించిన రూట్లలో మాత్రమే తరలించాలని తెలిపారు. అలాగే, నిమజ్జన నిర్వాహకులకు విద్యుత్ తీగల పట్ల తీసుకో వాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని చెప్పారు. నిమజ్జన శోభాయాత్ర మార్గాలతో పాటు, రూఫ్‌టాప్, పుషింగ్ పార్టీ, స్టాటిక్ బందోబస్తు వంటి అన్ని కీలక ప్రాంతాల్లో పోలీసులు అప్రమత్తంగా ఉండాలని సీపీ సూచిం చారు. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ప్రజలు కూడా పోలీసులకు సహకరించి నిమజ్జనాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీ వెంకటరమణ, అడిషనల్ డీసీపీ (ఏ.ఆర్.) భీం రావు, ఏసిపి లు వెంకటస్వామి, విజయకుమార్, శ్రీనివాస్ లతో పాటు కమీషనరేట్ పరిధిలోని పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## లూజ్ వైర్లు సరిచేయకుంటే గ్రామంలోకి రావద్దు

### - సెస్ సిబ్బందిపై గ్రామస్తుల దాడి

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి లూజ్ వైర్లు సరిచేయకుంటే గ్రామంలోకి రావద్దు.. సెస్ సిబ్బందిపై గ్రామస్తుల దాడి పంట పొలాల్లోని లూజ్ వైర్లు సరిచేసినంకనే గ్రామంలోకి రావలంటూ గ్రామస్తుడు కర్రతో దాడి చేసిన ఘటన వీర్నపల్లి మండలం కంచర్లలో బుధవారం జరిగింది.గ్రామంలో ఉన్న లూజ్ వైర్లు సరిచేయ కుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, వాటిని సరిచేసిన తర్వాత బిల్లులు నమోదు చేయాలని మండిపడ్డారు. ఇద్దరి మధ్య వాగ్వాగం చోటుచేసుకోగా అసిస్టెంట్ హెల్పర్ శ్రీహరిపై కర్రతో రాజయ్య దాడి చేశాడు. దీంతో శ్రీహరిని సా?నికులు చికిత్స నిమిత్తం దవాఖానకు తరలించారు.

## అభిమానిపై ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆప్యాయత

**సూర్య వేములవాడ**



అసెంబ్లీ ఎన్నికల్లో తన అభిమాన నాయకుడు ఆది శ్రీనివాస్ వేములవాడ ఎమ్మెల్యేగా గెలువాలని వేములవాడ పట్టణం నాంపల్లికి చెందిన కదురు బాలయ్య నిత్యం అమ్మే కూరగాయల బండిని తన ప్రచార సాధనంగా చేసుకొని మైక్ లో జననేత ఆది శీనన్నను గెలిపించండి అంటూ తిరుగుతూ ప్రచారం నిర్వహించిన విషయం విదితమే. బుధవారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నాంపల్లిసాల రామన్నపల్లిలో కదూరు బాలయ్య ఇంటికి వెళ్లి వారి దంపతులకు నూతన వస్త్రాలు అందజేశారు. తన ఎన్నికల్లో మైక్ ద్వారా ప్రచారం చేసి గెలుపులో భాగస్వామ్యం కావడం పట్ల ధన్యవాదాలు తెలిపారు.

## కాంట్రాక్ట్ కార్మికులను తప్పుదోవ పట్టిస్తున్న యూనియన్ నాయకులు

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ లో పనిచేసే కాంట్రాక్టు కార్మికులను ఇతర యూనియన్ నాయకులు తప్పుదోవ పట్టిస్తున్నారని కాంట్రాక్ట్ వర్కర్స్ అండ్ ఔట్ సోర్సింగ్ లేబర్ యూనియన్(ఐఎన్టీయూసీ) ఆర్జీ-3 ఇంచార్జి ఉడుత శంకర్ ఒక ప్రకటనలో ఆరోపించారు. 2016 నుండి ఏ ఒక్క హక్కు కూడా సాధించినటువంటి ఇతర యూనియన్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం పదవిలోకి వచ్చాక పనికిరాని హామీలు ఇస్తున్నారని తెలిపారు. ఐఎన్టీయూసీ జనరల్ సెక్రటరీ, తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ జనక్ ప్రసాద్ నాయకత్వంలో కాంట్రాక్టు కార్మికులకు అనుగుణంగా ఏడు సమావేశాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కాంట్రాక్టు కార్మికుల జీతాలు ఎంత పెంచితే బాగుంటుందని ఒక నివేదిక తయారు చేసి సీఎం రేవంత్ రెడ్డి క్యాంపు కార్యాలయం కి పంపించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.



## మద్యం తాగి వాహనం నడిపిన ముగ్గురికి జైలు శిక్ష

**సూర్య కరీంనగర్**



మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పోలీసు లకు పట్టుబడిన ముగ్గురికి బుధవారం కోర్టు జైలు శిక్ష విధించింది. ఈ కేసును విచారించిన గౌరవ అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి, అడిషనల్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి శిక్షలను ఖరారు చేశారు. తమ్మిశెట్టి వరప్రసాద్ (26), గౌతమ్ నగర్, కరీంనగర్: మూడు రోజుల సాధారణ జైలు శిక్షతో పాటు 1000 జరిమానా... దాసరగొండ రవి (34), మానకొండూరు, కరీంనగర్: రెండు రోజుల సాధారణ జైలు శిక్ష...తోట రాజ్ కుమార్ (53), రాంపూర్, కరీంనగర్: ఒక రోజు సాధారణ జైలు శిక్ష పడింది. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను కఠినతరం చేసి, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నామని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం తెలిపారు. మద్యం తాగి వాహనం నడపడం నేరం కాబట్టి, ఇలా పట్టుబడిన వారిని చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని సీపీ తెలిపారు.

## గణనాధునికి నిత్య పూజలు

**సూర్య కరీంనగర్**



విద్యారణ్యపురి రోడ్ నెంబర్ 2లో గణేష్ మిత్ర మండలి ఆధ్వర్యంలో గణనాధునికి నిత్య పూజలు అత్యంత భక్తి శ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం భక్తులు దేవుని సందర్శించి,పూజా కార్యక్రమాలలో పాల్గొంటున్నారు.భక్తుల కోసం మండలి తరపున నిత్య అన్నదాన కార్యక్ర మం కూడా నిర్వహించబడుతోంది.మండలి ప్రతినిధులు మాట్లాడుతూ పూజలతో పాటు అన్నదాన కార్యక్రమాలు కొనసాగించడం ద్వారా మరింత మంది భక్తులకు సేవ చేయాలని సంకల్పించాం" అని తెలిపారు.ప్రతిరోజూ వందలాది మంది భక్తులు గణనాధుని సన్నిధిలో హాజరై,అనుభవిస్తున్న ఆధ్యాత్మిక ఆనందం ప్రత్యేక ఆకర్షణగా మారింది. విద్యారణ్యపురి ప్రాంతం లో ఈ నిత్య పూజలు భక్తి,సేవ, ఐక్యతలకు ప్రతీకగా నిలుస్తున్నాయి.

## ఎస్జిఎఫ్ మండల స్థాయి క్రీడోత్సవాలు

**సూర్య రామడుగు**



రామడుగు మండలం వెలిచాల ఉన్నత పాఠశాలలో ఎస్ జి ఎఫ్ మండల స్థాయి క్రీడోత్సవాలలో భాగంగా రెండవ రోజు బాలుర క్రీడలు నిర్వహించామని రామడుగు మండల కార్యదర్శి దత్తాత్రి శర్మ తెలిపారు.. ఇట్టి క్రీడలలో 300 మంది క్రీడాకా రులు పాల్గొన్నారు. దీనిలో ఎంపికైన క్రీడాకారులు జిల్లా స్థాయిలో జరిగే క్రీడలలో మండల జట్టు తరపున పాల్గొంటారు.. రెండవ రోజు క్రీడలకు ముఖ్య అతిథిగా జిల్లా పాఠశాల సమాఖ్య కార్యదర్శి వేణు గోపాల్ , వీర్ల హనుమంతరావు, కరీంనగర్ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి బాసరవేని లక్ష్మణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ విద్యార్థులందరూ క్రీడలలో చక్కగా రాణించి భవిష్యత్తులో 2% క్రీడా కోటాను ఉపయోగించుకొని మంచి ఉద్యోగాలు సాధించాలని ఆకాంక్షించారు. మొదటిసారిగా మండల క్రీడోత్సవాలకు విచ్చేసిన కార్యదర్శి వేణుగోపాల్ ని మండల ఎస్ జి ఎఫ్ పక్షాన ఘనంగా సన్మానించారు.ఇట్టి కార్యక్రమంలో వెలిచాల ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, %ూణద్రూ జు% లు రమేష్ ,ఎజాజ్ ,రూప రాణి వీర్ పాల్ రెడ్డి ,వెంకట లక్ష్మి ఆశాలు ,దేవేంద్ర, రాజశేఖర్, సాయి ,మహేష్, నరేందర్ గ్రామ పెద్దలు గాదె నరసయ్య, మాజీ వార్డ్ మెంబర్ శ్రీకృష్ణ , యుట్యూబర్ కాదే కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రెస్ క్లబ్ గణపతి నిమజ్జనం వేడుకలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల జిల్లా కేంద్రంలోని తహసీల్ చౌరస్తా వద్ద గల టియూడబ్ల్యూజే ఐజేయు అనుబంధ ప్రెస్ క్లబ్ లో ఏడు రాత్రులు పూజలందుకున్న గణపయ్య నిమజ్జనం వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. జిల్లా అధ్యక్షులు చీటి శ్రీనివాసరావు పర్యవేక్షణలో శోభాయాత్ర తహసీల్ చౌరస్తా వద్ద నుండి టవర్ మీదుగా చింతకుంట చెరువు వరకు కొనసాగింది. జర్నలిస్టులు ఏకరూప దుస్తులు ధరించి డప్పుల చప్పుల్లతో ఉత్సాహంగా, భక్తి పారవశ్యంలో నృత్యాలు చేస్తూ తీసుకువెళ్లి వినాయకున్ని చెరువులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బెజ్జెంకి సంపూర్ణ చారి, ఉపాధ్యక్షులు గడ్డల హరికృష్ణ, హైదర్ అలీ, సహాయ కార్యదర్శులు గుర్రం చంద్రశేఖర్, కోరేపు రాజ్ కుమార్, చింత నరేష్, ఉత్సవ కమిటీ సభ్యులు బొడ్డుపల్లి అంజయ్య, సీనియర్ పాత్రికేయులు ఎల్లాల రాజేందర్ రెడ్డి, నారాయణ రెడ్డి, మల్లారెడ్డి, అలిషెట్టి మదన్ మోహన్, షఫీ హనుమంతు పటేల్, లక్ష్మణ్, సట్ట శ్రీనివాస్, రాజిరెడ్డి తో పాటు గాజుల శ్రీనివాస్, హరీష్, పిట్టల శ్రీనివాస్, గాజుల మహేష్, కదర్ల రంజిత్, భరత్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## తుమ్మేటి సమ్మిరెడ్డి కి ఘన నివాళి

**సూర్య జమ్మికుంట**



జమ్మికుంట చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దివంగత నేత మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పిసిసి మీడియా సెల్ కన్వీనర్ తుమ్మేటి సమ్మిరెడ్డి ప్రధమ వర్ధంతిని కాంగ్రెస్ పార్టీ అభిమానుల మధ్య ఘనంగా నిర్వహిం చుకోవడం జరిగింది తుమ్మేటి చిత్రపటానికి పూలమాలవేసి పట్టణంలోని శివాలయంలో సమ్మిరెడ్డి పేరున అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు సుంకరి రమేష్ మాట్లాడుతూ ఎంతో కష్టపడి అంచలంచెలుగా ఎదిగి రాష్ట్ర నాయకత్వంలో చోటు సంపాదించుకొని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నటువంటి ముఖ్యమంత్రుల మన్ననలు పొందినటువంటి ఏకైక వ్యక్తి సమ్మిరెడ్డి అన్నారు ఈ ప్రాంతం నుంచి మార్కెట్ కమిటీ చైర్మన్ గా రెండు సార్లు ఏకధాటిక నియామకమై ఈ ప్రాంత రైతాంగానికి కార్మికులకు కర్షకులకు కార్యకర్తలకు అనునిత్యం అందుబాటులో ఉంటూ ఎన్నో సేవలు అందించిన ఘనత సమ్మిరెడ్డి అన్నకి దక్కిందని గర్వంగా చెప్పుకుంటు న్నాము ఈరోజు మా మధ్యల లేనందున ఎంతో బాధ కరమని తెలియజేస్తూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని వేడుకుంటూ అలాగే వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులందరం ప్రగాఢ సానుభూతి తెలిపారు

## వినాయక మండపాల వద్ద సామూహిక కుంకుమ పూజలు

**సూర్య సిరిసిల్ల టౌన్**



ముక్కోటి దేవతల్లో మొదటి పూజలు అందుకునే వినాయకుడి నవరాత్రి ఉత్సవాలు సిరిసిల్ల పట్టణం లో ఘనంగా సాగుతున్నాయి.ఎక్కడ చూసినా సామూహిక కుంకుమ పూజలు, అన్నదాన కార్యక్రమాలతో మండపాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి.గణేష్ నవరాత్రి ఉత్సవాలు సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో ఘనంగా సాగుతున్నాయి.పలు వార్డులలో నెలకొల్పిన లంబోదరుని మండపాల వద్ద సామూహిక కుంకుమ పూజలు,శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు జరిగాయి.సిరిసిల్ల పట్టణంలోని గురుకుల ఆశ్రమ గణేష్ మండపం,గాంధీనగర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపం వద్ద,మార్కండేయ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ మండపం వద్ద సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించారు.అనంతరం వచ్చిన భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు.



# ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం పిఆర్‌టియుతోనే సాధ్యం.

**- త్వరలోనే ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులు- పిఆర్‌టియు టిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుల్గం దామోదర్ రెడ్డి.**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం పిఆర్టీతోనే సాధ్యమవుతుందని త్వరలో ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులు అందజేస్తామని పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుల్గం దామోదర్ రెడ్డి పేర్కొన్నారు. ఆయన బుధవారం కాల్వ శ్రీరాంపూర్ లో మాట్లాడుతూ ఉద్యోగుల ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యల పరిష్కారం దిశగా ప్రభుత్వం ఉద్యోగ సంఘాలతో సమావేశమై వారి సమస్యలను తెలుసుకుంటుం దన్నారు. ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు ,రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావులు మంగళ వారం సమావేశం నిర్వహించారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ఎప్పటినుండో కోరుతున్న నగదు రహిత చికిత్స కొరకు హెల్త్ కార్డులు మంజూరు చేస్తామని ప్రభుత్వం స్పష్టం చేసిందని తెలిపారు. అందుకు ఈనెల 8 న జేఏసీతో అధికారుల కమిటీ చర్చించి విది విధానాలతో ఉత్తర్వులు జారీ చేస్తామని కచ్చితంగా హామీ ఇచ్చినట్లు తెలిపారు.



ప్రధానంగా ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం వారితో ప్రత్యేకంగా ఒక సమావేశం నిర్వహించనున్నట్లు ప్రభుత్వం తెలిపిందన్నారు. పెండింగ్ బిల్లులను నెలకు రూ 700 కోట్లు ఇచ్చి వాటిని క్లియర్ చేస్తామని ప్రభుత్వం తెలిపిందన్నారు. అంతేకాకుండా సెప్టెంబర్ 1న హైదరాబాద్ ఇందిరా పార్క్ మహాధర్నాలో పాల్గొని విజయవంతం చేసినందుకు ఉపాధ్యా యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కొరకు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి సహకారంతో నిరంతరం పిఆర్టియుటిఎస్ కృషి చేస్తుందని తెలిపారు. సిపిఎస్ రద్దు అయ్యేంతవరకు పిఆర్టియు పోరాడుతుందని తెలిపారు .కేజీబీవీ ఉపాధ్యాయులకు మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు టైం స్కేల్ ఇవ్వడంతోపాటు వారి సమస్యల పరిష్కారానికి పి ఆర్ టి యు కృషి చేస్తుందన్నారు. అన్ని ప్రాథమిక పాఠశాలల్లో పిఎస్ హెచ్ఎం పోస్టులు మంజూరు అయ్యేవిధంగా కృషి చేస్తామని తెలిపారు. పి ఆర్ టి యు మండల శాఖ అధ్యక్షులు ముంజాల హరికృష్ణ గౌడ్ దంపతులు ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దామోదర్ రెడ్డి ని, కరీంనగర్ ఉపాధ్యాయ కాంటెస్టెంట్ అభ్యర్థి వంగ మహేందర్ రెడ్డి లను శాలువాలతో ఆత్మీయ సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కాంటెస్టెంట్ దొంగ మహేందర్ రెడ్డి గారు పెద్దపల్లి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గండి కృష్ణమూర్తి, కానుగంటి శ్రీనివాస్, శ్రీరాంపూర్ మండల శాఖ అధ్యక్షుడు ముంజాల హరికృష్ణ గౌడ్, పెద్దపల్లి మండల అధ్యక్షులు తిరుపతి, పిఆర్టియు మాజీ జిల్లా అధ్యక్షులు నారాయణ తదితరులు పాల్గొన్నారు.



## సెప్టెంబర్ నెలలో ఉద్యాన పంటలలో ఈ యాజమాన్య పద్ధతులు పాటించండి

**- కేవీకే ఉద్యాన శాస్త్రవేత్త డాక్టర్ భీమిశెట్టి భాస్కరరావు**

**సూర్య, సెంటినరీ కాలనీ**

సెప్టెంబర్ నెలలో ఉద్యాన పంటలలో పాటించవలసిన యాజమాన్య పద్ధతుల గురించి రామగిరి ఖిల్లా కృషి విజ్ఞాన కేంద్రము, ఉద్యాన శాస్త్రవేత్త డాక్టర్ భీమిశెట్టి భాస్కరరావు పలు వివరాలను రైతులకు అందించారు. మామిడి, జామ తోటలలో సూక్ష్మ పోషక మిశ్రమం లేదా ఫార్ములా-4 లీటరు నీటికి 5 గ్రాముల చొప్పున కలిపి చెట్టు అంతా తడిచేలా పిచికారీ చేయాలని, ఉత్పాదకత లేని మామిడి తోటల్లో ఒక చదరపు మీటరుకు 3 మిల్లీలీటర్ల ప్యాక్లో బుట్ట జోల్ చొప్పున నేలలో కలపాలని, 5 సంవత్సరాలు పైబడిన జామ తోటల్లో చెట్టుకు 35 కిలోల పశువుల ఎరువు, 500 గ్రాముల యూరియా, 625 గ్రాముల సింగిల్ సూపర్ ఫాస్ఫేట్, 425 గ్రాముల మూరేట్ ఆఫ్ పొటాస్ వేసుకోవాలని, సీతాఫలం తోటల్లో పండు ఈగ నివారణకు ఎకరానికి 10 చొప్పున లింగాకర్షణ బుట్టలు అమర్చాలని, డ్రాగన్ ఫ్రూట్ పంటలో పక్షి కన్ను తెగులు నివారణకు లీటరు నీటికి 1 గ్రాము కార్బన్డిజం లేదా 3 గ్రాముల కాపర్ ఆక్సి క్లోరైడ్ కలిపి పిచికారి చేయాలని, రబీ పంటకు అవసరమైన కూరగాయల నారు తయారీకి కూరగాయ విత్తనాలను ఎత్తైన నారు మడులలో లేదా ప్రోట్రేలలో విత్తు కోవాలని, పసుపు పంటకు ఎకరానికి 50 కిలోల యూరియా, 25 కిలోల మూరేట్ ఆఫ్ పటాస్ పై పాటుగా వేయాలి, సూక్ష్మ పోషక మిశ్రమం లీటర్ నీటికి 5 గ్రాముల చొప్పున కలిపి పిచికారి చేయాలి. పసుపు పంటలు ఆకు మచ్చ, ఆకు ఎండు తెగుళ్లు సోకినట్లయితే లీటర్ నీటికి 2 గ్రాముల కార్బన్డి జం మరియు మ్యాంగోజబ్ లేదా అజాక్సిస్ట్రోబిన్ ం టేబుల్కొనజోల్ చొప్పున కలిపి పిచికారి చేయాలి. పసుపులో దుంప ఈగ ఆశించినట్లయితే కార్బో ఫ్యూరాన్ 3జి గుళికలు ఎకరానికి 5 కిలోలు లేదా ప్రొఫినోపాస్ 1 మిల్లీ లీటరు లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలని సూచించారు. 30-35 రోజుల వయసు గల చైనా ఆస్టర్ మొక్కలను నాటుకోవాలి. పూర్తిగా అభివృద్ధి చెందిన, విచ్చుకోని నేల సంపంగి మొగ్గలను కోత కోయాలని సూచించారు.

## నేటి నుంచి ఆర్జీ-3, అడ్రియాల లో క్రీడలు ప్రారంభం

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-3, అడ్రియాల డివిజన్ లో డబ్యూపిఎస్ అండ్ జిఎ ఆధ్వర్యంలో గురువారం క్రీడల పోటీలు ప్రారంభం కానున్నాయి. సెంటినరీ కాలనీలోని రాణి రుద్రమ దేవి స్టేడియం లోని సీఈఆర్ క్లబ్ లో క్యారమ్, చెస్ పోటీలను జీఎంలు నరేంద్ర సుధాకరరావు, కొలిపాక నాగేశ్వరరావు ప్రారంబించునున్నారని అధికార ప్రతినిధి బి.సుదర్శనం, స్పోర్ట్స్ కో-ఆర్డినేటర్ జవ్వాజి అంజయ్య లు తెలిపారు.

## వినాయక మండపం వద్ద మహా అన్నదానం

**- పిల్లి రవి దంపతులను అభినందించిన ముదిరాజ్ కులస్తులు**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రం లోని ముదిరాజ్ కులస్తుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మతల్లి ఆలయంలో ఏర్పాటు చేసిన గణపతి వద్ద అంజనీపుత్ర రియల్ ఎస్టేట్ మేనేజింగ్ డైరెక్టర్ పిల్లి రవి- స్రవంతి దంపతులు మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. విఘ్నేశ్వరుని వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లి రవి మాట్లాడుతూ అన్ని దానముల కన్నా అన్నదానము మహా గొప్పదని, మనకున్న దానిలో కొంత దానం చేయడంలో ఉన్న సంతృప్తి మరి ఎందులో దొరకదని పేర్కొన్నారు. ఈ అవకాశం నాకు కల్పించిన ఆ భగవంతునికి ఎల్లవేళలా రుణపడి ఉంటానన్నారు. ఎక్కడ స్థిర పడ్డప్పటికీ, ఏ స్థాయిలో ఉన్నప్పటికీ జన్మనిచ్చిన గ్రామానికి ఎంతో కొంత సేవ చేయాలని, అన్నదానమే కాకుండా గ్రామ అభివృద్ధికి నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు.గత కొన్ని ఏళ్లుగా పెద్దమ్మతల్లి ఆలయంలో వార్షికోత్సవం, విఘ్నేశ్వర స్వామి నవరాత్రుల సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్న పిల్లి రవి- స్రవంతి దంపతులకు ముదిరాజ్ కులస్తులు కృతజ్ఞతలు తెలిపి అభినందించారు. ఈ కార్యక్రమంలో అంజనీపుత్ర ఎస్టేట్ మేనేజింగ్ డైరెక్టర్ పిల్లి రవి- స్రవంతి, వారి కుమార్తె శ్రీ నిత్య, ముదిరాజ్ కులస్తులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థులు తమ దినచర్యలో అకాడమిక్స్ తో పాటు క్రీడలను చేర్చుకోవాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఇంజనీరింగ్ విద్యార్థులు తమ దినచర్యలో అకాడమిక్స్ తో పాటు క్రీడలను చేర్చుకోవాలని మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎం. ఉదయ్ కుమార్ పిలుపునిచ్చారు. మై భారత్ ఆధ్వర్యంలో హాకీ మాంత్రికుడు ధ్యాన్ చంద్ జయంతి రోజున జరిపే జాతీయ క్రీడా దినోత్స వాన్ని పురస్కరించుకొని వర్షాల వల్ల వాయిదాపడిన వాలీబాల్ లీగ్ పోటీలను కళాశాలలోని మోక్షగుండం విశ్వేశ్వరయ్య క్రీడా ప్రాంగణంలో బుధవారం నిర్వహించారు. మై భారత్ పెద్దపల్లి జిల్లా వాలంటీర్ రేశవేన మహేష్ అధ్యక్షతన జరిగిన బహుమతి ప్రధానోత్సవ' కార్యక్రమానికి వైస్ ప్రిన్సిపాల్ ముఖ్య అతిథిగా హాజరై ప్రథమ బహుమతిని నాలుగవ సంవత్సరం, ద్వితీయ బహుమతిని రెండవ సంవత్సరం విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా వైస్ ప్రిన్స్ పాల్ ఎం. ఉదయ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉంచేందుకు ' యూనివర్సిటీ టైం టేబుల్ లో క్రీడలను చేర్చడం జరిగిందన్నారు. ప్రతి విద్యార్థి ఏదో ఒక ఆటను ఆడి ఫిట్నెస్ ను పెంచుకోవాలని సూచించారు. క్రీడల్లో చురుకుగా రాణిస్తేనే చదువులోను రాణిస్తారన్నారు.

## విఘ్నేశ్వరునికి ఘనంగా పూజలు చేసిన మాజీ ఎంపీపీ కవిత లక్ష్మణ్

**సూర్య రామడుగు**



రామడుగు మండలం కొరుటపల్లి గ్రామం ఎస్సీ కాలనీలో వినాయకుని నవరాత్రి ఉత్సవాలలో భాగంగా విఘ్నేశ్వరుని మండపం వద్ద మహిళలచే కుంకుమ పూజలు ఘనంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కలిగేటి కవిత లక్ష్మణ్ దంపతులు పూజలు నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు కాలనీవాసులు పాల్గొన్నారు.

## ప్రజలందరి జీవితాల్లో విఘ్నాలు తొలగి సుఖ సంతోషాలు నిండాలి

**- వినాయక మండపాల్లో విజయ రమణారావు ప్రత్యేక పూజలు**



**సూర్య జూలపల్లి**

ప్రజలందరి జీవితాల్లో విఘ్నాలు తొలగి సుఖ సంతోషాలు నిండాలని వేడుకుంటూ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన గణనాథులను దర్శించు కుని ఎమ్మెల్యే విజయ రమణారావు ప్రత్యేక పూజలు నిర్వహిం చారు.ఈ సందర్బంగా ఆయా మండపాల వద్ద ఏర్పాటు చేసిన అన్న ప్రసాద విత రణ కార్యక్రమాలలో పాల్గొన్నారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ గణపతి నవరాత్రి ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని సూచించారు. అలాగే గణనాథుడి కృపతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో రైతులు పాడిపంటలతో వర్ధిల్లాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ గండు సంజీవ్,దూళికట్ట సింగిల్ విండో చైర్మన్ పుల్లూరి వేణుగోపాలరావు, నాయకులు లోక జలపతి రెడ్డి,దారబోయిన నరసింహం,బండి స్వామి, కొప్పుల శ్రవణ్, కొమ్మ హరీష్, ఉత్సవ నిర్వహకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మహా ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్న జిఎంలు

**సూర్య, సెంటినరీ కాలనీ**





సింగరేణి రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలోని సెక్యూరిటీ కార్యాలయ ఆవరణలో గల శ్రీశ్రీశ్రీ త్రయంబకేశ్వరాలయంలోని మహాగణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా బుధవారం మహా ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు లు పాల్గొని వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం నిర్వహిం చిన మహా ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ అబ్దుల్ షబ్బీరుద్దీన్, వివిధ గనుల, విభాగాల అధిపతులు, అధికారులు, ఉద్యోగులు, కార్మిక సంఘాల నాయకులు, పరిసర ప్రాంత ప్రజలు, సెక్యూరిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**సి.హెచ్.పి లో:-**

సింగరేణి రామగుండం-3 ఏరియాలోని సి.హెచ్.పి లో మహాగణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా బుధవారం మహా ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు పాల్గొని వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం నిర్వహించిన మహా ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ జె. రాజశేఖర్, డిజిఎం కాశీ విశ్వేశ్వర రావు, అధికారులు శ్రీనివాస్, సురేష్, పిట్ కార్యదర్శి కిషన్ నాయక్ తో పాటు ఇతర అధికారులు, ఉద్యోగులు, కార్మిక సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## - సోషల్ మీడియాలో అపరిచిత వ్యక్తులతో జాగ్రత్త వహించాలి
## - ధర్మపురి సీఐ రాంనరసింహారెడ్డి

**సూర్య, ధర్మపురి**

విద్యార్థులు సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ధర్మపురి సీఐ రామ్ నరసింహారెడ్డి అన్నారు. జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, ఐపీఎస్ ఆదేశాల మేరకు సీఐ రాంనర్సింహారెడ్డి పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో బుధవారం సైబర్ మోసాలపై అవేర్‌నెస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి సీఐ మాట్లాడుతూ, విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సైబర్ నేరాలకు గురవుతున్న వారిలో యువత ఎక్కువమంది



ఉన్నారని అన్నారు. మొబైల్ ఫోన్లలో ఆకర్షణీయమైన ప్రకటనలు చూసి అత్యాశతో మోసగాళ్ల వలలో పడకూడదని హెచ్చరించారు. ముఖ్యంగా విద్యార్థులు సోషల్ మీడియాలో అపరిచిత వ్యక్తులతో జాగ్రత్తగా ఉండాలని, తెలియని వ్యక్తులకు వ్యక్తిగత సమాచారాన్ని పంచుకోవద్దని స్పష్టం చేశారు. అలాగే లాటరీ గిఫ్టులు, మల్టీ లెవల్ మార్కెటింగ్, క్రిప్టో కరెన్సీ, డిజిటల్ అరెస్ట్ వంటి మోసాలకు లోనుకాకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సైబర్ నేరానికి గురైన పుడు వెంటనే 1930 నంబర్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి ఎస్ఐ ఉదయ్ కుమార్, కస్తూర్బా గాంధీ విద్యాలయ ప్రిన్సిపాల్ అరుణ, వైస్ ప్రిన్సిపాల్ మిత్ర, పోలీస్ సిబ్బంది నరేష్, ముస్తఫా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వేలంపాటలో రూ.11,116/- ధర పలికిన ప్రెస్ క్లబ్‌లో వినాయకుని లడ్డు

**సూర్య, జగిత్యాల టౌన్**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని తహసీల్ చౌరస్తా వద్ద గల టియూడబ్ల్యూజే ఐజేయు అనుబంధ జగిత్యాల పట్టణ ప్రెస్ క్లబ్ లో వినాయక నవరాత్రుల్లో ఘనంగా ఏర్పాటు చేసిన గణపతి వద్ద పూజలు అందుకున్న లడ్డుకు బుధవారం వేలంపాట నిర్వహించారు. ఈ వేలంపాటలో పన్నాల లక్ష్మారెడ్డి (మన తెలంగాణ) రూ. 11,116 ధరకు పాట పాడి దక్కించుకున్నారు. ఈ సందర్భంగా టియూడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షుడు చీటి శ్రీనివాసరావు లక్ష్మా రెడ్డిని సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ నిర్మాణం తర్వాత గత సంవత్సరం గణపతిని



ఐదు రోజుల పాటు పూజించి వారి ఆశీస్సులతో ద్వితీయ సంవత్సరం కూడా గణపయ్యను పూజించుకునే అవకాశం రావడం జర్నలిస్టుల అదృష్టంగా భావిస్తున్నామన్నారు. జర్నలిస్టుల ఐకమత్యాన్ని చాటుతూ ప్రతి సంవత్సరం గణపతిని పూజించుకుందామన్నారు. అంతకుముందు ప్రెస్ క్లబ్ గణపతి వద్ద జగిత్యాల డిఎస్పీ రఘు చందర్, సీఐ కరుణాకర్, మాజీ కౌన్సిలర్ గాజుల రాజేందర్ పారిశ్రామికవేత్త కొండ లక్ష్మణ్, సీనియర్ పాత్రికేయులు రంగారావు, మేడిపల్లి వేణు తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బెజ్జంకి సంపూర్ణ చారి, ఉపాధ్యక్షులు గడ్డల హరికృష్ణ, హైదర్ అలీ, సహాయ కార్యదర్శులు గుర్రం చంద్రశేఖర్, కోరేపు రాజ్ కుమార్, చింత నరేష్, ఉత్సవ కమిటీ సభ్యులు బొద్దుపల్లి అంజయ్య, సీనియర్ పాత్రికేయులు ఎల్లాల రాజేందర్ రెడ్డి, నారాయణ రెడ్డి, మల్లారెడ్డి, అలిసెట్టి మదన్ మోహన్, షఫీ హనుమంతు పటేల్, లక్ష్మణ్, సట్ట శ్రీనివాస్, రాజిరెడ్డితో పాటు గాజుల శ్రీనివాస్, హరీష్, పిట్టల శ్రీనివాస్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 9 నుండి 11 వరకు మండల స్థాయి పాఠశాలల క్రీడలు

**సూర్య,రాయికల్**

ఈ నెల 9వ తేదీ నుంచి 11 వరకు మండల స్థాయి పాఠశాలల క్రీడలు నిర్వహిస్తున్నట్లు మండల విద్యాధికారి రాఘవులు తెలిపారు. ఈ నెల 9వ తేదీ నుంచి 11 వరకు భూపతిపూర్ ఉన్నత పాఠశాలలో అండర్ 14,17 బాల బాలికలకు కబడ్డీ,ఖో ఖో, వాలీబాల్,అథ్లెటిక్స్ నందు పోటీలు నిర్వహిస్తున్నట్లు మండల విద్యాధికారి తెలిపారు. 9వ తేదీన అండర్ 14, 17 బాలికలకు, కబడ్డీ,ఖోఖో,వాలీబాల్,10వ తేదీన అండర్ 14,17 బాలురకు కబడ్డీ,ఖో ఖో వాలీబాల్ పోటీలు,11వ తేదీన అండర్ 14, అండర్ 17 బాల బాలికలకు అథ్లెటిక్స్ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.అండర్ 14 లో పాల్గొనే క్రీడాకారులు 1.1.2012 తరువాత జన్మించిన వారు,అండర్ 17 లో పాల్గొనే క్రీడాకారులు 1.1.2009 తర్వాత జన్మించిన వారు అర్హులని,ఇందులో పాల్గొనే క్రీడాకారులు స్టడీ సర్టిఫికెట్స్,డేట్ ఆఫ్ బర్త్ పత్రములతో ప్రధాన ఉపాధ్యాయుల సంతకంతో పాల్గొనవలెనని ఆయన తెలిపారు.ఇందులో పాల్గొనే క్రీడాకారులు ఉదయం 9 గంటలకు తప్పని సరిగా పాల్గొనవలెనని,కబడ్డీ బరువు అండర్ 14 బాలికలు 48కిలోలు,బాలురు 51కిలోలు లోపు ఉన్నవారు,అండర్ 17బాల బాలికలకు 55కిలోల బరువు లోపు ఉన్నవారు అర్హులు. మిగతా వివరాలకు పి. డి.క్రిష్ణ ప్రసాద్ 9440037393 ని సంప్రదించగలరని,పాల్గొనే క్రీడాకారులు ఈ నెల 6వ తేదీ లోపు ఎంట్రీ లు ఇవ్వాలని ఆయన తెలిపారు.

# కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

**సూర్య, గంభీరావుపేట**



గంభీరావుపేట మండల కేంద్రంలోని గాయత్రీ ఫంక్షన్ హాలులో మండలంలోని వివిధ గ్రామాల లబ్ధిదారులకు బుధవారం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, చెక్కులను తహసిల్దార్ మారుతి రెడ్డి ఆధ్వర్యంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కొమిరిశెట్టి విజయ, సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణరావు స్థానిక కాంగ్రెస్ నాయకుల చేతుల మీదుగా లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పేదింటి ఆడపడుచులకు అండగా కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ ఉన్నదని అన్నారు. 56 మంది లబ్ధిదారులకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హమీద్, జిల్లా ఉపాధ్యక్షుడు కొమిరిశెట్టి తిరుపతి, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్వ హన్మాండ్లుమార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఎడబోయిన ప్రభాకర్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రామచంద్ర రెడ్డి నాయకులు అక్క పెల్లి బాలయ్య ఒరగంటి నర్సింలు, పర్శరాములు, వెంకటి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# వినాయకుడికి 108 రకాల నైవేద్యాలు చేసిన ఆర్యవైశ్య సంఘ సభ్యులు

**సూర్య, ముస్తాబాద్**

ముస్తాబాద్ పట్టణ కేంద్రంలో గణపతి నవరాత్రుల ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి.పట్టణంలోని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలోప్రతి సంవత్సరం వినాయక చవితి సందర్భంగా విగ్రహాన్ని ఏర్పాటు చేసి నవరాత్రి ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తారు. కాగా 8వ రోజు భక్తులు వినాయకుడికి భారీ నైవేద్యాన్ని సమర్పించారు.108 రకాల పిండి వంటలు,స్వీట్లును స్వామివారి ముందు ఉంచారు. మా గణపయ్య ఉండ్రాళ్ళు ఒకటే కాదు ఎన్నో రకాల పిండివంటలు,స్వీట్లును ఆరగిస్తాడు అనే



విధంగా భారీ నైవేద్యాన్ని ఏర్పాటు చేశారు.గణపతి పూజ అయిన అనంతరం భక్తులందరికీ 108 రకాల ఇంటి వంటలు కలిసిన భారీ నైవేద్యాన్ని భక్తులకు ప్రసాదంగా పంచారు.ఈ సందర్భంగా సంఘ సభ్యులు మాట్లాడుతూ...ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం వినాయక చవితి సందర్భంగా గణపతి విగ్రహాన్ని ఏర్పాటు చేసి నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు.ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా 108 రకాల పిండి వంటలు,స్వీట్లతో భారీ నైవేద్యాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆర్యవైశ్య సంఘ సభ్యులు,తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గణేశ నవదుర్గా త్రిశక్తి మాత సేవా సమితి ఆధ్వర్యంలో వినాయకునికి 108 ప్రసాదాలు

**సూర్య, కోరుట్ల టౌన్**



పట్టణంలోని ఝాన్సీరోడ్ లో గణేశ నవదుర్గా,త్రిశక్తి మాత సేవా సమితి ఆధ్వర్యంలో త్రిశక్తి మాత ఆలయంలో వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా వినాయకునికి 108 నైవేద్యాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని, వినాయకుని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గణేశ నవదుర్గా త్రిశక్తి మాత సేవా సమితి అధ్యక్షులు కటుకం గణేష్, ప్రధాన కార్యదర్శి వడ్లకొండ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం వినాయక నవరాత్రులు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామని మహిళలందరూ 108 నైవేద్యాలతో వినాయకునికి సమర్పించి, వారి కోరికలను తీర్చమని వేడుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో గణేశ నవదుర్గా త్రిశక్తి మాత సేవా సమితి ఉపాధ్యక్షులు ఎలిగేటి సుమన్,సహాయ కార్యదర్శి మామిడిపల్లి రమేష్,కోశాధికారి అడువాల ప్రభాకర్,గజ్జల శంకర్,గాజుల రమేష్,చింతకింది సత్యనారాయణ,కరెంటు విజయ్,ముల్క గంగాధర్,కార్తీక్, అర్చకులు శివ,అధిక సంఖ్యలో మహిళా భక్తులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అవార్డుల ఎంపికలో తెలుగు, హిందీ వారికి సమన్యాయం చేయాలి

**సూర్య,రాయికల్**



సెప్టెంబర్ 5న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా నిర్వహించే ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ప్రదానోత్సవానికి ప్రతి మండలానికి ఐదు వేలు, ప్రతి జిల్లాకు పదిహేను వేల చొప్పున నిధులు మంజూరు చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్తు రాష్ట్ర శాఖ సహాధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల,జిల్లా,రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల ఎంపికలో ఎలాంటి పైరవీలకు తావు ఇవ్వకుండా, విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయడానికి శాయశక్తులా కృషి చేసిన వారికే ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ఎంపిక చేయాలని అన్నారు. తెలుగు,హిందీ బోధించే ఉపాధ్యాయులకు అందరితో పాటుగా సమన్యాయం పాటించి అవార్డు లు ప్రకటించాలని,గత సంవత్సరం రాష్ట్ర స్థాయిలో హిందీ ఉపాధ్యాయులకు ఒక్కరికి కూడా ఇవ్వలేదని అన్నారు.ఉపాధ్యాయులే మాకు అవార్డు కావాలని దరఖాస్తు చేసుకోవడమనేది తొలగించి మండల, జిల్లా, రాష్ట్ర అధికారులతో కమిటీ ఏర్పాటు చేసి వారు పారదర్శకంగా ప్రతిపాదించిన ఉపాధ్యాయులకే ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను అందించాలని, ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కటుకం నరేందర్,చంద సత్యనారాయణ,దండె రాజేందర్, అన్నారంభట్ల సూర్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న కోలాట ప్రదర్శన

## - నాటి సంస్కృతిని నేటి తరానికి కోలాట ప్రదర్శనలో తెలుపుతున్న మణికంఠ కోలాట కళాబృందం

**సూర్య, చందుర్తి.03**

చందుర్తి మండల కేంద్రంలోని స్థానిక రుద్రసేన యూత్ ఆధ్వర్యంలో నెల కొల్పిన గణేష్ మండపం వద్ద స్థానికమణికంఠ



కోలాట కళాబృందం వారు ప్రదర్శించిన కోలాటాలు ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయి. కాళ్లకు గజ్జలు కట్టి కర్ర కోలలతో కోలాలు వేస్తూ జానపద నృత్యాల మధ్య ఆడిన ఆటలు పూర్వకాల వైభవాన్ని నేటి తరం వారికి తెలియపరుస్తూ నేటి తరం వారిని కూడా ఆటలలో ముగ్దలను చేయడం ఈ కళాబృందానికి సాధ్యమైంది అని చెప్పవచ్చు, ఈ కళా ప్రదర్శనలో గ్రామానికి చెందిన కోన సాయి శివ 10 సంవత్సరాల బాలుడు కాళ్లకు గజ్జలు కట్టి పెద్దవారితో సైతం స్టెప్పులు వేస్తూ కోలలు కలుపుతూ ఆడుతుంటే ఆ బాలుడిని చూసి అందరూ ఆశ్చర్యపోయారు. మణికంఠ కళాబృందం అధ్యక్షుడు షిరిడి మల్లేశం మాట్లాడుతూ గ్రామములో నాటక ప్రదర్శనలోనూ కోలాట ప్రదర్శనలోనూ భజనల సంకీర్తనలోనూ గ్రామానికి చెందిన కళాకారులు ఉండడం రాష్ట్రంలోనే చందుర్తి గ్రామానికి గర్వకారణం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాకారులు తోట లచ్చయ్య, బి.మల్లయ్య, మర్రి శంకర్, బట్టు నాగయ్య, చిర్రం రాయాలింగు, దేవ రాజం, మెంగాని రవి, మర్రి శివరాజం,తిప్పని భూమేష్, లింగాల శ్రీనివాస్, కట్ట శేఖర్, మర్రి సాయిలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ కార్మికులను
# పట్టించుకోని గత బిఆర్ఎస్, నేటి కాంగ్రెస్ ప్రభుత్వాలు

**- సిఐటియూ మండల జిపి యూనియన్ అధ్యక్షుడు వర్కోల్ మల్లయ్య**

**- మండల పరిషత్ ఎదుట కార్మికుల బైటాయింపు, ధర్నా**

**సూర్య,ఇల్లంతకుంట**



గ్రామ పంచాయతీ కార్మికులకను గత బిఆర్ఎస్, నేటి కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వాలు పట్టించు కోవడం లేదని,సిఐటియూ జిపి మండల కమిటీ అధ్యక్షులు వర్కోలు మల్లయ్య ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయం ఎదుట కార్మికులు బైటాయించి,ధర్నా నిర్వహించారు. అనంతరం కార్మికుల సమస్యలపై ఎంపిడిఓ శశికళ,ఎంపిఓ లకు వినతి పత్రాన్ని అందజేశారు.వారు మాట్లాడుతూ పంచాయతీ సిబ్బంది కి వేతనాలు పెంచాలని జీవో నెంబర్ 51 నీ సవరించి మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేసి బకాయి వేతనాలు చెల్లించాలని గ్రీన్ ఛానల్ ద్వార వేతనాలు చెల్లించాలన్నారు.ముఖ్యమంత్రి ప్రకటించిన విధంగా ఇందిరమ్మ ఇళ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని, వినాయకులు,దేవి నవరాత్రుల సందర్భంగా పారిశుధ్య పనులు నిర్వహిస్తున్న క్రమంలో కార్మికులకు ప్రమాదాలు జరిగితే ప్రభుత్వం రూ. 20లక్షల నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. అదనపు పనికి అదనపు వేతనాలు చెల్లించాలని అదే విధంగా ముఖ్యంగా గ్రామ పంచాయతీ కార్మికులకు ప్రతి నెల 1, లేదా 5 తేదీ వరకు గ్రీన్ ఛానల్ ద్వార వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షులు సావనపల్లి రాములు,ఉపాధ్యక్షులు బిగుళ్ళ అశోక్, ప్రధాన కార్యదర్శి కాసర్ల బాబు, కోశాధికారి బత్తుల ఎల్లయ్య,సలహాదారులు జుట్టు గీత,మచ్చ బాలయ్య,రథం నాగయ్య,పండుగ రమేష్,మచ్చ జ్యోతి,దుబ్బ పద్మతో పాటువివిధ గ్రామల కార్మికులు పాల్గొన్నారు.

## గణపతి నిమజ్జనోత్సవం ప్రశాంతంగా జరుపుకోవాలి

**- ఘనంగా ఏర్పాట్లు చేయాలని అధికారులను కోరిన వినయ్ కుమార్**

**సూర్య,ఇల్లంతకుంట**



మండలంలోని అన్ని గ్రామాల్లో వినాయక నిమజ్జ నోత్సవాన్ని ప్రశాంతంగా జరుపుకోవాలని మండ పాల నిర్వాహకులను, యువకులను కాంగ్రెస్ పార్టీ మానకొండూరు నియోజకవర్గ యూత్ మాజీ అధ్యక్షులు అంతగిరి వినయ్ కుమార్ కోరారు. గ్రామాల్లో ఘనంగా నిర్వహించుకునేందుకు ఏర్పా ట్లు చేయాలని అధికారులను కోరారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తులందరూ అత్యంత భక్తిశ్రద్ధలతో నవరా త్రులు వినాయకుని పూజించి గంగమ్మ ఒడిలో వేసేందుకు చెరువులలో, కుంటలలో, వాగులో, నిమజ్జనం చేసేందుకు వెళతారు.చెరువుల వద్ద లైటింగ్,ఇతరత్రా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను కోరారు. భక్తులు కూడా భక్తిశ్రద్ధలతో వెళ్లి వినాయకుని నిమజ్జనం చేయాలని రోడ్లపై వచ్చే టప్పుడు విగ్రహాలను జాగ్రత్తగా కరెంటు తీగలు చూసుకుంటూ పలు జాగ్రత్తలు పాటిస్తూ అధికారులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## తల్లిదండ్రులను కోల్పోయిన విద్యార్థి రవళికి చేయూత

**- హై స్కూల్ ఉపాధ్యాయుల ఆర్థిక సహాయం**

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన కుడుదుల రవళి తల్లిదండ్రులు మృతి చెందారు. తండ్రి రాజేందర్ రెండు సంవత్సరాల క్రితం మరణించగా ఇటీవల తల్లి రమ్య అనారోగ్యంతో పది రోజుల క్రితం మరణించారు. కొత్తపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న కుడుదుల రవళికి ఉపాధ్యాయులు చేయూత అందించారు. జిల్లా పరిషత్ పాఠశాల ఉపాధ్యాయులు మానవతా దృక్పథంతో తమ వంతుగా విద్యార్థిని రవళికి పదివేల ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపా ధ్యాయురాలు మాధురి మాట్లాడుతూ విద్యార్థిని రవళి తల్లిదండ్రులను కోల్పో వడం బాధాకరమని అన్నారు. విద్యార్థిని పై చదువుల కోసం తమకు వీలైన సహాయం చేస్తామని తెలిపారు. అనాథ అయిన విద్యార్థిని కుడుదల రవళికి భవిష్యత్తులో ఉన్నత చదువుల కోసం ప్రభుత్వం, ప్రజాసంఘాల నాయకులు చేయూతనియాలని పాఠశాల చైర్ పర్సన్ సబ్బు రాజకుమారి సతీష్ ముదిరాజ్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ పాఠశాల సిబ్బంది కె.శ్రీనివాస్ రెడ్డి కె. శ్రీవాణి, ఎమ్ ఎ. షకీల్ అహ్మద్, సీమ బేగం జి. ప్రేమలత, కె. లక్ష్మణ్, ఎమ్. భూం రావులు పాల్గొన్నారు.

## యూరియా కొరత లేకుండా చూడాలని వినతి

**సూర్య - పెద్దపల్లి రూరల్**



భారతీయ జనతా పార్టీ పెద్దపల్లి జిల్లా సీనియర్ నాయకులు పల్లె సదానందం ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కార్యా లయంలో ఏవో శ్రీనివాస్కు యూరియా సమస్య లేకుండా చూడాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పల్లె సదానందం మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం వలనే యూరియా కొరత ఏర్పడిందని అన్నారు. ఈ కార్యక్రమం లో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు పర్శ సమయ్య, బెజ్జంకి దిల్లీప్, పెండ్యాల కుమార్,బండ కరుణాకర్ రేవల్లి సందీప్ పాల్గొన్నారు.

## నమో మిషన్ వందే గోమాతరం గౌరవ అధ్యక్షులుగా కరుణాకర్

**సూర్య, వేములవాడ**



గోమాత రక్షణే ధ్యేయంగా, ప్రతి భారతీయుని కర్తవ్యంగా, గోమాతలను కాపాడే రక్షకులుగా నమో మిషన్ వందే గోమాతరం అనే సంస్థ నిర్వాహకులు వీర మద్వి ఆచారి ఫౌండర్ గా నిర్వహిస్తున్న ఆర్గనైజేషన్ బుధవారం రోజున ఉమ్మడి కరీంనగర్ జిల్లాకి పలువురుని నియమించింది. ఇందులో భాగంగా వేములవాడ నియోజకవర్గం గౌరవ అధ్యక్షులుగా ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నియోజకవర్గం అధ్యక్షులు తొగరి కరుణాకర్ కు బాధ్యతలు అప్పజేప్పింది. ఈ సందర్భంగా కరుణాకర్ మాట్లాడుతూ గోమాతల రక్షణ కోసం నిరంతరం కృషి చేస్తానని, నాపై పూర్తి నమ్మకంతో ఈ గౌరవ అధ్యక్షులు బాధ్యతలు అప్పజెప్పిన వీర మద్వి ఆచారికి, జిల్లా బాధ్యులు సలీమ్ లకు ధన్యవాదాలు తెలిపారు.

## నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన బీజేపీ శ్రేణులు

**సూర్య, వేములవాడ**



వేములవాడలో గురువారం గణేష్ నిమజ్జనం సందర్భంగా చెరువు కట్టను బిజెపి పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్, జిల్లా మాజీ అధ్య క్షులు ప్రతాప రామకృష్ణ పరిశీలిం చారు. ఈ సందర్భంగా ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ నిమజ్జనా నికి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ సిబ్బందిని నియమించాలని కోరారు.మెరుగైన ఏరాట్లు చేయాలనీ మున్సి పల్ అధికారులకి సూచించారు.ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ శాఖ నాయకులు పాల్గొన్నారు.

## గ్రామంలోని అన్నీ గణనాదుడి విగ్రహాలకు 'చందా'లు అందించిన మాజీ సర్పంచ్ జిత్తు

**సూర్య,ఇల్లంతకుంట**



మండలంలోని పెద్దలింగపూర్ గ్రామంలోని అన్ని కుల సంఘాలు, యూత్ సభ్యులు నెలకొల్పిన గణనాథుడి విగ్రహాలకు అన్నింటికి కలిపి మొత్తం రూ.50వేలను చందా రూపకంగా తాజా మాజీ సర్పంచ్ గోడిశేల జితేందర్ గౌడ్ అందజేసి తన భక్తిని చాటుకొన్నారు.ఈ సందర్భంగా గణపతి మండ పాల నిర్వాహకులు మాజీ సర్పంచ్ గోడిసెల జితేందర్ గౌడ్కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని కులాల సంఘాల సభ్యు లు, యూత్ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## వేధించిన కేసులో భర్తకు జైలు, జరిమానా

**సూర్య, ముస్తాబాద్**

భార్యను వేధించిన భర్తకు మూడు సంవత్సరాల జైలు శిక్షతో పాటు 10,000/- రూ.ల జరిమానా విధిస్తూ సిరిసిల్ల మొదటి ప్రథమ శ్రేణి న్యాయమూర్తి ప్రవీణ్ ఈరోజు తీర్పు వెల్లడించినట్లు ముస్తాబాద్ ఎస్.ఐ ఒక ప్రకటనలో తెలిపారు.

## గణనాథుని మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు

**సూర్య చందుర్తి**



చందుర్తి మండల కేంద్రంలోని స్థానిక టైగర్ యూత్, రుద్ర సేన యూత్ ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేశుని మండపాల వద్ద బుధవారం రోజున అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖులు గణనాథులకు ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ కార్య క్రమంలో చందుర్తి సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాసరావు, సింగిల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, నాయకులు చిలక పెంటయ్య, బత్తుల కమలాకర్, సిరికొండ మల్లయ్య, లింగాల మల్లయ్య, మార్త గంగాధర్, చిలుక భూమేష్, లక్కర్స్ రాజేశం, సాధు సజ్జన మండలి కళాకారులు మర్రి లక్ష్మయ్య, మర్రి సందీప్, మెంగాని రవి, మరి నిశాంత్, టైగర్ యూత్, రుద్రసేన యూత్ సభ్యులు కోన రోహిత్, పిట్టల నిఖిల్, కోన రుత్విక్, చింతం మణి, లక్కర్స్ వినయ్, మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శ...

**- తెలంగాణ రాష్ట్రటెస్కాబ్ చైర్మన్ శ్రీ కొండూరి రవిందర్ రావు**

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండ లం బిఆర్ఎస్ సీనియర్ నాయకు లు బెస్త రాజశేఖర్ తల్లి లక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మరణించగా అలాగే జోగుల నవీన్ వాళ్ల అన్న జోగుల ప్రభాకర్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాలను తెలంగాణ రాష్ట్రటెస్కాబ్ చైర్మన్ కొండూరి రవిందర్ రావు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గుజ్జుల రాజిరెడ్డి, ఎడ్ల సాగర్,తిప్పారం భాస్కర్ విట్టల్ నాయక్, గుగులోత్ తిరుపతి నాయక్,పర్మల పార్వారములు,జంగం రాజాం,బోడ పృధ్విరాజ్, అన్నారం అజయ్ ఇడుగుల మహిపాల్, గొల్లపల్లి ఎల్లం సలేంద్రి లింబయ్య పార్టీ కార్యకర్తలతో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ అదేరియా పడవద్దు అండగా ఉంటామని బాధిత కుటుంబాలకు భరోసా కల్పించారు.

## సమ్మేళన కార్యక్రమానికి తరలిన బిజెపి భూత్ అధ్యక్షులు

**సూర్య, ఇల్లంతకుంట**



కరీంనగర్ జిల్లా పోలింగ్ భూత్ అధ్యక్షుల సమ్మేళ నానికి ఇల్లంత కుంట మండల బిజెపి నాయకులు బుధవారం కరీంనగర్కు భారీగా తరలివెళ్లారు. వంతడప్పుల, పోత్తురు, నర్సక్కపేట భూత్ 269,270,271,272,273 ల భూత్ అధ్యక్షులు మిట్టపల్లి మధు,పండుగ నరేష్,చక్రాల కార్తీక్,చక్రాల రమేష్,దూది సుధీర్,మండల ఉపాధ్యక్షులు చిమ్మనగొట్టు శ్రీనివాస్,బూత్ కార్యదర్శిలు మీడియా సభ్యులు నేరాల వేణు, గవ్వల శ్రీనివాస్, గుండెడ్డి అరుణ్, దురుముట్ల కనకయ్య, కీసరీ మారుతిలు సమావేశానికి వెళ్లి పాల్గొన్నారు.

## బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి కరీంనగర్ పర్యటన

**- తరలివెళ్లిన బీజేపీ శ్రేణులు**

**సూర్య,వేములవాడ**



బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు నూతనంగా ఎన్నికైన తర్వాత కరీంనగర్ జిల్లాకు బుధవారం విచ్చేశారు.ఈ సందర్భంగా వేములవాడ పట్టణ బిజెపి అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నాయ కులు, బూత్ అధ్యక్షులు కరీంనగర్ తరలి వెళ్లారు. ఈ కార్యక్రమాన్ని మాజీ జిల్లా అధ్యక్షులు ప్రతాపరామకృష్ణ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రమంత్రి బండి సంజయ్ సారధ్యంలో పార్లమెంట్ పరిధిలో అన్ని విధాల బిజెపి పుంజుకుంటుందని, రానున్న స్థానిక సంస్థల్లో బిజెపి జెండా ఎగరవేయడమే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు, కార్ల ర్యాలీ ద్వారా తరలివెళ్లారు.

# జిల్లాలోముఖ్యమంత్రి పర్యటనకు సర్వం సిద్ధం భారీ బందోబస్తు

## - జిల్లా కలెక్టర్ఆశీష్ సంఘ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

ముఖ్యమంత్రి పర్యటనకు ప్రకద్భందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. ఈనెల 4వ తేదీ గురువారం నాడు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి కామారెడ్డి జిల్లాలో పర్యటించి వరద బాధిత లింగంపేట మండలం లింగంపల్లి కుర్దు ఆర్ అండ్ బి వంతెన, బుడిగిడా గ్రామంలో ఇసుక మేట వేసిన వరి పొలాలు, కామారెడ్డి పట్టణంలో జీఆర్ కాలనీ వద్ద దెబ్బతిన్న రోడ్డు, మునిగిపోయిన ఇండ్ల పరిశీలన బాధితులను కలుస్తారని అనంతరం కలెక్టర్ లో వరదలపై ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ పరిశీలించి జిల్లా అధికారులతో వరదల సందర్భంగా




తీసుకున్న చర్యలపై సమీక్షించ నున్నారని ఈ ముఖ్యమంత్రి పర్యటన సందర్భ ంగా ఎలాంటి ఇబ్బందులు కలగకుండ కార్యక్ర మం సాఫీగా జరిగేలా అన్ని శాఖల అధికారులు సమన్వయ ంతో పూర్తి సమాచారంతో హాజరుకా వాలని అధికారులకు సూచించారు.జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని నిర్ణీత షెడ్యూల్ ప్రకారం ముఖ్యమంత్రి పర్యటనకు అధికారులు అంతా సిద్ధం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇంటెలిజెన్స్ ఎస్పీ సయ్యద్ భాష, అదనపు ఎస్పి, బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, జిల్లా అదనపు ఎస్పీ చైతన్యరెడ్డి , జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ విక్టర్, లోకల్ బాడీస్ చందర్, రెవిన్యూ, పోలీస్, ఇరిగేషన్, ఆర్ అండ్ బి, మున్సిపాలిటీ, వ్యవసాయ, సమాచార పౌర సంబంధాలు, ఎక్సైజ్, వైద్య ఆరోగ్య, తదితర అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి 50,000 తక్షణ సహాయం చేయాలి..!

## - పార్టీలకు అతీతంగా ఇల్లు కోల్పోయిన బాధితులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి

## - బిజెపి రాష్ట్ర నాయకులు పైడి ఎల్లారెడ్డి ..!

**సూర్య ఎల్లారెడ్డి,**

ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల కామారెడ్డి జిల్లా లోని ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో ఎటు చూసినా బాధితుల హృదయ విదారక పరిస్థితులు నెలకొని ఉన్నాయని, బిజెపి రాష్ట్ర నేత పైడి ఎల్లారెడ్డి అన్నారు. బుధవారం ఎల్లారెడ్డి మండల కేంద్రంలోనీ బిజెపి కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పార్టీ నేతలతో కలిసి ఆయన మాట్లాడారు. భారీ వర్షాల వల్ల వరదలు సంభవించి వారం రోజులు గడుస్తున్నా ఇప్పటికీ క్షేత్రస్థాయిలో అధికారులు పర్యటించలేదన్నారు. ఇప్పటికీ పంట నష్టం, ఆస్తి నష్టం పై స్పష్టమైన లెక్కలు వెల్లడించలేదని ఆయన విమర్శించారు. ప్రభుత్వం ఇకనైనా వెంటనే స్పందించి గ్రామాల్లోని వాస్తవ పరిస్థితులను అధ్యయనం చేసి నివేదిక రూపొందించాలన్నారు, అలా చేయడం వలన సులువుగా బాధితులను గుర్తించవచ్చు అన్నారు. ఇప్పటివరకు తమ పార్టీ



నాయకుల ద్వారా సేకరించిన సమాచారం ప్రకారం 13 ఇండ్లు పూర్తిగా నష్టపోగా, 400 ఇండ్లు అంతంత మాత్రమే దెబ్బతిన్నాయని ఆయన వెల్లడించారు. తక్షణ ఆర్థిక సహాయం కింద రూ.100 కోట్లు విడుదల చేసి బాధితులకు పంపిణీ చేయాలన్నారు. ప్రభుత్వ అధికారులకు నిధులు ఇచ్చి క్షేత్రస్థాయిలో పని చేయించాలని ఆయన సూచించారు. మొత్తంగా 48 వేల ఎకరాల్లో పంట నష్టం జరిగినట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ఎకరాకు 50 వేల రూపాయలు బాధిత రైతులకు తక్షణ సహాయం చేయాలన్నారు. అలాగే పార్టీలకతీతంగా అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి ఆదుకోవాలని ఆయన కోరారు. రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు రాంచందర్ రావు ను త్వరలోనే వరద ప్రభావిత ప్రాంతాలకు తీసుకొచ్చేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు. తన సొంత ఖర్చులతో వరద బాధితులకు నిత్యవసర సరుకులతో పాటు ఆర్థిక సాయం అందజేశానని ఆయన తెలిపారు.. ఈ సమావేశంలో స్థానిక పట్టణ, మండల పార్టీ అధ్యక్షులు అగల్ దివిటీ రాజేష్, పెద్దెడ్ల నర్సింలు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మర్రి బాలకిషన్, పార్టీ సీనియర్ నాయకులు రవీందర్రావు, లింగారావు, పీకే నరేష్, శంకర్, ఎస్ ఎన్ రెడ్డి, మహిళా నేతలు హైమారెడ్డి , విజయలక్ష్మి, రాములు, రాజు, పండరి, సాయిలు, రమేష్, శ్రీనివాస్, కాశీనాథ్, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# కిట్స్ లో విద్యార్థులకు పరిశ్రమల స్థాపన పై అవగాహన సదస్సు

**సూర్య, హుజురాబాద్ రూరల్**



హుజురాబాద్ మండలం సింగాపూర్ గ్రామంలోని కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో పరిశ్రమల స్థాపన పై బుధవారం అవగాహన సదస్సు జరిగింది. ఎంఎస్ఎంఈ మినిస్ట్రీ ఆఫ్ మైక్రో స్మాల్, మీడియం ఎంటర్ ప్రైజెస్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో విద్యార్థులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఎన్ఎస్ఐసి నేషనల్ స్మాల్ ఇండస్ట్రీ కార్పొరేషన్ లిమిటెడ్ హైదరాబాద్ మేనేజర్ మేనేజర్ ముత్తు కుమారన్ మాట్లాడుతూ ఇంజనీ రింగ్ విద్యార్థులు ప్రభుత్వ ఉద్యోగుల కొరకు మాత్రమే కాకుండా చిన్న పరిశ్రమలు స్థాపించి నిరుద్యోగ యువతకు ఉద్యోగములు కల్పించాలని అన్నారు. దేశం యొక్క పారిశ్రామిక అభివృద్ధిలో తమ వంతు పాత్ర నిర్వహించాలని అన్నారు. అనంతరం రిజిస్ట్రార్ డాక్టర్ వి. రాజేశ్వర రావు మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యార్థులు పలు సాంకేతిక శాస్త్రాలను నేర్చుకుంటారని, విద్యార్థులు నేర్చుకున్న విషయాలను ప్రయోగపూర్వకంగా నిర్వహించి, వస్తూ ఉత్పత్తి చేయగల అవకాశం చిన్న పరిశ్రమల స్థాపన వలన వీలవుతుందని అన్నారు. అకాడమిక్ డీన్ డాక్టర్ జి. మల్లయ్య మాట్లాడుతూ కళాశాలలో విద్యార్థులకు ప్రాజెక్ట్ వర్క్ చేసేందుకు, వస్తు ఉత్పత్తికి కావలసిన అన్ని సదుపాయాలు ఉన్నాయని అన్నారు. ఈ సదస్సులో సమన్వయకర్త, ఎస్సీ, ఎస్టీ సెల్ కన్వీనర్ కె. శంకరయ్య, ఎన్ఎస్ఎస్ ఇంచార్జిలు డాక్టర్ ఏ. జాన్సన్, డాక్టర్ వీరు నాయక్, వెంకటేష్, గంగాధర్, డాక్టర్ శ్యాం సుందర్, యాకూబ్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# వినాయకుడికి 21 రకాల ప్రసాదాలతో ప్రత్యేక పూజలు

**సూర్య, వీణవంక**



21 రకాల ప్రసాదాలతో వినాయకుడికి ప్రత్యేక పూజల కార్యక్రమం బుధవారం వీణవంక మండలం వల్భాపూర్ గ్రామంలోని శ్రీ సిద్ధి వినాయక కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా గణేశ్ నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఎక్కడ చూసినా.. మండపాలను అత్యంత ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. వివిధ మండపాలలో విభిన్న రూపాల్లో కొలువుదీరిన విఘ్నేశ్వరుడు.. భక్తుల విశేష పూజలు అందుకుంటున్నాడు. మండపాల్లో నిర్వాహకులు ప్రత్యేక పూజలు, హెూమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడంతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. హిందూ సనాతన ధర్మంలో వినాయకుడునీ ఉండ్రాళ్ల ప్రియుడని, నైవేద్య ప్రియుడని అంటూ ఉంటారు. అందుకే భక్తులు ఏడాదికి ఓసారి వచ్చే వినాయక చవితి ఉత్సవాల్లో స్వామివారి ప్రసాదానికి ఏ లోటూ లేకుండా చూసుకుంటారు. స్వామి వారికి ఇష్టమైన ఉండ్రాళ్ల పాయసంతో పాటు.. వివిధ రకాలైన ఫలాలు సమర్పించి ఆ విఘ్నేశ్వరుడిని ఆరాధిస్తారు. ప్రతిరోజు ఒక ప్రత్యేక కార్యక్రమం చేస్తూ.. గణపతిని పూజిస్తున్నారు. హరిహర క్షేత్రం నందు లంబోదరునికి 21 రకాల ప్రసాదాలను నైవేద్యంగా మహిళా భక్తులు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కమిటి నిర్వాహకులు, భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

# అట్టహాసంగా ప్రారంభమైన మండల SGF క్రీడలు

**సూర్య తిమ్మాపూర్**



తిమ్మాపూర్ మండల స్థాయి పాఠశాల సమాఖ్య క్రీడా పోటీలు బుధవారం ఎల్ఎండి ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో 14,17 సంవత్సరాల బాలికల కబడ్డీ కోకో వాలీబాల్ పోటీలు కన్నుల విందుగా అట్టహాసంగా ప్రారంభమయ్యాయి ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి వి శ్రీనివాస్, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు షమీమ్ నాజ్,వ్యాయామ ఉపాధ్యాయులు పిడి బన్సీలాల్ శోభారాణి శ్రీలక్ష్మి శ్రీనివాసరావు సుజాత వసంత సుమతి నాగ రాజు, పాఠశాల ఉపాధ్యాయ బృందం పి శ్రీనివాస్ ముంతాజ్ ఫాతిమా భాస్కర్ రెడ్డి అశోక్ ముజీబ్ అహ్మద్ మురళీకృష్ణ జాహీదా సంపత్ సీఆర్పీలు శ్రీనివాస్ నరోత్తం లచ్చుమ్మ విద్యార్థినీ విద్యార్థులు అందరూ పాల్గొన్నారు.

# తేజస్ అకాడమీ విద్యార్థులు ఇండియన్ నేవీలో ఎంపిక

**సూర్య కరీంనగర్**




తేజస్ డిఫెన్స్ అకాడమీ నుండి 21 మంది విద్యార్థులు భారత నౌకాదళం (INDIAN NAVY) లో సీనియర్ సెకండరీ రిక్రూట్స్ (AGNIVEER) ఉద్యోగాలకు ఎంపికయ్యారనీ అకాడమీ చైర్మన్ సతీష్ రావు తెలిపారు.

ఈ విద్యార్థులు Navy - 2025 నియామకాలలో జాతీయ స్థాయిలో మెరిట్ సాధించి, అగ్నివీరులుగా ఉద్యోగ అవకాశాలను అందుకున్నారు అని తెలిపారు.ఎంపికైన విద్యార్థులు 2025 సెప్టెంబర్ 11న ఒడిశా రాష్ట్రంలోని చిల్కా ట్రైనింగ్ సెంటర్లో రిపోర్ట్ చేయాల్సి ఉంది.వీరందరూ నేవీలో చేరి ఉన్నత స్థానాలను సంపాదించి, తమ తల్లిదండ్రులకు, సంస్థకు మంచి పేరు తీసుకురావాలని తేజస్ అకాడమీ నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు.తేజస్ అకాడమీ విద్యార్థులు ప్రతీ పరీక్షల్లో, ప్రతీ నోటిఫికేషన్లో విశేష ఫలితాలను సాధిస్తున్నారని తెలిపారు.

%MPC:1st Year - 470/470, 468/470...2nd Year - 1000/993...CEC:1st Year - 500/490,2nd Year - 1000/973...BiPC:1st Year - 440/436,2nd Year - 1000/969..ఈ విధంగా రాష్ట్ర స్థాయిలోనే అత్యధిక మార్కులు సాధిస్తూ, ఇప్పటికే 2000 మందికి పైగా విద్యార్థులు ప్రభుత్వ ఉద్యోగాలు పొందేలా అకాడమీ విజయవంతంగా తీర్చిదిద్దింది అని తేజస్ అకాడమీ చైర్మన్ సతీష్ రావు తెలిపారు.

# యువత సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

## -ఎస్ఐ అనిల్

**సూర్య, హుజురాబాద్**




నేటి ఆధునిక సమాజంలో సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయని, యువత వాటిపట్ల అప్రమత్తంగా ఉండాలని సైబర్ క్రైమ్ సబ్ ఇన్స్పెక్టర్ అనిల్ అన్నారు. బుధవారం హుజురాబాద్ పట్టణంలోని కాకతీయ జూనియర్ కళాశాలలో సైబర్ సెక్యూరిటీ పై, నేరాలపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో జిల్లా కేంద్రంకు చెందిన సైబర్ సెక్యూరిటి పోలీసు బృందం విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ నేరాలు పెరుగుతున్న నేటి రోజుల్లో విద్యార్థులు ప్రతి విషయం పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఆన్ లైన్ గేమ్స్ పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మత్తు పదార్థాల అలవాటుకు దూరంగా ఉండాలని, కొంత మంది ఫ్యాషన్ కోసం మత్తు పదార్థాలను అలవాటు చేసుకుంటున్నారని, దానివల్ల జీవితాలు పాడైతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ సబ్ ఇన్స్పెక్టర్ జ్యోత్స్న, కళాశాల ప్రిన్సిపాల్ వేణు మాధవ్, వైస్ ప్రిన్సిపాల్ రాజేశ్వర్ రెడ్డి, సైబర్ క్రైమ్ సిబ్బంది వెంకటేష్, వసీం అక్రమ్, అరుణ్, రవి, మాధవి, డైరెక్టర్లు తిరుపతి రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, ప్రకాష్ రెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

# నానో యూరియాతో రైతుకు ఎంతో మేలు

## - మండల వ్యవసాయ అధికారి నాగార్జున

**సూర్య తాల్క శ్రీరాంపూర్**

నానో యూరియా వాడడం వలన రైతులకు ఎంతో మేలు జరుగుతుందని రైతులు గమనించి నానో యూరియానే వాడాలని మండల వ్యవసాయాధికారి నాగార్జున పేర్కొన్నారు. బుధవారం ఆయన సూర్య దినపత్రికతో మాట్లాడుతూ వరి పంటలో బస్తాలలో గల గుళికల రూపంలో ఉన్న యూరియా పని చేయాలంటే పొలం అంత బురద పదును కలిగి ఉండాలని, నేలకు గాలి ఆడాలి అలా బురద పదునును పోలమంతా ఉంచడం అందరికి సాధ్యం కాదన్నారు. పోలమంతా నీరు ఉన్నప్పుడు యూరియా బస్తాలు ఎన్ని చల్లిన ఫలితం శూన్యమని, నీటిలో కరిగిన యూరియాను మొక్క నేరుగా తీసుకోలేదని.నీటి ద్వారా బయటికి వెళ్లిపోతుంది లేదా భూమి లోపల పొరలలోకి ఇంకిపోతుందన్నారు.రైతులు బురద పొలంలో యూరియా ఎరువు వేసినప్పుడు మాత్రమే భూమిలోని సూక్ష్మజీవుల చర్య వలన



మొక్కకు అందుబాటుగా అమ్మోనియం, నైట్రేట్ రూపాలలో మారుతుందని,పొలంలో నీరు ఉన్నపుడు యూరియా చల్లితే ఈ సూక్ష్మజీవుల చర్య ఉండదు అందుకే పూర్తి వృధా అయ్యే అవకాశం ఉందన్నారు. ఈ విషయము తెలియని రైతులు బస్తాల కొద్దీ యూరియాను వాడుతారన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో యూరియాను గుళికల రూపంగా చల్లుకోకుండా, ద్రవ రూపంలో గల నానో యూరియా ను పిచికారీ చేసినప్పుడు మొక్క పత్ర రంధ్రాల ద్వారా తీర్చుకొని సమర్థవంతంగా నత్రజని పోషకాన్ని వినియోగించుకొని మంచి దిగుబడులు వస్తాయన్నారు. వరిలో చివరిగా చిరు పొట్ట దశ లో నానో యూరియాను పిచికారి చేసి , పొలంలో ఎకరానికి 20 కిలోల పొటాష్ చల్లుతే మాములు కంటే ఐదు నుంచి ఏడు బస్తాలు దిగుబడి అధికంగా వస్తుందన్నారు. రైతులను ఉద్దేశించి పెద్దపల్లి జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీహర్ష నానో యూరియా కంపెనీ వాళ్ళతో మాట్లాడి రూ 75 ధర తగ్గించి, రూ 150 ల కే అర లీటర్ బాటిల్ నానో యూరియాను ఇప్పించుటకు ఏర్పాటు చేశారన్నారు.ఈ రెండు బాటిల్స్ నానో యూరియా ను నీటిలో కలిపి ఎకరానికి వరి పొలం మొత్తం బాగా తడిచేటట్లు పిచికారి చేసుకొని అధిక దిగుబడులు పొందాలని ఏవో నాగార్జున రైతులను కోరారు.

# ప్రతిభ వెలికి తీసేందుకే కళాఉత్సవ్

## - ఎం.ఈ.ఓ. సరస్వతి

**సూర్య జూలపల్లి**

విద్యార్థులలో దాగి ఉన్న కళ నైపుణ్యాలను వెలికి తీసే వేదిక కళాఉత్సవ్ అని ఎంఈఓ సరస్వతి అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు, వివిధ కళల్లో ప్రతిభ చాటుతుంటారని వారికి ప్రోత్సాహం కరువై గుర్తింపు లభించడం లేదని ముఖ్యంగా గ్రామీణ ప్రాంత విద్యార్థుల ప్రతిభ మరుగున పడుతుంటుందని ఇలాంటి వారి కోసమే ఎన్సీఈఆర్టీ వారు, తెలంగాణ సమగ్ర శిక్షా అభియాన్ తో కలసి ఒక వేదికను తీసుకొచ్చారు. 'కళా ఉత్సవ్'2025 పేరుతో విద్యార్థులకు పోటీలు నిర్వహిస్తున్నారు.బుధవారం మండల విద్యా వనరుల కేంద్రంలో విద్యార్థులకు మండల స్థాయి కళాఉత్సవాలలో ఆరు కళల్లో పోటీలు స్వర సంగీత,వాయిద్య సంగీతం,నృత్యం, థియేటర్, దృశ్యకళ, సంప్రదాయక కథ చెప్పడం, వంటి అంశాలపై ప్రధానంగా పోటీలు కాగా వీటిలో ఉప అంశాలుగా జానపద,



సాంప్రదాయ నృత్యాలు, సంగీతం, సంప్రదాయ చిత్రాలు, హిందూస్థానీ, కర్ణాటక, జానపదం, చిత్రలేఖనం, శిల్పకళ, నాటకం,కథలు చెప్పడం పోటీలు నిర్వహించారు.అనంతరం పోటీలలో పాల్గొన్న విద్యార్థులను ఉద్దేశించి ఎంఈఓ సరస్వతి మాట్లాడుతూ పాఠశాల స్థాయి విద్యార్థుల దృశ్యకళలు, ప్రదర్శన కళలు, సాహిత్యకళలు వంటి విభాగాలలో ప్రతిభను వెలికి తీయడం కళా ఉత్సవ్ ప్రధాన ఉద్దేశ్యం అన్నారు. విద్యార్థుల సృజనాత్మకతతో పాటు, భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పట్ల గౌరవం పెరుగుతుందన్నారు. మండలంలోని ఉన్నత పాఠశాల,కేజీబీవీ,మోడల్ స్కూల్ విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొనగా స్వర సంగీతంలో ఠాకూర్ స్నేహ, సాంప్రదాయ నృత్యంలో శ్రీజ,సిరివల్లి, నృత్య బృందం (జానపద గిరిజన) లో కేజీబీవి, జెడ్పిహెచ్ఎస్ పెద్దాపూర్ విద్యార్థులు, థియేటర్ గ్రూప్ (షార్ట్ ప్లే, రోల్ ప్లే, మిమిక్రీ , మైమ్) లో జెడ్పిహెచ్ ఎస్ బాలుర జూలపల్లి, కుమ్మరికుంట విద్యార్థులు, విజువల్ ఆర్ట్స్ సోలో లో యం.విశ్వాంత్, విజువల్ ఆర్ట్స్ గ్రూప్ లో జెడ్పిహెచ్ఎస్ కుమ్మరికుంట, సాంప్రదాయ కథ చెప్పడంలో సాయిప్రియ లు విజేతలుగా నిలిచినట్లు ప్రకటించారు. విజేతలంతా జిల్లా స్థాయి కళా ఉత్సవాలలో పాల్గొననున్నట్లు ఎంఈఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలలు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### వినాయక నిమజ్జనంను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

**- సారంగాపూర్ ఎస్సై పాకాల గీత**

**సూర్య సారంగాపూర్**

మండలంలోని ఆయా గ్రామాల్లో వినాయక నిమజ్జనాలను మంటపాల నిర్వాహకులు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సారంగాపూర్ ఎస్సై పాకాల గీత పేర్కొన్నా రు. ఊరేగింపు కార్యక్రమంలో డీజే లను వినియోగించవద్దని మంట పాల నిర్వాహకు లను ఈ సందర్భంగా హెచ్చరించారు. ఎలాంటి అల్లర్లు జరిగాకుండా మంటపాల నిర్వాహకులే బాధ్యత తీసుకోవాలనీ అన్నారు.మంటపాల నిర్వాహకులు వినాయకులను అర్ధరాత్రి వరకు కాకుండా నిమజ్జన కార్య క్రమాన్ని వీలైనంత తొందరగా ముగించేందుకు చొరవ తీసుకోవాలని అన్నారు. నియమ నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోబడునని ఈ సందర్భంగా హెచ్చరించారు. అత్యవసర సమయంలో సారంగాపూర్ పోలీసుల పోలీసు ల సేవలను వినియోగించుకోవాలని మండల వాసులకు సూచించారు. వినాయక నిమజ్జనం సందర్భంగా మండలంలోనీ ఆయా గ్రామాల్లో పోలీసులు పటిష్ట బందోబస్తు చర్యలు చేపట్టనున్నట్లు ఈ సందర్భంగా ఆమె తెలిపారు.

### వినాయక మండపాల వద్ద ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

**సూర్య-పెద్దపల్లి రూరల్**

మండలంలోని రాఘ వపూర్ గ్రామంలో పలు వినాయక మండపాల వద్ద ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు ప్రత్యేక పూజలు నిర్వ హించారు. మాజీ సర్పంచ్ ఆడెపు వెంక టేశం పుట్టిన రోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు కొండ సుధాకర్, ఆకుల సంపత్, కొడపత్రి మధు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### తెలిక పద్ధతిలో విద్యాబోధన చేయాలి

**- ఎస్సై కిరణ్ కుమార్**

**సూర్య పెగడపల్లి**

ప్రాథమిక స్థాయిలో విద్యార్థులకు తెలిక పద్ధతిలో విద్యా బోధన చేయడం వల్ల వారికి సులభంగా అర్థమవుతుందని పెగడపల్లి ఎస్సై కిరణ్ కుమార్, మండల విద్యాధికారి సులోచన పేర్కొన్నారు. మండల విద్యావనరుల కేంద్రంలో, ప్రాథమికోన్నత పాఠశాలల ఆధ్వర్యంలో బుధవారం మండల స్థాయి టీఎల్ఎం మేళాను నిర్వహించారు. ఈ సందర్భంగా మేళాను ఎస్ఐ పరిశీలించి, మాట్లాడుతూ ముఖ్యంగా బోధనోపకరణాల ద్వారా విద్యనభ్యసించడం వల్ల విద్యార్థులకు పూర్తి స్థాయిలో అవగాహన కలుగుతుందని వివరించారు. అనంతరం జిల్లా పరిషత్ పాఠశాలలో సైబర్ నేరాలు, గాంజా, మాదక ద్రవ్యాల వల్ల కలిగే నష్టాలపై ఎస్సై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎంలు లలిత, శారద, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ ప్రభాకర్ రెడ్డి, పాఠశాల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, సీఆర్పీలు రాజమల్లు, మల్లేశం, సంతోష తదితరులు పాల్గొన్నారు.

### 08 రకాలతో మహా ప్రసాద కార్యక్రమం

**సూర్య యైటింక్లయిన్ కాలనీ**

8 ఇంక్లైన్ కాలనీలోని ఓల్డ్ షిర్డ్ సాయి మారుతి నగర్ లో వరసిద్ధి వినాయక మండపంలో వినాయకు డికి 108 రకాలతో మహా ప్రసాద కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండపం ఆవరణ భక్తులతో కిటకిట లాడింది. భక్తులు స్వామి వారికి పూలతో, పండ్లతో, నైవేద్యాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. 108 రకాల వంటకాలతో చేసిన మహా ప్రసాదాన్ని స్వామివారికి సమర్పిం చి, తరువాత భక్తులకు పంపిణీ చేశారు.

### మోడల్ స్కూల్లో స్పాట్ అడ్మిషన్లు

**- ప్రిన్సిపల్ ఆకుల పోచయ్య**

**సూర్య తాల్క శ్రీరాంపూర్**

కాల్వ శ్రీరాంపూర్ మండలం మల్యాల మోడల్ స్కూల్లో 2025-26 కు సంబంధించి స్పాట్ అడ్మిషన్లు జరుగుచున్నవని ప్రిన్సిపాల్ ఆకుల పోశయ్య తెలిపారు.ప్రభుత్వ ఆధ్వర్యంలో నడుస్తున్న తెలంగాణ మోడల్ స్కూల్ %౭% జూనియర్ కాలేజ్, మల్యాల లో విద్యార్థుల సమగ్రాభివృద్ధి కోసం ఆధునిక సౌకర్యాలు, నైపుణ్యవంతమైన ఉపాధ్యాయ బృందం, శ్రద్ధగల శిక్షణా విధానం, వివిధ క్లబ్ కార్యక్రమాలు (సైన్స్ క్లబ్, గణిత క్లబ్, యూత్ క్లబ్, ఎకో క్లబ్ మొదలైనవి), డిజిటల్ క్లాస్‌రూమ్స్, సైన్స్ & కంప్యూటర్ ల్యాబ్‌లు, గ్రంథాలయం, క్రీడా మైదానం, స్వచ్ఛమైన వాతావరణం అందు బాటులో ఉన్నాయన్నారు.6వ తరగతి నుండి 10వ తరగతి వరకు మిగిలిన సీట్లకు అడ్మిషన్లు అందుబాటులో ఉన్నాయని,సెప్టెంబర్ 3 నుండి 8, 2025 వరకు మోడల్ స్కూల్ లో స్పాట్ అడ్మిషన్లు నిర్వహించబడుతున్నవని తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ పిల్లలకు ఉచిత & నాణ్యమైన విద్య అందే విధంగా వెంటనే సంప్రదించవలసిందిగా కోరారు. మోడల్ స్కూల్ పాఠశాలలో ఉచిత ఇంగ్లీష్ మీడియం విద్య,అర్హులైన, ప్రతిభావంతులైన ఉపాధ్యాయులు,జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ సైన్స్ ఫెయిర్‌లు, ఒలింపియాడ్‌లు, సాంస్కృతిక & క్రీడా కార్యక్రమాలలో ప్రతిభ ప్రదర్శించే వేదిక అందుబాటులో ఉంటుందన్నారు.మా పాఠశాలలో విద్యార్థులకు సమగ్ర విద్య, మంచి శిక్షణ, మరియు విలువల ఆధారిత పాఠాలు అందించబడుతున్నాయని, భవిష్యత్తు పోటీ పరీక్షల్లో ప్రతిభ కనబరచి ఉన్నత స్థాయికి చేరుకునేలా మార్గనిర్దేశనం చేస్తున్నామన్నారు. తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాలకు ఫోన్ నెంబర్ ఫోన్ నెంబర్ 9441441042 లో సంప్రదించాలని కోరారు.

### వినాయక మండపాల వద్ద పూజలు చేసిన మాజీ మంత్రి

**సూర్య,రాయికల్**

రాయికల్ మండలంలోని అల్లిపూర్ గ్రామంలో గణేష్ మండపాలలో గణనాథున్ని దర్శించుకొని, అన్నప్రసాద కార్యక్రమంలో మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాజీ మంత్రిని ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజరెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు కొయ్యడి మహిపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ అత్తినేని గంగారెడ్డి, వినాయక యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### జగిత్యాల అర్బన్ మండల ఎస్ఎఫ్ ఆటల పోటీల తేదీల నిర్ణయం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల అర్బన్ మండల ఎస్ జి ఎఫ్ 2025-26 ఆటలకు సంబంధించిన పిఈటి పిడిల సమావేశం జగిత్యాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పురాతన ఉన్నత పాఠశాలలో బుధవారం ఎంఈఓ చంద్రకళ నిర్వహించారు. ఈ సమావేశంలో మండలంలో ఉన్న అన్ని పాఠ శాలల పిడీలు పాల్గొన్నారు. అర్బన్ మండల ఎస్జిఎఫ్ 2025-26 తేదీలు ఈనెల 9 రోజున బాలికల కబడ్డీ, కోకో, వాలీబాల్, అండర్ 14 అండర్ 17 ఆటలు ఈనెల 10న బాలుర కబడ్డీ, కోకో, వాలీబాల్ ఈనెల 11న బాల బాలికల అండర్ 14 అండర్ 17 అథ్లెటిక్స్ సెలక్షన్స్ నిర్వహి స్తామని తెలిపారు. కబడ్డీ, కోకో, వాలీబాల్ ను వివేకానంద స్టేడియంలో అథ్లెటిక్స్ ను ఎస్కెఎన్ ఆర్ డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తామన్నారు. ఎంపిక పోటీలకు వచ్చు క్రీడాకారులు తమ పుట్టిన తేదీ ధ్రువపత్రం సోమవారంలోపు మండల కన్వీనర్ శ్రీనివాస్‌కు ఇవ్వాలని సూచించారు

### వినాయక మండపం వద్ద మహా అన్నదానం

**సూర్య మల్యాల**

మల్యాల మండలంలోని వినాయక నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భం గా మల్యాల మండలంలోని తక్కల్ల పల్లి గ్రామంలో బుధవారంమెయిన్ రోడ్డు బ్యాచ్ ఆధ్వర్యంలో మహా అన్న ప్రసాదం కార్యక్రమం నిర్వహించారు. కాగా ప్రతిరోజు భక్తిశ్రద్ధలతో గణేశు ని పూజిస్తూ భజన పాటలు అలపిస్తున్నారు వినాయక మండపం వద్ద భక్తులకు అన్నదానం కార్యక్రమంలో మెయిన్ రోడ్ బ్యాచ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రతి ఇంటిలో పూల మొక్కలు నాటాలి

**సూర్య ఇబ్రహీంపట్నం**

ఇబ్రహీంపట్నం మండలం వేములకుర్తి గ్రామంలో మహ్మద్ సలీం పాల్గొని ప్రతి ఇంటిలో పూల మొక్క లు నాటాలని వాటిని సంరక్షి స్తూ ఉండాలని వన సేవకులకు సూచిం చడం జరిగింది. అలాగే వినాయక నవ రాత్రుల ఉత్సవాలలో భాగంగా నిమజ్జనోత్సవాలకి స్ట్రీట్ లైట్లు, చెరు వు కుంటాల దగ్గర తగిన ఏర్పాట్లు పూర్తి చేయాలని ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలి అని పంచాయతీ కార్యదర్శికి సూచించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఎంపిడిఓతో పాటు పంచాయతీ కార్య దర్శి శ్రీకాంత్, క్షేత్ర సహాయకులు తదితరులు పాల్గొన్నారు.